50 పైసలు

15-9-72

ఆంధ్ర సచిత్ర వారపత్రిక




వినాయకచవితి సంచిక



"గ్రోమోర్ 28-28-0,
క్రొత్త వ్యవసాయ పద్ధతులూ
నా అభివృద్ధికి కారణాలు..."
"గ్రోమోర్ ఎరువులో
ఎన్నదగిన విశిష్టత
వుందని రైతులందరికీ
తెలుసు!"
"నేను మేలురకం విత్తనాలతోపాటు అధిక దిగుబడినిచ్చే గ్రోమోర్ ఎరువులను వాడి, సరిక్రొ
పద్ధతిలో వ్యవసాయం ప్రారంభించాను. ఆ నాటి నుండి, నా పైర్లన్నిటికీ పూర్తి పోషణ లభ్య
నేను ఎక్కువ దిగుబడి, అధిక లాభాలు పొందాను."
ఎక్కువగా పోషక పదార్థాలున్న గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువులు మీరు ఖర్చు పెట్టిన ధన
తగిన ప్రతిఫలం యిస్తాయి. ఎందుకనంటే:
● వాటిలో నత్రజని పూర్తిగా అమోనియా రూపంలో లభిస్తుంది.
● వాటిలో వున్న భాస్వరామ్లం నీటిలో పూర్తిగా కరుగుతుంది.
● అవి గుళ్ళు గుళ్ళుగా వుండటం వల్ల ఎరువు వేయడం తేలిక.
గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0
ంధల్ ఫెర్టిలైజర్స్
మీకు కావలసిన గ్రోమోర్
ఎరువులు మీకు దగ్గరలోనున్న
ప్యారీ వారి ఎరువుల
డిస్ట్రిబ్యూటర్ల వద్ద కొనండి.
GROMOR
28-28-0

గోకుల్ ఒక స్వానుభవం



ఆమె అందాలరాణి. వయ్యారాన్ని వొలికించే వన్నె చిలుక.
సుగంధ, సౌందర్యం వెదజల్లి, ప్రతి ఒక్కరిని తన్మయపరచేది.



గోకుల్

సాంటాల్ టాయులెట్ పౌడరు

తయారీలు :
టి.యస్.ఆర్. & కంపెని, మద్రాసు
మద్రాసు.89

ADWAVE-TSR-18-TEL

ఉత్తరాలు

పాఠకులకీ రచయిత(త్రు)లకీ మా వినాయకచవితి శుభాకాంక్షలు, సం॥

సీ. ఆంధ్ర ప్రజా హృదయ
 ప్రేమ సుమ మధు
భృంగుడై వెలసెను టంగుటూరి.
 గుండుకున్ జంకక
గుండెనిచ్చెడు ధైర్య
 భృంగుడై మెరసెను టంగుటూరి
స్వశ్య సద్గుణ జన్య సౌజన్య జలధి త
 రంగుడై యొగసెను టంగుటూరి.
కీర్తి ప్రకాశార్క కిరణుడై విమలాంత
 రంగుడై విరసెను టంగుటూరి.
తే.గీ. గంగ భంగి పునీతుడు టంగుటూరి
 క్రుంగని నడువడిగలవాడు టంగుటూరి
 సింగములగెల్చు వీరుడై టంగుటూరి.
 భంగ మెరుగని విజయుడే టంగుటూరి.

(చెన్నపురి ఆంధ్ర మహాసభ ఆదివార సభల అధ్వర్యాన జరిగిన సభలో వి.పి. హాల్‌లో చదివిన పద్యం.)

—పి. వి. శ్రీనివాస్.

ముఖచిత్రం

నల్లని మృదువైన కురులలో మందార పువ్వులను మాటుగా ముడుచుకొని ప్రకృతిలోని సౌందర్యాన్ని చూచి, ఆనందాన్ని ఎదలో దాచుకోలేక నీలి కన్నుల ద్వారా నవ్వులు చిందిస్తూ, నింగి నేల కలిసిన దూరాన్ని హాయిగా చూస్తూ, ఎర్రని ఏప్రిల్ కంటె ఎంతో ఎరుపెక్కిన బుగ్గల సిగ్గులతో గులాబిపూవుకంటె సొగసైన సుందరిలా 'నటి సుజాత' ముఖచిత్రంతో వెలువడిన మీ (25—8—72) పత్రిక ఎంతో అందంగా ఆకర్షణీయంగా ఉంది

గొందేసి సోలాపురిరెడ్డి (కొత్తగూడెం కాలనీ)

కథలు

పిలకోడేటిగారి 'మగాడి - మగతనం' కథ ఆద్యంతము ఆసక్తికరంగా ఉంది. చివరకు ఆడ పెత్తనముందు మగాడి మగతనం ఎందుకు పనికి రాదని నిరూపించారు రచయిత.

మిస్టర్ కొండేటి (నందిగామ)

సీరియల్

వి. మధుసూదనరావు, హైదరాబాదుగారి విమర్శ (ది. 18—8—72) ఉత్తరాలు సమంజసమైంది కాదు. రచయిత్రి అభిప్రాయాన్ని వారు సరిగా అర్థం చేసుకోలేదు.

హావలాక్ ఎల్లిస్ రచనలతో చప్పకబారు సెక్సుని రచయిత్రి పోల్చలేదు. కాని హావలాక్ రచనలతో బాటు చప్పకబారు సెక్సు పుస్తకాలూ లతని (లోకప్) చదువుతాడని రచయిత్రి అభిప్రాయ

చేసింది. ఇందులో అర్థం కానంత కష్టమైన పదజాలం ఏముందో అర్థంకావడంలేదు.

డి. వి. కృష్ణమాచార్యులు (మార్యాపేట)

* *

4—8—72 సంచికలో హైదరాబాదు పాఠకులు శ్రీయుతులు వి. మధుసూదనరావు గారి జాబు చూసి ఆశ్చర్యపోయినాను. ఒక వ్యక్తిని శ్రీయుతులు అని సంబోధించరని వారన్నారు. అలా ఎక్కడుందో చెప్పలేదు. ఇంకేమని సంబోధించాలో కూడ చెప్పలేదు. వారన్నప్రకారం చూస్తే బహుశా శ్రీయుతుడు అని సంబోధించాలా? శ్రీయుత అనొచ్చును. కాని అది సంస్కృతపు వాడుక. తెలుగు కాదు. సభకంతటికీ ఒకడే అయిన అధ్యక్షుడిని అధ్యక్షులవారు, అధ్యక్షులు అనడం లేమా మనం?!? అట్లాగే ఇదిన్నీ.

—కె. స్వతంత్ర (తిరుపతి)

సినిమా

25—8—72 సంచికలో శ్రీధర్ ప్రొడక్షన్స్‌వారి 'జీవితం' చిత్రంలో శోభన్‌తో జయంతి భార్యగా నటిస్తున్న మొదటి చిత్రం ఇది అని వ్రాశారు. కాని 'సుమంగళి' చిత్రంలో శోభన్ భార్యగా జయంతి నటించిందికదా! అది శ్రీనివాస్‌గారు మరచిపోయినట్లున్నారు.

అల్లాం లక్ష్మీకాంతం, అల్లాం భారతి (శ్రీకాకుళము)

* * *

నవ్వు కామెర్ల రోగికి లోకమంతా పచ్చగా వుంటువున్నట్లు శ్రీనివాస్ (సినిమా) కన్నుకు అందరు తారలు 16 సం. ల జవ్వనులలా కనపడుతున్నట్లున్నారు. మరీ అంతగా సినిమా తారలను పొగడటం పత్రికకు అంత మంచిదికాదను కుంటాను. ఇది నలహా మాత్రమే.

ఫణిసెట్టి నాగమోహనరావు (ఆదోని)

గేయాలు

శ్రీ ఎల్. మాలకొండయ్యగారి 'సహృదయా' గేయం మిమ్మల్నెంతగానో ఆకర్షించింది.

అరె వ దుర్గా ప్రసాదరావు పకీరు (పాలకొండ)

ఉత్తరాలు

ఒకవారం విపరీతం

'ఒకవారం విపరీతం' శీర్షికలో ఈమధ్య తరచుగా, హత్యలను గురించి, ఆత్మహత్యలను గురించి వ్రాస్తూ 'విషం' ఇవ్వబడినదనో, లేక 'విషం' తీసుకున్నారనో రాస్తున్నారు. నాకు తెలిసినంత వరకు బజార్లో 'విషం' అనే ప్రత్యేక పదార్థం ఏదీ దొరకదు. కనుక అన్నిటికీ విషం అని రాసే బదులు, అది నల్లులమందో, లేక ఎండ్రిన్ ఏదయితే అది అదే రాస్తే బాగుంటుంది. అలాగే, ఈమధ్య జరిగిన 'తిరుపతి సంఘటన'లో మార్ఫియాకు బదులుగా కూడ 'విషం' అనే పదాన్నే వాడడం గమనించవలసిన విషయం.

అమరవాది అమరనాథ్ (విజయవాడ)

కార్టూన్

ఈ వారపత్రిక (4—8—72) మధ్యపేజీలోని కార్టూన్‌లు ఎమ్మల్నెంతో నవ్వించాయి.

సహదేవుదయ్, ఆనంద్, మహేందర్ (ద్రోణాచలం)

తెలుగు వ్యావహారిక భాష

రాష్ట్ర విభజనకు పూర్వం హైదరాబాదులో కంటె ఎంత ప్రాముఖ్యమో మద్రాసులో తెలుగుకు అంత ఉండేది. ఆంధ్రరాష్ట్రంనుండి మద్రాసు విడిపోయింది. అక్కడ తెలుగు పూర్తిగా నశించింది. రాజధానిలో తెలుగు వ్యవహారికంగా ఏమాత్రము ఇప్పటివరకు కూడా వృద్ధి చెందలేదు.

ఆశ్చర్యమేమంటె రెండు నగరాలలో కూడా దెబ్బతిన్నది తెలుగే. అటు తమిళులు, ఇటు హిందీ భాషాభిమానానికి ప్రతి తెలుగువాడు సిగ్గుపడాలి. మద్రాసులో మళ్ళీ వ్యవహారికంగా తెలుగు తలెత్తడం అసాధ్యం. కనీసం రాజధానిలోనైనా తెలుగు భాషాభివృద్ధికి ప్రతి తెలుగువాడు కృషి చేయగలరని ఆశిస్తున్నాను.

యం. ఉదయభాను (హైదరాబాదు)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:

దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

(1938–1972)

శుక్రవారం: 15–9–72

శ్రీవిరోధికృన్నామసం॥ భాద్రపదమాసం॥ శు నవమి

సంపుటము: 60 సంచిక: 1

స్థాపితము 1908

సంపాదకుడు:


శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము

7, తంబుచెట్టి వీధి, మద్రాసు - 1

విడి ప్రతి వెల 50 పైసలు

విషయానుక్రమణిక



చైనా
పాకిస్తాన్
సిమ్లా ఒప్పందం
అసహ్యంగా వున్న వాకిలిని ఎందుకు శుభ్రం చెయ్యకూడదు?
అభిప్రాయాలు మారాయా?
ప్రధాని విందుకు రమ్మని ఆహ్వానం
U N
చైనా వారి వీటో

అగజానందనుడు ఆగ్రహిస్తే—

బులుసు వేంకటరమణయ్య

ఏ పనిని ప్రారంభించాలన్నా ముందుగా వినాయకుని పూజ చేసి, ఆ కార్యానికి అతడు విఘ్నం చేయకుండా ఉండేటట్లు ప్రార్థించాలి. అలా ప్రార్థించకపోతే అతనికి కోపంవచ్చి కార్యం జరగదు సరేగదా—విపరీత ఫలితాలున్నా కలగవచ్చు. ఈ విషయంలో విఘ్నరాజుకు పక్షపాతం లేదు. 'మనం దేవతలం గదా! అతడూ మనతో సమానుడే! అతన్ని ఎందుకు కొలవాలి?' అని దేవతలూ అనుకోరు. అనుకుని, అతణ్ణి అలక్ష్యంచేస్తే వారికిన్నీ కార్యహాని కలగక మానదు. త్రిమూర్తులకు కూడా అతడంటే హడలే! పాలసముద్రంలో మొదట హాలాహలం పుట్టడానికి కారణం అతన్ని పూజించకపోవడమేనట! తమ తప్పు తెలుసుకుని అతన్ని పూజించిన తర్వాతనే అమృతం పుట్టినదని లభించాయట! గణపతిని కాదని తిరస్కరిస్తే కలిగిన అనర్థాన్ని గుర్తించిన ఒక గాథ—చాలామందికి తెలియనిది—ఈ వినాయకచవితి సందర్భంలో తెలపడం అప్రస్తుతం కాదు.

* * *

దేవుళ్ళంటే కొందరికి నమ్మకం వుంటే మరికొందరికి వుండదు. ఇది యుగయుగాల నుంచీ వస్తున్న పద్ధతే! అయినా నమ్మకం వున్నవాళ్ళు పెద్దవాళ్లలో ఎక్కువగానూ, యువకులలో చాలా తక్కువగానూ ఉంటారు; అందువల్ల ఒక వూళ్లో ఒక యువకుడు గణపతిని లెక్కచెయ్యలేదంటే అదొక విచిత్రమేమీ కాదు.

ఆ యువకుడికి మూఢవిశ్వాసా లేమీ లేవు. 'అంతా మనచేతిలోనే ఉన్న'దనే సీమా! విక్కృత ఆడంబరాలూ, ఆర్భాటాలూ అంటే అసలే ఇష్టపడడు. తగిన కన్య దొరికేవరకూ వివాహం చేసుకోకూడదని అనుకున్నాడు. అలాగే తనకు అన్ని విధాలా నచ్చిన కన్య లభించింది. 'ఫలానా రోజు ఉదయం పెళ్ళి' అని తానే నిర్ణయించాడు. అతనికి బంధువు లెవ్వరూ లేరు. తానొక్కడే వివాహంవేళకు వస్తాననీ, ఆర్భాటం లేకుండా అరగడియలో తంతు ముగించాలనీ వధువుతండ్రికి తెలియజేశాడు. కన్య నిచ్చేవాడు గదా—అంచేత ఆయన అన్ని షరతులకూ అంగీకరించాడు; విధిలేక.

ఆ యువకుడి కొక మిత్రుడున్నాడు—అతనికి దేవతలమీద గొప్ప నమ్మకం! అతడు యువకునిదగ్గరకు వచ్చి 'నీ ఏర్పాటంతా బాగానే వుంది. గణపతిపూజ చేసి మరీ బయలుదేరు. గణపతిని పూజిస్తే ఏ ఆటంకమూ కలగకుండా ఆయన నీ వివాహాన్ని నిర్విఘ్నంగా జరిగిస్తాడు' అని హెచ్చరించాడు.

గణపతిపేరు చెప్పేసరికి ఆ యువకుడికి ఒళ్ళు మండింది. అతడు 'ఓయి మూర్ఖుడా! దేవతలను నమ్మేది మూర్ఖులూ, మోసగాళ్ళూ మాత్రమే. మనుష్యులు వాళ్ల వాళ్ళ సౌకర్యంకోసం ఏవో కొన్ని పనులు చేసి, వాటిని దేవుడికి అంటగడతారు. దేవతల పూజలూ, పురస్కారాలూ పిచ్చివాళ్ల చేష్టల్లాగ కనబడతాయి. జీవనం గడుపుకోడానికి వేసే దొంగవేషా లవి! ఆ పిచ్చి కాకపోతే దానికి ఏనుగుతల ఏమిటి? అలాంటివాడు మనపను లు జరుపడమేమిటి? — లేదా అడ్డుకోవడమేమిటి? మానవుడు బాగా ఆలోచించి, తెలివితేటలు ఉపయోగించి, పనికి పూనుకుంటే దానంతట అదే జరుగుతుంది. నా తలచిన పని నిరాటంకంగా జరుగుతుందనే నమ్మకం నాకున్నది' అని అన్నాడు.

ఈ మాటలు వినాయకుని చెవిని పడ్డాయి. 'సరే, వీడిపని పట్టించా'లని ఆయన అనుకున్నాడు. యువకుడి పెళ్లి రోజున తెల్లవారుతూ ఉండగా ఆయన వీధుల్లో తిరిగే ఒక ఆవును పిలిచి—'ఆవూ, ఆవూ! నువ్వు వెంటనే ఆ పెళ్లికి వెళ్తున్న యువకుడి యింటిగుమ్మంలో పేడ వెయ్యి' అని ఆజ్ఞాపించాడు. ఆవు అలాగే పేడ వేసింది. యువకుడు పెళ్ళి దుస్తులు వేసుకుని, తలుపు తీసుకుని వస్తున్న తొందరలో ఆ పేడకుప్పను తొక్కివేశాడు. జర్రున జారిపడ్డాడు. మడతదుస్తులు పేడమయం కావడమే కాకుండా మక్కె విరిగింది. పది నిమిషాల దాకా లేవనే లేకపోయాడు. అతను మళ్లీ వీధుల్లో మసలడానికి కొంతకాలంపట్టింది. ఈలోగా అతడు పెళ్లాడదలచుకొన్న అమ్మాయి మరొకణ్ణి వివాహమాడడం జరిగింది.

* * *

ఆ యువకుడు మళ్ళీ వివాహప్రయత్నం చేసి ఒక కన్యకను నిశ్చయం చేసుకుని, వివాహదినాన్ని కూడా నిర్ణయించుకున్నాడు. వెనకటివలెనే అతని స్నేహితుడు మళ్లీ హెచ్చరించాడు—'మూర్ఖావా! వెనక ఏలా జరిగిందో? ఇప్పుడయినా నా మాట విని వినాయకుణ్ణి పూజించు. నీ వివాహానికి ఆటంకం కలగకుండా వుంటుంది' అని సలహా ఇచ్చాడు. అందుకు పెళ్ళికొడుకు 'పోవయ్యా! నీవు నీ మూర్ఖత్వాన్ని వెల్లడించుకుంటున్నావు. అప్పుడు అది ఏలాగో అలా జరిగింది. ఎంత తెలివితేటలు ఉన్నవాడైనా—అప్పుడు వచ్చి తెల్లవారగట్ల గుమ్మంలో పేడ వేస్తుందని కలగంటాడా? దీనికీ, గణపతికీ సంబంధం ఏమిటి? ఆ పని నిజంగా గణపతి ప్రభావంవల్లనే జరిగిందంటావా? అలా అయితే ప్రపంచంలోని ఆవుల నన్నిటినీ అతనే కనిపెడుతూ ఆజ్ఞాపిస్తూ ఉంటాడనా నీ వుద్దేశం? ఏమిటీ పిరికి సిద్ధాంతం!' అంటూ మిత్రుణ్ణి హేళనచేసి పంపివేశాడు.

తర్వాత ఆ యువకుడు కొరదగు పని వాళ్లను ఏర్పాటు చేసుకుని, వధువు యింటికి తాను వెళ్లేదారిలో — పెళ్లి రోజున— పేడా, గీడా లేకుండా మార్గం శుభ్రంగా చెయ్యాలని గట్టిగా చెప్పాడు. వాళ్లున్నూ అలాగే చేశారు.



గణేశ్వరుడు ఈ ఏర్పాటును గమనిస్తూనే ఉన్నాడు— ఆ వివాహదినంనాడు ఒక కాకి గుడిలోని బలిపీఠంమీద మెతుకులు ఏరుకు తినడానికి వచ్చింది. వినాయకుడు దానిని చూసి 'ఓ కాకీ! కాకీ! యువకుడైన పెళ్లికొడుకు వివాహం చేసుకోడానికి కన్యయింటికి ఒక వీధిలోంచి పోతున్నాడు. వీధిలో ఒక దర్వాజా వున్నది. దానిగోపురం నడుమ నా విగ్రహం ఒకటి, ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ, గాలిదెబ్బలు తింటూ పట్టు తప్పి, చాలా శిథిలావస్థలో ఉన్నది. ఆ యువకుడు దానికిందనుంచి వెళ్లేటప్పుడు— సరియైన సమయంలో నువ్వు వెళ్లి ఆ విగ్రహం మీద వాలు' అని ఆజ్ఞాపించాడు.

ఆ కాకి ఆ తోరణద్వారం దగ్గరనే తిరుగులాడుతూ, పెళ్లికొడుకు వెళుతున్న సమయం కనిపెట్టి, ఆ గణపతి విగ్రహం మీద వాలింది. వాలివాలడంతోనే ఆ విగ్రహం—గోపురం కిందనుంచి పోతూవున్న యువకుడి భుజంమీద పడింది. అతని కుడిచెయ్యి విరిగింది. అది బాగయేసరికి కొన్ని నెలలు పట్టింది. ఈలోగా— పెళ్లికి నిశ్చయమైన ఆ కన్యకు మరొకనితో పెళ్లి జరిగిపోయింది.

* * *

ప్రయత్నాలు విఫలమైనకొద్దీ, యువకుడికి పట్టుదల ఎక్కువ కాసాగింది. 'ఈసారి ఎలాగయినా వివాహం చేసుకుని, తీరుతాను' అని దృఢనిశ్చయం చేసుకున్నాడు. ఈసారి వధువుకోసం తను ఊళ్లో ప్రయత్నించకుండా పొరుగూరి పిల్లనే ఎన్నుకున్నాడు. దేశ, కాలాలను బాగా ఆలోచించి, వైశాఖమాసంలో ఒకరోజు వివాహ దినంగా నిర్ణయించుకున్నాడు.

అతని శ్రేయస్సు కోరే వెనకటి మిత్రుడు అతనిని వదలలేదు. హితాన్ని బోధించాలని ముందుగానే వచ్చి 'మిత్రుడా! నీ తెలివితేటలు ఏమయాయో చూశావా? ఇప్పుడయినా నా మాట విను. నీ ప్రయత్నాలకు విఘ్నాలు కలిగిస్తున్నవారెవరో యిప్పుడయినా గ్రహించు. ఆ వినాయకుణ్ణి పూజించు. ఆయన నిన్ను మన్నించి నీ ప్రయత్నం సఫలం చేస్తాడు' అన్నాడు. ఆ యువకుడికి కోపం వచ్చింది. 'నీ అధిక ప్రసంగాలు కట్టిపెట్టు. ఈ పాడు వూరిలో ఆవులు గుమ్మాలలో పేడ వేస్తాయనీ, దర్వాజాలలోని విగ్రహాలు విరిగి పడతాయనీ ముందుగా ఎవరనా అనుకోగలరా? నీ గణపతిని అవతల తీసిపెట్టు. అతనికి దీనితో సంబంధం ముడిపెట్టడం బుద్ధ తెలివితక్కువ! నాకు పెళ్లి అవుతుందో లేదో చూడు. అలాంటి ప్రమాదాలు జరక్కుండా నేను చేసిన ఏర్పాట్లు నీకు తర్వాత తెలుస్తాయి; ఇప్పుడు తెలియవు' అన్నాడు. తన పెళ్లి ఎక్కడ జరిగేదీ ఎంతో రహస్యంగానే ఉంచాడు, ఎవ్వరికీ తెలియకుండా.

ఆ యువకుడి పట్టుదలకు వినాయకునికి విపరీతమైన కోపం వచ్చింది. ఇక క్షమించకూడ దనుకున్నాడు. ఆయన ఇంద్రుణ్ణి పిలిపించి 'ఓయీ వేల్పుల రాజా! నన్ను గడ్డిపోచగా చూస్తున్న ఒక యువకుడు పెళ్లి చేసుకందికి పొరుగూరికి వెళుతున్నాడు. దారిలో చిన్న ఏరు ఉంది. అది యిప్పుడు పూర్తిగా ఎండిపోయే ఉన్నది. వాడికి తగిన శాస్తి చెయ్యవలసి వున్నది. పుష్కలావర్తకాలలాంటి మేఘాలను నావెంట ఒకసారి పంపు' అని చెప్పేడూ. ఇంద్రుడు కోరుమేఘాల్ని వినాయకునివెంట పంపాడు. అవి వినాయకుడు చెప్పిన సమయానికి కొండలమీద వర్షించడానికి సిద్ధంగా ఉన్నాయి.

పెళ్లికొడుకయిన యువకుడు తాను నిర్ణయించుకొన్న ప్రకారం, పెళ్లినాడు ఉదయాన్నే బయలుదేరి పొరుగూరికి పోతున్నాడు. తన పెళ్లికి ఎవ్వరినీ పిలవదలచుకోలేదు. అందువల్ల ఎవ్వరూ అతనితో రాలేదు. ఒంటరిగానే బయలుదేరాడు. అదీ తను ఊరికి పక్కనున్నదే; కాని దూరంగా లేదు. అతడు ఏటి ఇసకలో నాలుగు అడుగులు వేశాడో, లేదో—వర్షం లేకుండానే ప్రబహ్మాండమైన వరద వచ్చింది. పాపం! ఆ వరదలో ఆ పెళ్లికొడుకు కొట్టుకొనిపోయాడు. ఆ ప్రవాహంనుంచి అతను మరి బయటపడలేదు.

వినాయకుడు దీనిని చూస్తూనే వున్నాడు.

ఆ యువకుడి అజ్ఞానానికి, మూర్ఖత్వానికీ, అహంకారానికి అతనికి నవ్వు వచ్చింది. పకాలున ఒక్క నవ్వు నవ్వాడు. ఆ గుజ్జువేల్పు తర్వాత విచారించాడు కూడా — ఎలా దేవతలను తిరస్కరించి



నందుకు, పాపం! యీ మూర్ఖుడు ఎట్టి ఘోర నరకబాధలను అనుభవించవలసి వుంటుందో అని.

ఏ దేవతనూ తిరస్కరించకూడదు; అందులోనూ, దేవతలందరినీ పాదలకొల్పే అగజానందనుణ్ణి ఎన్నడూ అలక్ష్యం చెయ్యకూడదు. ●

హైదరాబాద్ నోట్‌బుక్

విదుముల రామచంద్ర

పుత్రేషణ

ఈ షష్ఠ తరయంలో పుత్రేషణ ప్రబలి తను మనుకుంటాను. కాకపోతే, మొన్న 8 వ తేదీన చార్‌మినార్ వద్ద ఉన్న నిజామియా జనరల్ ఆస్పత్రిలోని ఆయుర్వేద విభాగం పుత్రకాంక్షిణులయిన మహిళలతో కిటకిట లాడడం సంభవించదు. అన్ని వర్గాల, అన్నికులాల మహిళలూ సౌందర్య స్పర్ధలో పాల్గొనడానికి వచ్చారా అన్నంత సంరంభంతో కనిపించారు.

వేలమంది మహిళలు బారులు తీరి నిలబడ్డారు, తమ వంతు మందుకోసం. 20 సంవత్సరాలు మొదలు 40 సంవత్సరాల వరకు ఉంటుంది వాళ్ళవయస్సు. ఏదంతా పుంసవనంకోసం, పురుష సంతతికోసం ప్రతిమహిళ ముఖంమీద పుత్ర సంతతికోసం తాపత్రయం, తహతహ కనిపించాయి.

ఒకవార్డులో రెండు మంచాలున్నాయి. ప్రతిమహిళా ఆ మంచాలపై ఒరుగుతుంది, ఒకనర్సు ఇంకుఫిల్లర్‌వంటి సాధనంతో ముక్కులో ఒకటొక్క చుక్క పిండుతుంది. ఈ మందును గర్భిణులు మూడవ నెల నుంచి పిండుకోవాలి. పురుషసంతానం తప్పదు. సంతానంలేని వారికీ మరొక మందు, అదికూడా ముక్కులోనే పిండుకోవాలి. ఈ రెండు మందులూ ప్రతినెలా పుష్యమి నక్షత్రంనాడు సేవించాలి. కనుకనే మొన్న 8 వ తేదీన ఆయుర్వేద వైద్యశాల పెండ్లిల్లు కావడం.

శ్రీమతి సులోచనాబాయి 36 సంవత్సరాలు ఒక కాలేజీ ఉపన్యాసకుని సతీమణి. ఇంతవరకు గర్భమున్నా కలుగలేదు. మూడు నెలలుగా పుష్యమినాడు హాజరవుతున్నారు. ఆమెలో పుత్ర ప్రజనన విశ్వాసం ఉట్టిపడింది. శ్రీమతి అయోధ్యాబాయి మరొక మధ్యవయస్కురాలు. వయస్సు 36. శ్రీమంతురాలు. ఎన్నో దానధర్మాలు చేసింది. రెండోనెల వచ్చానన్నది. శ్రీమతి అబ్బాసీ బేగం వయస్సు 30. 'ఏమిటి, మీమతం ఈ నమ్మకానికి ఒప్పుకుంటుందా?' అని

అడిగాను. (మిగిలినది ...)

విషయం ఏముంది? ముల్లాలు మనా చేసేదేముంది?' అన్నది ఆమె.

'పథ్యాలు, అనుపానాలు ఏమైనా ఉన్నాయా?' అని అడిగాను ఈ పుంసవన ప్రసవన ప్రణాళిక నిర్వాహకులు నిజామియా జనరల్ ఆస్పత్రి డిప్యూటీ డైరెక్టరు డాక్టర్ రాంనివాస్ శర్మగారిని. 'బీదాబిక్కి కూడా వస్తారు గనుక, మేమే, కపిలరంగు దూడ వున్న కపిల గోవుపాలు అనుపానంగా ఇస్తున్నాము'. అన్నారు, ఆయన. 'సీమంత కర్మలో లక్ష్మణ అనే మూలికను గర్భిణి ముక్కులో పిండాలని ఉంది. మీరిప్పుడు, ఆ మూలికనే వాడుతున్నారా?' అని అడిగాను. 'లక్ష్మణ అనే మూలికను కనుక్కో



టంగుటూరి ప్రకాశం పంతులుగారి శత జయంతి సందర్భంగా కుమారి రత్నపాప నృత్య ప్రదర్శనం హైదరాబాదులో

డంలో కొన్నిం అభిప్రాయభేదాలూ చాల ఉన్నాయి. కనుక దానిని మేము వాడడం లేదు. మరొక మూలిక ఇది, చాలసామాన్యమైనది. పేరు వెల్లడిస్తే బాగుండదు.' అని సమాధానమిచ్చారు. ప్రతిపుష్యమి నక్షత్రంనాడు వేయిమందికి తక్కువ లేకుండా స్త్రీలు వస్తున్నారు. డాక్టర్ శ్రీపతి రావుగారు తెలిపారు:

'ఫలితాలను గురించి వివరాలున్నాయా?' అని అడిగాను. 'ఇప్పుడేకదా ప్రారంభించాము. గర్భధారణ విషయంలో కొంత ఫలితం కనిపించింది. మగపిల్లవాళ్ళ విషయంలో ఇక కొన్నినెలలు వేచి ఉండాలి.' అన్నారు. నిజామియా జనరల్ ఆస్పత్రి డైరెక్టర్ శ్రీ బి. శివచంద్రగారు. తమ ప్రణాళికను చాలసేపు వివరించారు, ఆయన. ఈ ప్రణాళిక పూర్వకథ కొంత ఉంది. శ్రీ శివచంద్ర విమానంలో ఎక్కడికో వెళుతున్నారట. ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాలు డాక్టర్ సంజీవరావుగారు వెళ్ళుతున్నారట. శ్రీ శివచంద్రగారికి అంతా స్త్రీ సంతతే. 'మగపిల్లలు పుట్టడానికి ఆయుర్వేదంలో ప్రక్రియలు లేవా?' అని అడిగారట. 'లేకేమి?' అన్నారు సంజీవరావుగారు. భారతదేశంలోనే తొలిసారిగా నిజామియా జనరల్ ఆస్పత్రిలో ఈ ప్రణాళిక ఆరంభమై, తక్కిన రాష్ట్రాల వైద్యులనూ ఆకర్షిస్తున్నది.

అయితే అలోపతీ వైద్యుల అభిప్రాయాల వేరుగ ఉన్నాయి. 'జనాభా లెక్కలు చూస్తే 50 శాతంపైనే మగపిల్లలు పుట్టుక వుంది కాని, బాల శిశువులు. మగపిల్లలకు ఎక్కువ కనుక ఆడపిల్లలే ఎక్కువగా కనిపిస్తారు. ఈ పుంసవన ప్రక్రియవల్ల 75 శాతం మగపిల్లలు పుడితే, దీని గొప్పతనం నిరూపితమవుతుంది' అంటారు. ఈ ఆస్పత్రిలోనే ప్రసూతిశాఖా నిర్వాహకురాలు శ్రీమతి జేబున్నీసాగరు. ఈమె గైనకాలజీలో ఎం. డి.

చిప్పిష్టా ప్రభుత్వం పంపాలని ...

కోసం సత్యాగ్రహోద్యమమంత పెద్ద యెత్తున ప్రయత్నిస్తుండగా, సంతానం కోసం పుంసవనాలు, ప్రజనన ప్రణాళికలూ అంత ఉత్సాహంలోనే కొనసాగుతుండడం మానవ మనస్తత్త్వ వైచిత్రికి తార్కాణంగానే కనిపిస్తుంది.

అకాడమీ సమీక్ష సభ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ 15 సంవత్సరాల కార్యక్రమ సమీక్షా సమావేశం జూన్ 7 వ తేదీన డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. సంవత్సరం క్రితం మోటార్ ప్రమాదంలో గాయం పడిన తర్వాత గోపాలరెడ్డిగారు హైదరాబాదుకు రావడం ఇది తొలిసారి గనుక అభిమానులు ఆయనపై అభినందన పుష్పవర్షం కురిపించడంలో ఆశ్చర్యమేమీ లేదు.

కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు 15 సంవత్సరాలుగా అకాడెమీ చేసిన కృషి వివరించారు. పలువురు విద్వాంసులు భావి కార్యక్రమానికి సూచనలు చేశారు. సమగ్రమైన పదకోశం అవసరమని అకాడెమీ ఆ పనికి పూనుకోవాలని శ్రీ గంటి జోగి సోమయాజి, డాక్టర్ భద్రిరాజు కృష్ణమూర్తి మొదలయిన వారు సూచించారు. కీర్తిశేషులు శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు శబ్ద రత్నాకరంలో లేని వేలపదాలను మార్జిన్‌లో స్వయంగా వ్రాశారని, ఆ ప్రతి తమకు ఆయన బహూకరించారని, భావి పదకోశంలో ఆ పదాలన్నిటిని పొందుపరచాలని శ్రీ కప్పగంతుల లక్ష్మణ శాస్త్రిగారు సూచించారు. తెలుగు వ్యాసం శ్రీ సామినేని ముద్దు కృష్ణమ నాయునింగారితో 1862 లో ప్రారంభమై నేటికి 110 సంవత్సరాలు జరిగాయి గనుక నవల శతవర్షోత్సవం వలెనే తెలుగు వ్యాసం శతజయంతి జరపాలని నేను సూచించాను. లంబాడీలు తెలుగుదేశంలో పెద్ద మైనారిటీ గనుక, సవరభాషకు శ్రీ గిడుగు రామమూర్తి పంతులుగారు సేవ చేసినట్లు అకాడెమి లంబాడీభాషకు పదకోశాదులు సిద్ధపరచాలని నేను సూచించాను. భారతాన్ని కవిత్రయం రచించినట్లు హరివంశాన్ని ఎర్రన రచించాడు గనుక, ఈ మూడు గ్రంథాలూ ఒక్కటిగా ప్రచురించాలని డాక్టర్ యశోదారెడ్డిగారు సూచించారు. అలంకార శాస్త్రంలో ప్రధాన గ్రంథమైన కావ్యప్రకాశానికి తెలుగు వ్యాఖ్యానం వ్రాయించాలని డాక్టర్ పుల్లెల శ్రీరామచంద్రుడుగారు సూచించారు. అకాడెమీ పదిహేను సంవత్సరాలుగా చేసిన కృషిని వివరిస్తూ బృహన్నివేదిక వ్రాయించాలని శ్రీ గుంటూరు శేషేంద్ర శర్మ అన్నారు.

పుస్తకాల ఆవిష్కరణ

ఈ సంవత్సరం సాహిత్య అకాడెమీ ప్రచురించిన ఏడు పుస్తకాల ఆవిష్కరణ జూన్ 7 వ తేదీ సాయంకాలం ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆవరణలో వైభవోపేతంగా జరిగింది. అకాడెమీ అధ్యక్షుడు డాక్టర్ గోపాలరెడ్డిగారు అధ్యక్షత వహించి 15 సంవత్సరాలుగా అకాడెమీ చేసిన కృషిని వివరించారు. కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు స్వాగతం చెబుతూ, దేశంలోని ఇతరభాషల అకాడెమీలేవీ చేయనంత పనిని ఆంధ్ర అకాడెమీ చేసిందని సోదాహరణంగా తెలిపారు.


విద్యాశాఖామంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారు పుస్తకాలు ఆవిష్కరిస్తూ, అకాడెమి ప్రచురించే పుస్తకాలు దొరకడం లేదనే ఫిర్యాదు జనంలో వుందని చమత్కరించారు. ఘన వారసత్వాన్ని ఆధునిక కావ్యానందంతో సుసంపన్నం చేయాలన్నారు. సంపదతోపాటు విజ్ఞానాన్నికూడా సమానంగా పంచుకోవలసి వుందని, ఈ వర్తమాన పరిస్థితికి అనుగుణంగా అకాడెమి కృషి చేయాలని శ్రీ భాట్టంగారు కోరారు.

కీర్తిశేషులు భావరాజు కృష్ణరావుగారు [illegible] గ్రంథంపై అర్కైవ్స్ డైరెక్టరు డాక్టర్ రేగాని ప్రసంగించారు. ఆమె తనకు తెలుగులో మాట్లాడడం అలవాటు లేదన్నారు. కాని, చాల చక్కగా మాట్లాడారు. మానవల్లి సంచికను గురించి డాక్టర్ పి. ఎస్. ఆర్. అప్పారావు, ఆంధ్ర రసగంగాధరం గురించి డాక్టర్ పుల్లెల శ్రీరామచంద్రుడు, రామాయణసార తిలకంగురించి డాక్టర్ బి. రామరాజు, తిక్కన కర్తృత్వం గురించి శ్రీ మరుపూరి కోదండరామరెడ్డి పరిచయం చేశారు. డాక్టర్ దివాకర్ల వెంకటావధాని 15 సంవత్సరాల అకాడెమీ కృషిని సమీక్షించారు.

* * *

భారత స్వాతంత్ర్య రజతోత్సవంలో కేంద్ర ప్రభుత్వంనుంచి తామ్రపత్రాలు అందుకోడానికి ఈ నెల 10 వ తేదీ సాయంకాలం బయలుదేరి స్వాతంత్ర్యోద్యమ కురువృద్ధులకు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుగారు, వ్యవసాయశాఖామంత్రి శ్రీ కాకాని వెంకటరత్నంగారు, నాంపల్లి రైలుస్టేషనులో ఘనంగా వీడ్కోలిచ్చారు.

వయసుమీరి జీర్ణులైన పలువురు స్వాతంత్ర్యయోధులు గద్గద కంఠంతో తమను పరిచయం చేసుకొన్నప్పుడు, వారి అణకువ మొదలయిన గుణాలు ప్రేక్షకులను కదిలించాయి. ఈ స్వాతంత్ర్యయోధుల వెంట రెవెన్యూశాఖ సహాయ కార్యదర్శి శ్రీ జి. బాపురెడ్డి, ఒక వైద్యుడు, ఒకమేల్ నర్సు, యోగక్షేమాలు అరయడానికి వెళ్ళారు.



రక్షాబంధన పండుగ సందర్భంగా [illegible]
రాఖీ కడుతున్న శ్రీమతి గాంధీ.

అనామధేయుడి ఆత్మకథ

ఆర్వీయ

సీరియల్గా హాస్యరచన

7

సాధారణంగా ఫస్టు తారీఖు మాకొక గడ్డురోజు. ఎందుకయ్యా? ఆరోజు జీతాలు అందుతాయి. 'సరిసరి. జీతాలు అందినరోజు పండుగదినంగాని, గడ్డురోజు ఎలాగవుతుందయ్యా? నీదంతా వితండ వాదం!' అని పెద్దలు ఎవరైనా అనగలరు. కాని మాకదే గడ్డురోజు. ఎందుకంటే; మామూలు రోజుల్లో ఖాతాలుపెట్టి సంసారాన్ని దివ్యంగా సాగించవచ్చు. ఎంత అరువు తెచ్చినా ఎంత అప్పుతెచ్చినా అడిగేవాడు లేడు. అథవా ఎవడైనా అడిగినా— 'జీతాలు రానీయండి. మీ ఖాతా నయాపైసలతోసహా ఫైసలుచేసి పారేస్తాను' అని దర్జాగా చెప్పొచ్చు. జీతం రాగానే మాత్రం అలాక్కాదే! జనుకట్టి తీరాలి. అప్పుడు పలుకులు పనికి రావు. పైసాతో వ్యవహారం. వెధవది వచ్చే జీతానికీ, తెచ్చే ఖాతాలకీ ఎప్పుడూ లంకె కుదరదు. ఇది సంసారులు అందరికీ అనుభవైకవేద్యమే! కాని, అందరూ ఇది మా 'కర్మ!' అని నెత్తిమొత్తుకుని వూరుకుంటారు.

మా ఆవిడ అలాక్కాదు. పొదుపు వ్యవహారం తలపెట్టింది. మా ఆవిడ దృష్టి మొట్టమొదట నా సిగరెట్టుమీద పడింది. అవి మానేస్తే నెలకి లక్షణంగా రూ. 20/— మిగులుతాయని ఆవిడ వాదన.

నా వాదన ఏమిటంటే: ఇది వంశ పారంపర్యంగా వస్తూన్న అనాది సిద్ధమైన ఆచారం. వెధవ డబ్బుకి కక్కుర్తిపడి వారసత్వాన్ని వదులుకోడమా అని! మా తాతగారు నిత్యాగ్నిహోత్రులన్న సంగతి మీకు తెలిసినదే. చుట్టలు ఆహుతిచేస్తూ అగ్నిదేవుడిని ఆరాధించేవారు. మా తండ్రిగారు కూడా నిత్యాగ్నిహోత్రులు అన్న సంగతి మీకు విదితమే! ఆయన బీడీ కట్టలు అగ్నిహోత్రుడికి ఆజ్యంగా వేస్తూండేవారు. వారి 'అడుగుజాడల' లోనే మరి నేనున్నా! నేను నిత్యం సిగరెట్టు హోమం చేస్తూ, అగ్నిహోత్ర ప్రీతి గావించడం మా ఆవిడ సహించలేకపోయింది. ఇది పెద్దలనుంచి వస్తూన్న ఆచారం అన్నా ఒప్పలేదు. ఒక్క డబ్బుతోనే వుందా ప్రపంచం?—అంటే ఒప్పుకోదు. అప్పుడు పొగాకు గురించి కొంత తత్వోపదేశం చేశాను. అయినా ఒప్పుకోదు. దాంతో పేచీ! ఇంగ్లీషువాడు ఏమన్నాడు? అఫెన్స్ ఇజ్ ది బెస్ట్ కైండ్ ఆఫ్ డిఫెన్స్ (దెబ్బకొట్టడమే ఆత్మరక్షణకి అమోఘ విధానం) అంచేత పేచీకి మడతపేచీ వేయాల్సి వచ్చేది. ఔనండీ! అనవసరపు ఖర్చు అంతా నాదే అంటే నే నొప్పుకుంటానా?

ఆవిడకి కాఫీ లేకపోతే తలనొప్పి. నేనా మాట అంటే ఇంకా తలనొప్పి వస్తుంది. నాకు అంతచేటు అలవాటు లేదు. కాఫీ మానేయమని నేను పట్టు పట్టేవాడిని. దానివల్ల రూ. 15/— పొదుపు అవుతుందని! ఆవిడ ఎలా మానుతుంది? అయినప్పటికీ ఒక బడ్జెట్ సమావేశంలో నేను తీవ్రంగా ప్రతిపాదించేను.

'నువ్వు కాఫీ మానెయ్యి ... బడ్జెట్లో లోటు భర్తీ అవుతుంది. అదీగాక కాఫీని తాగకపోయినా కాఫీని ధ్యానిస్తూ వుంటే కాఫీ తాగినట్టే వుంటుందని చాలామంది మనస్తత్వ శాస్త్రవేత్తలు ఉద్ఘాటించేరు. దాన్నే ఇంగ్లీషువాళ్లు 'ఆటో సజెషన్' అన్నారు. మనవాళ్లు 'భ్రమర కీట న్యాయం' అన్నారు. అంటే కీటకం భ్రమరాన్ని తలుచుకుంటూ వుంటే కొన్నాళ్ళకి భ్రమర రూపం కలుగుతుందట. అలాగే కాఫీ గురించి తలుచుకుంటూవుంటే — తాగినట్టే వుంటుంది. డబ్బు ఖర్చుకాదు' అని వింతగానో చెప్పేను. ఎంతగా ఉపదేశించినా, ఉపన్యసించినా అదంతా నిరర్థకం అయింది.

ఆవిడంది కదా: 'ఇంత వుపన్యాసం చెప్పేరు కదా— మీరు 'టీ' మానెయ్య కూడదూ? సిగరెట్ల సంగతి నాకు అనుభవం లేదు గాబట్టి, దాని మంచిచెడ్డలు నేను విచారించదల్చుకోలేదు. కానీ, కాఫీ మానెయ్యడం ఎంత కష్టమో మీరు 'టీ' మానేస్తే తెలుస్తుంది. దానివల్ల పది రూపాయలు పొదుపు అవుతాయి. కష్టంగా వుంటే, కావలిస్తే 'టీ'ని ధ్యానించండి!'

'అన్నా, గట్టి చిక్కొచ్చిందే! 'నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష' అని నా పాఠం నాకే అప్పజెప్పేవూ?'

'మీ పాఠం మీకు అప్పచెప్పక ఇంకొకరికి అప్పజెబితే వూరుకుంటారూ?'

'అదిగాదు. నువ్వు ఇంట్లో నీడపట్టున వుంటావు. నీకు తలనొప్పెట్టినా ఫర్వాలేదు. తలనొప్పి ఎత్తగానే మంచంమీద విశ్రమించవచ్చు. ఇహ, నా సంగతా? టీ తాగకపోతే నాకు బుర్రతిరుగుడు మొద

లేదుతుంది. ఆ బుర్రతిరుగుడుతో ఊళ్ళో దెబ్బలాటలన్నీ ఇంటికొచ్చి పడతాయా, లేకపోతే ఏరోడ్డుమీదైనా పడిపోతానో! ఏ రోడ్డుమీదైనా నేను బుర్రతిరిగి పడిపోతే నీకు దిక్కెవరు? టీ తాగడం నా కోసమా? సంసారం కోసం ఎన్ని త్యాగాలైనా చెయ్యాలి. అందులో ఇదొకటి!'

'మాటలతో నన్ను బుట్టలో పెట్టకండి. మానేస్తే, ఇద్దరం ఏకగ్రీవంగా మానేయడం; లేకపోతే లేదు!' అని నిష్కర్షగా ముఖంమీద చెప్పేస్తే ఇక ఏం అనేది?

అప్పటికి ఆ సమావేశాన్ని వాయిదా వేశాం. ఈ సమస్య పరిష్కారం కాలేదన్న విషయాన్ని ఇద్దరం ఉమ్మడిగ అంగీకరించి, సమావేశాన్ని సమాప్తం చేశాం. తర్వాత నేను కొంత ఆలోచించేను. 'జీవనం క్షణభంగురం' అన్నారు. అంచేత కాఫీని కాని టీని కాని — మాటకొస్తే సిగరెట్టుగాని— మానేయడం తెలివి తక్కువ. కావలసినది: దానికి తగ్గ డబ్బు సంపాదిస్తే— అన్ని జబ్బులూ నయమౌతాయి.

మరో బడ్జెట్ సమావేశంలో ఆర్థిక సమస్య తీవ్రాతి తీవ్రరూపం దాల్చింది. దానిలో మా ఆవిడ ప్రతిపక్ష నాయకురాలు; నేను గృహప్రభుత్వాంగ ముఖ్యమంత్రిని. ఎలాగైనా ప్రతిపక్ష సభ్యులకున్న వాక్పారుష్యం, విమర్శనానైశిత్యం, వ్యంగ్య అధిక్షేపణాధోరణి ప్రభుత్వ సభ్యులకి వుండటం కష్టం. ఎందుకంటే భద్రతనీ శాంతిని కాపాడివలసినవారు వీరు. సాధకబాధకాల్తో నిమిత్తం లేకుండా విమర్శించేవారు 'వారూ' — 'తల్చుకుంటే మీరు డబ్బు సంపాదించలేరా? మీరు శ్రమపడ్డరు. ప్రయత్నించరు' అంది మా ఆవిడ తీక్షణంగా.

'శ్రమపడితే, ప్రయత్నిస్తే రాదు — అదృష్టం వుండాలి— దేనికైనా పెట్టి పుట్టాలి' అన్నాను నేను.

'డబ్బు కావాలనే ఆకాంక్ష మీకుంటే ఎందుకు రాదు?'

'ఆకాంక్ష అందరికీ ఇంతో అంతో వుంటుంది. అనాడు ఏనాడో త్యాగరాజే చెప్పేరు: 'ఎంతవారలైనా కాసుదాసులే!' అంచేత దాన్ని మళ్లీ నునీనాడు వేరే చెప్పక్కర్లేదు.'

'అయితే మరెందుకు ప్రయత్నించరు?'

'ప్రయత్నించి లాభం లేదు, అదృష్టం కలిసిరావాలని చెప్పేనుగా.'

'అయితే మీ చదువుకి ప్రయోజనం యేమిటి?'

'విజ్ఞాన భాండాగారాన్ని విద్యాధనంతో నింపుకోవడం కోసం!'

'విత్తం కోసం విజ్ఞానం ఉపయోగపడదన్నమాట?'

'విత్తం ఆర్జించడం వేరు; విజ్ఞాన సముపార్జన వేరు. చదువు వేరు. సంస్కృతి వేరు. అందులో మళ్లీ సర్వతోముఖ జ్ఞాన సంపాదన వేరు. వేలం వెర్రి చదువు వేరు!'

'పోనీ లక్షలు వద్దు. కాస్త ప్రమోషన్ కోసం ప్రయత్నం చెయ్యకూడదూ? లక్షలూ వేలూ ఆర్జించకపోతే పోయెను — కాస్త అధికారమైనా వుంటుంది. ఇలా చూస్తూండగా ఎంతమందో ఆఫీసర్లయిపోతున్నారు.'

'నాకు ఆఫీసరు గిరీ అసలు వద్దు. అసలు ఆ వర్గం అంటేనే నాకు బొత్తిగా పడదు. మొదటినుంచీ గుమాస్తా వర్గం, ఆఫీసరు వర్గం ప్రతికూలపక్షాలు. ఏ సందర్భంలో కూడా ఈ వర్గంలోంచి ఆ వర్గానికి వెళ్లను. మతం మార్చడం నావల్ల కాదు. రంగు ఫిరాయించడం అంతకన్న చేతకాదు.'

'ఆఫీసరు గిరీ అంటే మీకెందుకింత అనాదరణ?'

'ఎందుకా? ఆఫీసరుడిని 'అధికార రోగ పూరిత బధిరాంధకవశం' అని వర్ణించి చెప్పగా వినలేదూ నువ్వు?'

'బాగుంది. బాగుంది. ఎవడో ఆ మహాకవి మతిపోయి రాస్తే మీకూ మతిపోవాలా?'

'ఈ విషయంలో వాదప్రతివాదాలు అనవసరం' అని ఖచ్చితంగా తెలియజేశాను. 'నాకు కొన్ని నిశ్చితమైన అభిప్రాయాలున్నాయి: వాటిని ఎట్టి సందర్భాలలో కూడా మార్చుకోడానికి అంగీకరించను.'

నాది తెలివితక్కువవాదన అని మా ఆవిడ అంది. ఆవిడది మూర్ఖవాదన అని నేను అన్నాను. ఇందులో నిజానిజాలు మీరే చెప్పాలి.


'మీరు సరైన దారిలో కృషిచెయ్యరు. ఎంత సేపూ నాటకాలూ, కవితాగోష్ఠులూ తప్పిస్తే పెద్ద ఆఫీసరునై రెండుచేతులా డబ్బు ఆర్జించి, నాలుగుచేతులా ఖర్చు పెడతానని అనరుకదా!'

'నాలుగుచేతులా యేమిటి?'

'మీవీ నావీ కలిపి. ఎందుకొచ్చిన ఘోష! — ఈ నాటకాలూ, బూటకాలూ, కవితలూ, సభలూ! కూడు పెట్టాలా? గుడ్డ ఇవ్వాలా? అదీకాక, అవెక్కువైతే పిచ్చికూడా ఎక్కుతుందని పుల్లాయమ్మగారు అన్నారు. అంచేత అవి కట్టిపెట్టండి. అందులో చేస్తున్న కృషి దీని గురించి చేయండి.'

ఈ పుల్లాయమ్మగారి సంగతి తర్వాత మనవి చేస్తాను.

'లలితకళలు వెలలేని సొమ్ములు; మాయని భరణాలు. అలాంటి శాశ్వత



అనామధేయుడి ...

మైనవాటిని వదిలి, అనశ్వరమైన— క్షణభంగురమైన డబ్బుకోసం జీవితాన్ని ధార పోయడమా? ఆ చంద్రతారార్కం చిరస్థాయిగా నిలబడే కళాఖండాల్ని సృష్టించడం కోసం జీవితం అంకితం చెయ్యడమా? వెధవ డబ్బుకోసం వెర్రెత్తిపోవడమా?' అని కొంత ఆవేశంతోనే అన్నాను. ఎందుకంటే, నాకున్న కొన్ని నిశ్చితమైన అభిప్రాయాల్లో ఇదొకటి. వాటిని ఎట్టి సందర్భాల్లోకూడా మార్చుకోడానికి అంగీకరించను.

మా ఆవిడ ఏదో మనస్సులోనే గొణుక్కుని 'ఆఖరికి చదువుకున్న వాడికంటే చాకలివాడే నయం!' అని తేల్చేసింది.

'ఔను' అని అంగీకరించక తప్పింది కాదు. ఎందుకంటే, నేనున్న ఇంటికి ఎదురుగుండా కాణా మీద నారయ్య అనే ఆసామీ చిన్న 'కెటిల్' ఉయ్యాలంగా 'టీ' అమ్మడం ఆరంభించేడు. ఏ పెద్ద హోటల్‌కీ లేని గిరాకీ వాడి 'కొట్టు'కి వుండేది. చాలామంది పెద్దమనుష్యులకి— పెద్ద హోటల్ లోపలదూరి, ఆ వెయిటర్‌గాడు వీళ్ళ మొర ఆలకించేవరకూ కాచుకుని, ఆ తర్వాత దానికోసం కొంతసేపు వేచివుండటానికి తీరుబాటు వుండదు. అలాంటివాళ్ళకి ఈ కాణామీద టీ షాపు వరప్రసాదం. ఎందుకంటే రోడ్డంట పోతూ పోతూ కాణా దగ్గర నిలబడి, ఒక్క గుటకలో ఆ టీ చుక్క నోట్లో పోసుకుని వెంటనే సాగిపోవొచ్చు. కాలయాపన వుండదు. కాలానికున్న విలువ అపారం. అట్టి కాలపు విలువలు గమనించిన పెద్దలంతా ఈ 'టీ' షాపుని ప్రోత్సహించేవారు.

అంచేత నారయ్య రెండు నెలలు తిరక్కుండా ఆ కాణా పక్కనే చిన్న క్రరబడ్డీ కట్టించేడు. ఆ క్రరబడ్డీలో ఒక పక్క టీ దానం. ఇంకోపక్క కిల్లీ చుట్టు బీడీ సిగరెట్ దానం. టీ తాగిన వెంటనే కిల్లీ కావలసినవారు, సిగరెట్ ఇత్యాదులు కావలసినవారు మరోచోటికి వెళ్ళి కొనుక్కునే అవసరం పట్టకుండా, వాళ్ళని ఉద్ధరించినందుకు వాడి ఖాతాదారులు అభినందించేరు. ఇలాగ, నారయ్య రెండువేళ్ళా కత్తి వాడిలాగ—ఇంకా ఉదాత్తమైన ఉపమానం ఉపయోగించాలంటే, సవ్యసాచిలాగ రెండుచేతులా వ్యాపారాన్ని నిర్వహిస్తూ రెండుచేతులా ఆర్జించటం మొదలెట్టేడు.

ఆరు నెలలు తిరగేటప్పటికి మెడలో చిన్న నాజూకైన బంగారంగొలుసు, చేతికి ఒక రిస్టువాచీ. వేళ్ళకి రెండో మూడో ఉంగరాలు ... సంవత్సరం తిరిగేటప్పటికి మెయిన్‌రోడ్డులో రెండుగదులు అద్దెకి తీసుకొని 'శ్రీమన్నారాయణ కాఫీ హోటల్'ని నెలకొల్పేడు. ఈ రోజుల్లో నారయ్య, నారాయణగానూ, తదుపరి — నారాయణ శ్రీమన్నారాయణగానూ రూపొందేడు. నేనూ అతనూ సినిమా హాలులో కలుస్తూండే వాళ్ళం. పెద్ద పరిచయభాగ్యం ఏమీలేదు. తరచుగా రోడ్డుమీద ఎదురుపడేవాడితో వుండే ముఖపరిచయం మాత్రమే! మొదట్లో ఆఖరి క్లాసుకి వచ్చేడు. నేను సెకండు క్లాసుకి వెళ్ళేవాడిని. కొంత కాలం పోయిన తర్వాత అతను బెంచీ యెక్కేడు. నేను సెకండుక్లాసు కుర్చీ ఎక్కేవాడిని. 'శ్రీమన్నారాయణ కాఫీ హోటల్' స్థాపించిన తర్వాత అతనూ నేనూ సెకండు క్లాసులోనే ఎదురుపడే వాళ్ళం. అలా అలా చూస్తూ వుండగనే, తను ఫస్టుక్లాసుకి పోయేడు. నేనా సెకండుక్లాసులోనే మొత్తుకుంటూ వుండే వాడిని!

ఓ రెండేళ్ళయ్యేటప్పటికి 'శ్రీమన్నారాయణ కాఫీ హోటల్'కి పెద్ద రేడియో లౌడ్‌స్పీకర్లతో సహా వచ్చేసింది. హోటలులో జాగా దొరకడం కష్టమైపోయేది. హోటల్ ప్రొప్రయిటర్ శ్రీమన్నారాయణ గారి దర్శనం కష్టాతికష్టమైపోయింది. ఎందుకంటె పెద్ద పెద్ద వాళ్ళతో పరిచయం కలిగింది. ఆ పరిచయాలు నిలబెట్టుకునే తాపత్రయంలో మిగిలినవాళ్ళు కనపడటం అసంభవం!

మూడో ఏడు వచ్చేసరికి హోటల్ దినదినాభివృద్ధి పొందుతూ, కలకలలాడుతూ నిత్య కల్యాణం పచ్చతోరణంగా, మూడు పువ్వులూ ఆరు కాయలు కాస్తూ—దేదీప్యమానంగా వెలిగిపోవడం మొదలెట్టింది. ఒక చిన్న ఫియట్ కారూ, ఒక పెద్ద నంస్థ యాజమాన్యమూ. పురప్రముఖులలో ప్రముఖ్యతా సంపాదించేడు. నాలుగో ఏడు తేరి చూడరాదూ — లక్షాధికారై కూర్చున్నాడు. ఇక, శ్రీమన్నారాయణ సహాయం చేయని సంస్థ, పరిచయంలేని అధికార—అనధికార ప్రముఖులూ, హాజరుకాని సభా, నిర్వహించని ప్రారంభోత్సవం లేవే లేవు.

(ఇంకా వుంది)

షేవర్ స్విష్ పునరాగమనం



ఇప్పుడు! మీ అభిమాన పాత్రమైన స్విష్ స్టెయిన్‌లెస్ స్టీల్ బ్లేడ్లనే తిరిగి వాడండి.
అవి మళ్ళీ లభిస్తున్నాయి...కొల్లలుగా!

mcm/cl/86 tel

నవ్వు పుట్టించేవాళ్ళు ఎవరువాళ్ళు!

నవ్వించే నటులు!

'నవ్వు పరబ్రహ్మ స్వరూపం' అన్నారు పెద్దలు. మనకి మనం నవ్వుకోవడం కన్నా, ఇతరుల్ని నవ్వించడంలోనే వుంది మజా. అది అందరికీ లభ్యమయ్యే విద్యకాదు. 'జీవితంలో ఏరోజు నవ్వమో ఆరోజు అన్నిరోజులకంటే హీనమైనరోజు' అన్నాడు ఆంగ్లకవి షెల్లీ.

నవ్వు నాలుగు విధాల చేటు, అన్నారు నవ్వంటే గిట్టని వాళ్ళు. 'నవ్వనేర్చని వాడు నర్తనెందుకు కాడు' అన్నాడు మరోకవి.

సినిమా హాస్యం...

నవ రసాలలో హాస్యానికి ప్రత్యేక ప్రతిపత్తి వుంది. శృతి మించి రాగాన పడితే హాస్యం అపహాస్యం అవుతుంది. మనం చూసే సినిమాల్లో హాస్యం ఎలా వుండాలంటే కథా నాయకీ నాయకులగాధ విషాద భరితంగా సాగుతుంటే, అక్కడక్కడ హాస్య నటుడు కనిపించి, హాస్యం కురిపించి ప్రేక్షకుల చేత నవ్వించాలి. హాస్యరసం ముఖ్య కథతో కలిసి నప్పుడే, అతని నటన పది కాలాలపాటు నిలుస్తుంది. మనం మళీ మళ్లీ చెప్పుకుని నవ్వుకునే విధంగా మన గుండెల్లో చోటు చేసుకుంటుంది ఇదీ హాస్యం గురించి మంచి చెడులు.

హిందీ చిత్రరంగం గూర్చి తీసుకుంటే, వాళ చిత్రాల్లో కామెడీకి ఎక్కువ ప్రాధాన్యత నిస్తారు అన్న నిజం తెలుస్తుంది ఆ కామెడీ కూడా అసలు కథతో లీనమై ప్రేక్షకుల్ని గిలిగింతలు పెడుతుంది. హిట్ అయిన చిత్రాల పట్టీని పరిశీలిస్తే కామెడీ కథలే ఎక్కువ కనిపిస్తాయి.

హిందీ చిత్రాలు

హిందీచిత్రాలలో గోప్ దీక్షితులతో మొదలైన వారితో ప్రారంభమైన హస్యనటన, మోతీలాల్, రాధాకిషన్, ఓమ్‌ప్రకాష్, డేవిడ్, భగవాన్, ఆగాలతో పరిణతి చెందినది.

తర్వాత ధుమాల్, మారుతి, మిర్జా ముష్రఫ్, మజ్ను, సుందర్, ముక్రీ అన్న హాస్యనటులు చిత్రరంగానికొచ్చి వివిధ పాత్రలు ధరించడం మొదలెట్టారు. ఆ తర్వాత 'పర్వరిష్' అన్న చిత్రంలో రాజకపూర్‌తో దీటైన నటన ప్రదర్శించిన మెహమూద్ ఎల్. వి. ప్రసాద్, 'చోటీ బెహన్' చిత్రంతో తారా పథానికి వెళ్ళిపోయాడు. అతని శకంతో హిందీ చిత్రాలలో హాస్యనటులకి ఎక్కువ గుర్తింపు వచ్చింది.

కిషోర్ యుగం

ఇప్పుడు రాజేష్‌ఖన్నాకి ఘోస్ట్‌వాయిస్‌గా పేరొందుతున్న కిశోర్ కుమార్ హాస్య కథా నాయకునిగా చాలా చిత్రాలలో నటించి నిర్మాతలకు లాభాలార్జించి పెట్టాడు. దిల్ దేకేదేఖో చిత్రంలో పరిచయమైన రాజేంద్రనాథ్ జపూనరీతో ఒకరకం ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకున్నాడు. చిన్నప్పటి నుండి బాల నటులుగా ఉన్న హాస్యనటులు, జగదీప్, మోహన్‌చోటీ, చాలా చిత్రాలలో నటించారు. నటిస్తున్నారు.

(1) ఇంకా పాత తరానికి చెందినవారిలో ఐ. ఎస్. జోహార్, అసిత్‌సేన్, రషీద్‌ఖాన్, రణధీర్, వి. గోపాల్, అన్ననటులు హాస్య పాత్రలు వేస్తున్నారు.

జానీవాకర్, చాలా చిత్రాలలో హాస్య కథానాయకుడిగా నటించాడు.

(2) కొత్తతరానికి చెందిన వారిలో—కేష్టో ముఖర్జీ, పోల్సన్, బ్రహ్మచారి, బీర్బల్, జానీ విస్కీ, అన్వర్‌అలీ, జూనియర్ మెహమూద్, ఉన్నారు.

వీరితోపాటు పూనా ఫిలిం ఇన్స్టిట్యూట్‌నుంచి



పద్మనాభం

వచ్చిన అస్రాని, పెయింటర్, అన్న నటులు గురుదత్ ఫిలింస్ నిర్మించిన 'ఉమంగ్' చిత్రంలో పరిచయమై ఇప్పుడు చాలా చిత్రాలలో నటిస్తున్నారు

తమిళ చిత్రాలు

ఇక తమిళ చిత్ర రంగాన్ని పరిశీలిస్తే ఎన్. ఎస్. కృష్ణన్, టి. ఏ. మధురం, జంటతో హాస్యనటనకు గుర్తింపు వచ్చింది. తర్వాత వచ్చిన వారిలో తంగవేలు, వి. కె. రామస్వామి, చంద్రబాబు, కాళి దైవం రాజగోపాల్, రామారావు అన్న హాస్యనటులు ఒక్కొక్కరు కొంతకాలం విపరీతమైన పేరు తెచ్చుకుని ప్రస్తుతం చిత్రాలలో అరుదుగా కని పిస్తున్నారు.

తర్వాత 'రక్తకన్నీరు' చిత్రంలో పరిచయమైన ఎమ్. ఆర్. రాధా హాస్యనటుడిగాను, విలన్ పాత్రలతోనే బ్రహ్మాండమైన పేరు సంపాదించుకున్నాను.

నాగేష్ శకం

ఆ తర్వాత 'నెంజిల్ ఒరు ఆలయం' (తెలుగులో మనసే మందిరం)తో పరిచయమై ఎన్నో చిత్రాలలో హాస్యపాత్రలేగాక బరువైన పాత్రలు కూడా నటించి అంతకు ముందెన్నడూ తమిళ చిత్ర రంగానికి రాని ఘనత తెచ్చుకొచ్చి పెట్టాడు నాగేష్. కొన్నిచిత్రాలలో కథానాయకుడి పాత్రలు ధరించాడు. ముందుతరానికి చెందిన వారిలో టి. ఎస్. బాలయ్య, సారంగపాణి, దొరైరాజు హాస్యపాత్రలతో పాటు తండ్రి పాత్రలు ధరించి పేరు తెచ్చుకున్నారు.

ప్రస్తుత తరానికి చెందిన వారిలో చో, తేంగాయ్ శ్రీనివాసన్, సురళీరాజన్ అన్న నటులు చాలా చిత్రాలలో హాస్యపాత్రలు ధరిస్తున్నారు

తెలుగు చిత్రాలు

తెలుగు చిత్ర రంగంలో 1938 సంవత్సరంలో హెచ్. ఎం. రెడ్డిగారు నిర్మించిన గృహలక్ష్మి చిత్రంలో బొండాలు పాత్రలు ధరించిన సుబ్బారావు, గౌరీపతిశాస్త్రి హాస్యపాత్రలు ధరించి పేరు కెక్కారు.

అదేసంవత్సరంలో 'వరవిక్రయం' చిత్రంలో జాన్ బాడ్‌మింటన్ ఆటగాడి'గా పరిచయమైన కస్తూరి శివరావు తర్వాత చాలా చిత్రాలలో నటించి 'బాలరాజు' చిత్రంలో ఎల్లమంద పాత్రతో ఆంధ్రదేశాన్ని ఉర్రూతలూగించాడు తర్వాత 'గుణ సుందరి' చిత్రంలో కురూపిపాత్రతో కథా నాయకుడిగా ధరించి పేరు తెచ్చుకున్నాడు ఆ తర్వాత నిర్మాతా, దర్శకుడై, 'పరమానందయ్య శిష్యులు' అన్న చిత్రం నిర్మించి, పరాజయం చెందాడు. తదుపరి ఆతను ఎక్కువగా చిత్రాలలో రాణించలేక పోయాడు.

రేలంగి ఆగమనం...

చాలా కాలం క్రితం నిర్మించిన 'కృష్ణ తులాభారం' చిత్రంలో పరిచయమైన శ్రీ రేలంగి హాస్య నటనకు కొత్తకరకమైన రంగు ఇచ్చి తనకో సొంతబాణీ కల్పించుకొని తెలుగు చిత్రాలలో ఇది వరకు ఏ నటుడు పొందని ఘనత సంపాదించి



రేలంగి

హాస్యనట చక్రవర్తి అన్న పేరుని పొందాడు. రేలంగి ఉంటేచాలు సినిమా చూడొచ్చు. అన్నఖ్యాతి ఈయన ఒక్కడికే దక్కింది. ఎన్నో చిత్రాలలో హాస్యపాత్రలు, కొన్నిచిత్రాలలో హాస్యకథానాయకపాత్రలు ధరించాడు.

కేవలం హాస్యనటుడుగానే కాకుండా బాధ్యతగల తండ్రిపాత్రలు కూడా ధరించి ఓహో అనిపించు కున్నాడు.

'రోజులు మారాయి' 'కలిసి ఉంటే కలదు సుఖం' చిత్రాలలో విలన్ పాత్రలు ధరించి సెహబాస్ అనిపించుకున్నాడు.

పాతాళ భైరవి చిత్రంతో పరిచయమైన బాలకృష్ణ, పద్మనాభం, చాలా చిత్రాలలో కలిసి నటించారు. ఆ మధ్య కొంతకాలం పద్మనాభం చిత్రాల తర్వాత భార్యాభర్తలు, చిత్రం ద్వారా బాగా పేరు సంపాదించుకొని చాలా చిత్రాలలో హాస్య పాత్రలు ధరించాడు.

అటుతరువాత నిర్మాత అయి కొన్ని చిత్రాలు నిర్మించాక

రాజబాబు వచ్చాడు...

'సమాజం'లో పరిచయమైన రాజబాబు చిన్న చిన్న పాత్రలను పోషించి, తోటలోపిల్ల, కోటలో రాణి, లో మెయిన్ కమెడియన్‌గా సాక్షాత్కరించి అప్పట్నుండి యిప్పటివరకు అనేక చిత్రాల్లో విభిన్నమైన పాత్రలను చేపట్టి, ఒక్కొక్కదాంట్లో ఒక్కొక్కవిధంగా నటించి, ప్రేక్షకుల్ని నవ్వింప చేస్తున్నాడు. ప్రస్తుతం రాజబాబు లేని చిత్రం లేదంటే నమ్మండి.

గయ్యాళి తనం...

ఇక ఆడవాళ్ల విషయానికి వస్తే సూర్యకాంతం పేరు ముందు చెప్పాలి. నారద నారది నాటినుండి నేటి వరకు కూడా సాటిలేని హాస్యనటిగా విరాజిల్లుతూ వుంది. గయ్యాళి తనంతో ప్రేక్షకులకు నవ్వుపుట్టింపజేసే శక్తిని బడసిన ఏకైక నటి సూర్యకాంతం. ఆమెలాగా ఛాయాదేవి కూడా ప్రజలను ఆకట్టుకునేందుకు చేస్తున్న ప్రయత్నంలో చాలా వరకు కృత కృత్యురాలవుతూవుంది. రమాప్రభది ఒక కొత్తస్కూలు. ఆవిడ సున్నితంగా నటించి జనాన్ని, అమితంగా ఆకర్షిస్తుంది. గీతాంజలి, పద్మనాభం సరసన హాస్యభూమికలను ధరించి, కొంత కాలం హాస్యపాత్రలను తన అధీనం చేసుకుంది.

తెలుగు హాస్య నటులకు ఒక మంచి సుగుణం వుంది. ఒకర్ని మరొకరు అనుకరించక తమకంటూ ఒక ప్రత్యేక బాణీని పెట్టుకుని, ప్రేక్షకుల్ని నవ్విస్తున్నారు.




సూర్యకాంతం

ప్రీతిపాత్రులు...

ఆంధ్రులు కత్యంత ప్రీతి పాత్రులైన వాళ భూషణం, అలు, రామలింగయ్య, పద్మనాభం, రాజబాబు, గార్లు అనేక విజయవంతమైన చిత్రాలకి తమహాస్య నటన ద్వారా ఎంతో దోహదం చేసి యున్నారు. అందుకే వాళ్లకి డివాండు.

—శ్రీనివాస్

ఒచ్చిన చిక్కెక్కడుందంటే మాకు పెళ్లాల్లేరు!



కె. రామలక్ష్మి

ప్రఖ్యాతిగాంచిన ప్రతిపురుషుని వెనుకా ఒక స్త్రీ ఆత్మ బలి అయి వుంటుంది అంటూండేది అనసూయ. ఈ మధ్యన ఒక పార్టీలో కూర్చుంటే యీ మాటలే జ్ఞాపకం వచ్చాయి. మూలకాండుకే ఓ పెద్ద మనిషికి జ్ఞానోదయం కల్గినట్లుంది— స్త్రీల ఉద్యమంగురించి లెక్చరివ్వడం ప్రారంభించారు. 'మీరు మాతో సమానంగా ఉండాలని ఎలా అనుకుంటున్నారు? అద్భుత కవిత్వం రాసిన ఆడదుందా? అద్భుత సంగీతం సృష్టించిన ఆడదుందా? ప్రఖ్యాతిగాంచి ప్రపంచాన్ని మైమరపించిన చిత్రకారిణి వుందా?' అంటూ ఆవేశపడి పోతున్నాడు. ఆయనెంత ఆవేశపరుడో అతగాని భార్యగారంతటి నిదానస్తురాలు. ఆయన చేతిలో కాళీగ్లాసు అందుకుని పక్కకి పెడుతూ 'ఒచ్చిన చిక్కెక్కడో తెలుసా? మాకు భార్యలు లేరు!' అంది నెమ్మదిగా. 'మా వెనక మాకూ పెళ్లాలుండి. ఉత్సాహాన్ని, ఉద్రేకాన్ని, అన్ని అవకాశాలనీ కల్పిస్తూవుంటే — మేమూ మీలాగా ప్రపంచ విఖ్యాతులని సృష్టించే వాళ్లమే. మీ మొగాళ్ల సుఖసౌఖ్యాలు చూస్తూ మీ విసుగులూ, మీ చిరాట్లూ చిరునవ్వులతో స్వీకరిస్తూ మీ బాట సుగమం చేస్తూంటే ఎవ్వరైనా కబుర్లు చెప్తారు' అంది.

'నీ ముఖం? నిజంగా ఒకవ్యక్తిలో ఏదైనా నైపుణ్యం అంటూ వుంటే దాన్ని అణిచి పెట్టడం ఎవరి తరమూ కాదు. అది పైకివచ్చే తీరుతుంది' అన్నారాయన.

'మాకు నేర్పు లేకకాదు మా పిల్లలే మా నైపుణ్యానికి నిదర్శనం కాదా! మీరే పిల్లల్ని కనిచూస్తే తెలిసేది—యీ కళాఖండాలన్నీ అసలు సృష్టికి దిగదుడుపులని! మీకే తెలుసు కడపటి విజయం మాదేనని! మేమే అసలు సిసలైన సృష్టి కర్తలం అని' అంటూ గర్జించిందో ఉగ్రవాది అయిన వనిత. 'అంతే కాదండీ' అంటూ నన్ను జబ్బపుచ్చుకుని పక్కకి తిప్పి... 'ఈ మహా మేధావులు పండితులు—తమ భార్యలనెలా చూస్తారో ఎప్పుడేనా పరికించారా? శారీరకంగా మానసికంగా వారిని కృంగదీసేస్తారు. తమ కుటుంబాన్ని చిన్నచూపు చూసి లోకం మెప్పుముందు దాన్ని కప్పెట్టేస్తారు' ఇంట్లో బియ్యం వున్నయా లేదా అన్న సంగతి పోతన పట్టించుకున్నాడా? వేమన పట్టించుకున్నాడా? మహారాజ భోగాలనుభవిస్తూ రాజవేశ్యలనే చూశాడు గాని శ్రీనాధుడు పెళ్లాన్ని పక్కన కూర్చోబెట్టుకున్నాడా? మహామహుల భార్యలు అనుభవించినంత చిత్రవధ ఏ మొగవాడూ అనుభవించి ఉండడు. అనుభవించలేడు కూడా. ప్రఖ్యాతులైన రెన్ బ్రాంట్ భార్య, బైరన్ భార్య ఆస్కార్‌వైల్డు భార్య ఏం అనుభవించారు? ... కాని విచిత్రం ఏమిటంటే అలాంటి భార్యలు ఉంటూనే ఉంటారండీ, తను ప్రేమించే వ్యక్తి తన కిష్టమైన పని చేసుకుంటూ ఖ్యాతి గడించడానికి నిశ్శబ్దంగా— అవకాశాలిస్తూ కొమ్ముకాస్తూ కాలక్షేపంచేసే భార్యలు— ఉంటూనే ఉంటారు. మీరు గమనించారో లేదో — మేధావులూ, కళాకారులూ తమ కళని ప్రేయసిలాగ చూసుకుంటారు. వారి జీవితాల్లో పెళ్లాలకి తావుండదు. అయితే నేం వారికా అవకాశం రావడానికి, వారలా రాణిస్తూ, దైనందిన సమస్యలతో సతమతమవకుండా ఉండడానికి ఓ భార్య ఉండాలి. భరించేది ఉండాలి. ఒక్షణం కూడా వాళ్ళు తమ నేర్పులగురించి వాకచక్యం గురించి ఆలోచించుకుని ఆనందించే అవకాశం కూడా యివ్వరు!' అంది ఏకబిగిని.

మగవాడిలో ఉన్న కళాతృష్ణ, పిపాస ఉప్పొంగాలంటే— ఆడది వెనక వుండాలి. ఎందుకంటే — ఆడదానికి స్వార్థం లేదు. ఆడదానికో యిల్లు— యిల్లాలు అనిపించుకోవడం నైజగుణం. మిగిలినవన్నీ వాటి తరవాతనే వస్తాయి. అందుకే 'ఆమె' మనలో ప్రత్యేకత వహించి రాణించదు. నిజమైన కీర్తి సంపాదించి ఏదైనా రంగంలో రాణించాలంటే—పూర్తిగా ఆ రంగానికి అంకితం అయిపోవాలి. ఒక స్త్రీ యింత అపురూపం అయిన ఖరీదు ఏరంగానికీ తనకోసం యివ్వలేదు. అదే మగవాడు— అతని నైజంలో వుండే స్వార్థంచేత—యివ్వగలడు. మహారచయిత్రి కథ రాస్తూ మధ్యలో టిఫిన్లు వసేయడానికి లేవకుండదు. కాని మహారచయిత—టీకి ఆర్డరిస్తాడు—అదే తేడా!



హాశ్చర్యం కథ

యర్రంశెట్టి సాయి

ప్రభాకర్రావుకి మళ్ళీ కోపమొచ్చింది సీతమీద. ఈ సంగతి తెలీక సీత ఇంకా అతగాణ్ని హాస్యంగా ఎగతాళి పట్టించేస్తూ ఉప్పెనలా నవ్వేస్తోంది. 'హ' అనబోయి పొరపాటున 'ఛీ' అన్నాడు ప్రభాకర్రావు లేచి నుంచుని. అతనాల్యూకూ కోపం అవధులు దాటేసి ఇంకొంచెం పైకిపోయి కూచుని కిందకు తొంగి చూసింది.

'హా! ఇవాళ్టినుంచీ నువ్ నా పెళ్ళానివీ కాదు. నేన్నీ మొగుణ్ణీకాదు...' అందామనుకొన్నాడు. అనబోయి కూడా అందులో ఏమన్నా గ్రామర్ మిస్టేకుందేమోనని అవకుండా ఊరుకొండిపోయాడు.

'లేపోతే ఏమిటండీ! సైడ్‌లాక్స్ పెంచేసి, నారో పాంట్సుకొంటే సరిపోయిందా?...' అంది సీత మళ్ళీ.

'ఏసీ ..' అన్నాడు కోపాన్ని ఆపుకొంటున్నట్టు నటిస్తూ.

'అప్పుడ్రా! వేషభాషలతోపాటు మీ గుండె వైశాల్యంకూడా పెరగాలి మరి...'

ప్రభాకర్రావుకి ఏమనాలో తెలీక వేడిగా కాలిపోయాడు. అతనివేడి చూసి సీత బోలెడు ముచ్చట పడిపోయింది, అదే పైకంది కూడానూ.

'ఎలాగూ మండిపోతున్నారుగదా నామీద ...మంట ఊరికే పోవడమెందుకూ?... వంట కానిచ్చేస్తాను...'

'బి ఇన్ లిమిట్స్ సీతా! ప్రతిదానికీ హద్దులుంటాయి...' అన్నాడు ప్రభాకర్రావు కోపాన్ని హద్దుల్లో పెడుతూ.

'అక్కన్న! అలా అన్జెప్పి బోర్డుంది లకడీకాపూల్ దగ్గర...హద్దు మీరినవారు శిక్షింపబడుదురూ, అవటాని...'

'షటప్...'

'ఏమో మరి...ఈ ముక్కొక్కడా వ్రాసి లేదు...'

మళ్లీ నవ్వేస్తూ నాలిక బయటపెట్టి వెక్కిరించింది సీత. అసలు ప్రభాకర్రావు దెబ్బ తినేదే ఆనవ్వుదగ్గర ఆనవ్వుమూలానే.

1) పెళ్లి చూపుల్లో సీతన్నాని 'ఈ పిల్లే కావాల'ని పట్టుబట్టాడు.

2) ఆ నవ్వు మూలానే సీత వాళ్ళ ఫాదర్ ఇస్తానన్న కట్నం ఎగ్గొట్టినా నోర్మూసుకొని ఊరుకొండిపోయాడు.

3) మళ్ళీ ఆ నవ్వుమూలానే సీత తన పెన్నిసార్లు ఎగతాళి పట్టించినా దారుణంగా సహించేస్తూ వచ్చాడు.

అంచేత ఇప్పుడూ ఆ నవ్వున్నాసి కిటికీ తెరచి కోపాన్ని బయటకు విసిరేసి బుంగమూతి పెట్టి వెనక్కు తిరిగాడు.

'బుంగమూతి అలిగిన ఆడవాళ్ళు పెట్టాలని కథల్లో రాస్తూంటారు. మరి మీరు పెట్టారేమిటి?' అంది సీత.

'ప్లీజ్!...హద్దులు' అన్నాడు ప్రభాకర్రావ్ దీనంగా.

సీతది పోలేదు జాలిగుండె. అంచేత ప్రభాకర్రావుని చూసి తెగ జాలిపడిపోయింది.

'అది కాదండీ! లేపోతే ఇందులో తప్పేమిటో చెప్పండి. నా చెల్లెలేం ఒకడితో కాదసి నలుగురితో తిరుగుతోందా? సినిమాల్లోలా బట్టలూడ దీసుకొని డాన్స్ చేస్తోందా? మన ఎదురింటావిడలా మీరు

హాశ్చర్యం కథ

కనబడినప్పుడల్లా పైట జార విడుస్తోందా? ... ఏం తప్పు చేసిందండీ?'

'టట్...టట్' అన్నాడు ప్రభాకర్రావు.

ఆ సమయంలో సీత ఎదురింటావిడ సంగతి ఎత్తటం ఏ మాత్రం నచ్చలేదతనికి,

'చూడు సీతా!' అన్నాడతను.

సీత అతనివంక చూసింది.

'ఊహూ! నిజంగా చూడనవసరం లేదు. డైలాగు మొదలెడతానికి వాడుకొన్న పదం అది. అంచేత నాకొన్ని ప్రిన్సిపుల్స్ ఉన్నాయి. అలాగే కొన్ని నమ్మకాలూ పట్టింపులూ ఉన్నాయి. పెద్దాళ్ళని కాదని మరో కులంవాడితో లేచిపోయిన ఏ ఆడకూతుర్నీ నేను హర్షించను. అది నీ చెల్లయినా నా చెల్లయినా సరే. అలాంటి వాళ్ళతో మాట్లాడ్డం కూడా నా కసహ్యం!'

'అంతేనా?' అంది సీత.

'అంతే' అన్నాడు ప్రభాకరం.

'ఓకే!' అంది సీత ఉక్రోషంగా.

'అవును! ఓకే!' అన్నాడు ప్రభాకరం; అని కాసేపాగి 'అంతేకాదు!' అన్నాడు మళ్ళీ.

'మళ్ళీ ఇంకా ఏమిటి?' అంది సీత విరాగ్గా.

'మీ చెల్లాయ్ వాళ్ళు మనింటికి రాగూడదు. మనం— అంటే మనిద్దరిలో ఎవ్వరయినా సరే— వాళ్ళింటికి పోగూడదు ... తెల్సిందా?'

'తెల్సింది!' అంది సీత తెలీనట్టు మొఖం పెట్టి.

'ఇంకో విషయం' అన్నాడు ప్రభాకర్రావు కాసేపాగి.

'మొత్తం ఎన్ని ఉన్నయ్యేం?' అడిగింది సీత.

'ఇదే లాస్ట్. రేపాదివారం మా ఆఫీసరు గారు భోజనాని కొస్తున్నారు. ఆయన కొత్తగా ట్రాన్స్ఫరై వచ్చారు. అంచేత ఆయన్ని భార్యతోసహా డిన్నర్‌కి రమ్మని చెప్పాను. ఓకే అన్నారు. ఇప్పటినుంచే ఎరేంజ్ మెంట్స్ చేసుకోవాలి నువ్వు...'

'సరే సరే సరే!' అంది సీత.

అనక ప్రభాకర్రావు భోజనంచేసి అటు ఆఫీసుకెళ్ళగానే ఇటు సీత చెల్లెలు రిక్షా మీద అతనింటికి చక్కా వచ్చేసింది.

'ఏవంటున్నారే బావగారు?' అంది కుర్చీలో కూలబడి.

'దేన్ని గురించి?' అంది సీత ఏమీ తెలీనట్టు.

'అదే మేము లేచిపోయిన దారుణం గురించి!'

'ఓశ్ అదా! చాలా ఇదయిపోయారు. ఒళ్ళుముళ్ళు ముందే చెప్తే సరోజకి రిజిష్టర్ మారేజేం ఖర్మం? నేనే చేసే వాణ్ణికదా నా యింట్లో! అత్తయ్యా మావయ్యలను కూడా ఎలాగోలా ఒప్పించేసే వాణ్ణి. అంటూ ఎంత బాధపడ్డారని?... కాసేపు ఏడ్చారు కూడనూ!'

'ఏడుపా?' ఆశ్చర్యంగా అడిగింది సరోజ.

'అవును! ఏడుపంటే ఏడుపుకాదనుకో! ఏడ్చినంతపని...'

'వెరీగుడ్! బావగారి హృదయం ఇన్ని మైళ్ల వైశాల్యం ఉందని నేనెప్పుడూ అనుకోలేదు. ఇదంతా ఆయన సొంతమేనా? నువ్వేమయినా పెంచావా?'

'అయ్యొయ్యో ఖర్మ! మన ఆడముండకి అంతేసి వైశాల్యాలు ఎక్కడివే తల్లీ... మార్కెట్లో సరోజ కనబడ్డప్పుడు వాళ్ళిద్దరినీ మనింటికి ఎందుకు పిలవలేదంటూ నిన్నంతా ఆఫీసుకి సెలవుబెట్టి కేకలేశారు నామీద...ఏమయినాసరే రేపాదివారం రాత్రికి మీ ఇద్దరినీ డిన్నర్‌కి పిలవమని మరీమరీ చెప్పారు. తనే మీ ఇంటికొచ్చి చెప్దామనుకొన్నారుగానీ — ఎందుకనో కుదరదంట... ఎందుకనబ్బా?...'

'బహుశా ఆఫీసుపని అయుంటుంది...'

'ఆ! కరెక్ట్! ఇలాంటప్పుడు దాన్నేగా మనం అడ్డం పెట్టుకొనేది!...'

'నువ్వు భలేదానివేనే! బావగారు రాహూ లేమిటి? మాకలాంటి పిచ్చి పట్టింపు లేమీ లేవు...తప్పకుండా వచ్చేస్తాం...'

'మర్చిపోయేరు సుమా! అసలే క్రొత్త వ్యవహారంసిది. ఏది పగలో ఏది రాత్రో కూడా గుర్తుండి చావదు మీలాంటివాళ్లకు...' నవ్వుతూ అంది సీత.

'పోవే! రెండర్థాల జోకు లూ నువ్వునూ!' సిగ్గుపడుతూ అంది సరోజ. సరోజ అటు వెళ్ళిపోగానే సీత నవ్వేలాని ఇంగ్లీష్ పాడుకొంటూ ఇల్లంతా తిరిగే

సింది. పాట పూర్తి కాకుండానే ప్రభాకరావు గుర్తొచ్చేసరికి అద్దంముందు నిలబడి రెణ్ణిముషాలు ఉప్పెనలా నవ్వేసింది.

ఆ రాత్రి మర్నాడుకూడా సీత సరోజ గురించి ఏమి ట్లాడక పోయేసరికి ప్రభాకరావుకి భయం వేసింది. తనమీదేమయినా కుట్రచేస్తుందేమోనని.

'సాయంత్రం పెందలాడే రద్దురూ!' అంది శనివారంనాడు.

'ఎందుకు?' అన్నాడు ప్రభాకర్రావు అనుమానంగా.

'దాగుడ మూటీ లాడదవని!'

ప్రభాకర్రావు ఉడికిపోయాడు.

'నీకు వేళాకోళం మరి ఎక్కువై పోయింది. డాక్టరుకి చూపిస్తానుండు!'

'ఛస్తే వప్పుకోను! మొన్నేమో నీకు పొగరెక్కువయిందన్నారు. ఇవాళేమో వేళాకోళం ఎక్కువయిందటున్నారు... అసలు సంగతేమిటో చెప్పండి!'

'చూడమ్మాయ్! ... నీ వరసేం బాగుండలేదు...'

'వరసకేం రోగం? మీ మావయ్యకూతుర్నేగా! కాపోతే దూరం చుట్టరికం...'

'ఇంతకూ అసలు సంగతేమిటో చెప్పనంటావ్?'

'ఎందుకు చెప్పనూ! సాయంత్రం మనం మార్కెట్ కెళ్ళాలి!'

'ఎందుకు?'

'బట్టలు కొనాలి...'

'ఎవరి పుట్టింరోజు రేపు?'

'పుట్టింరోజు కాదు. రేపు మీ ఆఫీసరు గారి భార్య వస్తుందిగదా! వాళ్ళకూ క్రొత్తగా పెళ్ళయిందంటున్నారు. అంచేత ఆ అమ్మాయికి పసుపూ కుంకం పెట్టాలి...'

'మరి పసుపూ కుంకం కొనక బట్టలెందుకూ?'

'మీరు పేకాట ఊరికే ఆడక డబ్బులో ఆడతారెందుకూ?'

'అంతేనంటావ్!' అన్నాడు ప్రభాకర్రావ్ సీరియస్‌గా.

'అవును! ఇదీ అంతే!'

'సరే!' అన్నాడు క్షింజూనుకొని బుస టకు వరిగెరతూ.

ఆ సాయంత్రం ఇద్దరూ ఆటో రిక్షాలో సుల్తాన్‌బజారెళ్ళారు.

నూండింది రెండు జాకెట్‌గుడ్డలు కట్ చేయించింది సీత. రెండెందుకూ అనబోయి

తనకేందుకులే అని ఊరుకొన్నాడు ప్రభాకరరావు.

మాంఛిచీర ఒకటి సెలెక్ట్‌చేసి పాక్ చెయ్యమంది. దీనికి మాత్రం ప్రభాకరరావు అదిరిపడ్డాడు.

'ఒక్కనిమిషం ఇక్కడే నుంచో! నేను వెళ్ళి ప్రామిసరీనోటు, స్టాంపులు తెస్తాను...' అన్నాడు సీత చెవిలో!

'ఎందుకూ?' అంది సీత.

'మన ఇల్లు ఈ షాపువాడికి రాసివ్వద్దూ బిల్లు బదులుగ!'

'మీరేం బెంగపడ నవసరంలేదు. నా దగ్గరుంది డబ్బు...'

'ఎక్కడిది? పోపుల పెట్టెలో దాచుకొందా?' ఆశ్చర్యంగా అడిగడతను.

'అవును!...'

'మనకు పోపులపెట్టంటూ లేదుగా మరి?...'

'ప్రక్కింటివాళ్ళ పెట్లో దాచాను...'

'మాటయా బ్రే చిల్లర బిల్లిచ్చేసి బయటికొచ్చారిద్దరూ.'

ఆ రాత్రి మర్నాడు చేయాల్సిన వంటకాలు గురించి మాట్లాడుకొన్నా రిద్దరూ. మాట్లాడుతూండగానే పనిమనిషి తలుపు కొట్టేసింది. 'అంట్లు వెయ్యండమ్మగారూ!' అంటూ.

ఆ రాత్రే సరోజ రిజిష్టర్డ్ మొగుడు దగ్గర మర్నాడు భోజనాల విషయం కదిపింది.

'రేపు మా అక్కయ్య వాళ్ళింట్లో మనకి డిన్నరు!'

హాశ్చర్యం కథ

'నిజంగానా?' అన్నాడతను ఖంగారుగా.

'అవును! నేనెప్పుడూ నిజమే మాట్లాడతాను...'

'అహహ...అందుక్కాదుగాని...'

'మరింకెందుకూ...'

'సరిగ్గా రేపు సాయంత్రమే మా ఫ్రెండొకడు భోజనానికి పిలవాడు మనిద్దర్నీ...'

'బావుంది!' అంది సరోజ.

'అవును! నాకూ అలాగే అనిపిస్తోంది.'

'ఏడ్చినట్లుకూడా ఉంది...' అంది సరోజ కాసేపాగి.

'ఉండే ఉంటుంది!' అన్నాడతను.

'లేపోతే ఏమిటే? ఒక్కరాత్రి మనం రెన్ని భోజనాలు చేయగలమని?...'

'నీ సంగతేమోగాని. నువ్వు కదలకుండా ప్రక్కనే ఉంటానంటే నాకొక్క భోజనం కూడా అక్కరలేదు...'

'ఊహూ!' అంది సరోజ అతనిబుగ్గలు పిండి.

'ఇప్పుడేం చేద్దాం?' అన్నాడతను ఆలోచిస్తూ.

'ఇందులో పెద్ద ఆలోచించేందుకేముంది? మీ ఫ్రెండింటి ప్రోగ్రాం కాన్సిల్ చేసి ఇద్దరం మా అక్కా వాళ్ళింటి కెళ్లటమే!'

'పోనీ మీ అక్కా వాళ్ళింటి ప్రోగ్రామ్ కాన్సిల్ చేస్తే!'

'ఏట్టిపరిస్థితుల్లోనూ అది వీలుకాదు!'

'మరి మా ఫ్రెండ్ విషయంకూడా అంతే!'

'అంతేనా?'

'అవును!'

'కాగితం పెన్నూ తెండి...'

'ఎందుకూ?'

'విడాకులకి అప్లికేషన్ రాస్తాను...'

'పెళ్ళయి వారంరోజులేనా కాలేదుగదా... అప్పుడే రాస్తే ఏంబావుంటుంది? ఎవరయినా ఏమన్నా అనుకొంటారు...'

'...మర తే నామాటే నెగ్గనివ్వండి...'

'ఒప్పుకోను...'

'పోని ఓ పని చేద్దామా?'

'మనం కౌగలించుకొని నిద్రపోటమేనా?'

'ఛట్! మీ కెప్పుడూ అదే...మీరు మీ ఫ్రెండింటికి కెళ్ళండి. నేను మా అక్కా వాళ్ళింటి కెళ్తాను.'

'తదుపరి?...'

'మీ ఫ్రెండ్‌కి సారీచెప్పి భోజనంచేసి మా అక్కావారింటికొస్తే ఇద్దరం కలసి తిరిగి వచ్చేద్దాం...'

'తప్పదా?'

'మీరే చెప్పాలా విషయం...' అందామె.

'హు' అన్నాడతను. ఇంకేదో అందామనుకొంటూండగానే కిటికీ తలుపులు ఎవరో కొట్టిన చప్పుడయింది. తీసి చూస్తే సూర్యుడు కిరణాల్తో సహా నుంచుని ఉన్నాడు.

* * *

సీత రాసిచ్చిన పదకొండు రీళ్ళ పొడగు లిస్ట్ తీసుకొని బజారుకి పరిగెత్తాడు ప్రభాకరావ్! అన్నీ రిక్షాలో వేసుకొని ఇంటికొచ్చేసరికి ఇల్లు కనిపించలేదు. ఆ వీధంతా రెండుసార్లు జాగ్రత్తగా చూసుకొంటూ వెతికినా కనిపించలేదు. పోలీస్ రిపోర్టిద్దామని బయల్దేరబోతూంటే ఠక్కున కనిపించింది. కానీ అది తన ఇల్లులా లేదు. పూర్తిగా మారిపోయింది.

డోర్ కర్టెన్లు, విండో కర్టెన్లు క్రొత్తవి వేలాడుతున్నాయి. ఫ్లవర్‌వాజులు మారిపోయినవి. హాల్లో డ్రెసింగ్ టేబిల్ అందమయిన టేబుల్‌క్లాతూ ఇంకా అందంగా ఉంది.

'ఇదంతా ఏమిటి?' అనుకొని 'సీతా' అంటూ వంటింట్లో కెళ్ళాడు.

సీత కనిపించిందిగాని సీతలాలేదు. గంధర్వ కన్య ఎవరో ప్రభాకరరావుని ఏడిపిద్దాం అవటాని సీత వేషం వేకొనొచ్చినట్లుంది.

'మీరు సీతేనా?' అన్నాడు ప్రభాకరరావు డౌటుగా.

'మీ ఇష్టం! మీరు కాలేజిలో వెంబడి వస్త ఏ నల్లటమ్మాయి పేరుతో పిల్చుకొన్నా నాకేం అభ్యంతరంలేదు...' అంది సీత

'అదికాదు సీతా. నువ్వింత అందంగా...' అంటూ దగ్గరకు జరగబోయాడు.

'మీ మొగవాళ్ళతో ఇదే చావ్! వానపాములా మొఖం నువ్వైనా — అన్న నోటితోనే— దేవత— రంభ— ఊర్వశిలా ఉన్నావవటాని పైత్యపు వాగుడు వాగుతూంటారు ... మాదగ్గరేమయినా పరకాయ ప్రవేశ విద్య ఉందనుకొన్నారా?

ఓ రోజు పానసాలంలాగానూ, మరోరోజు రంభలాగానూ కనబట్టానికి? ... ఇంకోసారిలా అవమానపరిచారం ఏ పుట్టింటికి వెళ్ళిపోతాను...' అంటూ బెదిరించింది సీత. ప్రభాకర్రావు ఖంగారుపడిపోయాడు.

ఎంకెప్పుడూ అలా అననని ప్రబతిమాలేశాడు. ఒట్టుకూడా వేశాడు. పశ్చాత్తాపం కూడా పడదామనుకొన్నాడుగానీ బద్ధకం వేసి ఊరుకొన్నాడు.

సాయంత్రం ఏడవుతూండగానే రిక్షా దిగి ఓ పెద్దమనిషి లోపలికొచ్చేశాడు టక్ చేసుకొని, టై కట్టుకొని— అతగాణ్ణి చూసి సీత లోపలకు పరుగెత్తేసింది. ప్రభాకర్రావ్ బక్కెట్ నిండుగా నీళ్ళు పెట్టుకొన్నున్నాడప్పుడు.

'ఆ బక్కెట్టలా పడేయండి! మీ ఆఫీసరుగా రొచ్చేశారు...' అంది.

ప్రభాకర్రావు ఝామ్మని నవ్వుకొంటూ బయటకు పరిగెత్తాడు.

'వీడు సీతంరాజుగాడని నా ఫ్రెండ్! అసిస్టెంట్ లెక్చరరిక్కడ — నా మిసెస్ సీత— అన్నట్టు మీ ఆవిడేదీ?' అన్నాడు ప్రభాకరరావ్ ఆశ్చర్యంగా.

'తీసుకరావటం కుదర్లేదోయ్...' అన్నాడు సీతంరాజు.

'ఓరినీ...మరి ఒవిడలేకుండా నువ్వెందుకొచ్చినట్టు? గెటవుట్...' అన్నాడు ప్రభాకర్రావు.

'కొంచెం పరుష్వంచరా వదినగారి ముందు...' ప్రబతిమాలాడు సీతంరాజు.

'ఇంతకూ మీ ఆఫీసరుగారొస్తారన్నారుగా...' అడిగింది సీత.

'ఆఫీసరుగారంటే నువ్వు చాలా పెద్ద ఎత్తులో వంటకాలు చేస్తావ్ అని అలా చెప్పాను. అదే స్నేహితుడంటే వీడితో పేకాట పావతము కొంటావ్...'

'ఏడ్చారు...' అనబోయి నాలిక్కొరుక్కొంది సీత.

వీళ్ళందరూ ఇలా నోరువ ఆశ్చర్యపడుతూండగానే సరోజ రిక్షాదిగి పెద్దపాకెట్ తీసుకొని ఇంట్లో కడుగుపెట్టింది.

'హోరి...మీరిక్కడ కొచ్చారేం' అంది సీత సరోజవంక ఆశ్చర్యంగా చూస్తూ.

'చట్! ఆ ప్రశ్న నేనడగాలి?' అన్నాడు సీతంరాజు.

'ఇదేదో తెలుగు సినిమాలాగుంది! నాకేం అర్థం కావట్లేదు...' అంది సీత అమృతాంజన డబ్బా తీసుకొచ్చి.

'మీరందరూ కాసేపు నోర్మూసుకొని డైనింగ్ టేబుల్దగ్గర కూచోండి!' అన్నాడు ప్రభాకర్రావు.

అందరూ నోళ్ళు తెరుచుకొని అక్కడ కూచున్నారు.

సీతంరాజుగాడు నాకు చాలాకాలం నుంచీ ఫ్రెండ్, ఈ మధ్యనే ఈఊరు వచ్చాడు ఉద్యోగార్థం. వాడిస్టూడెంట్ సరోజ. ఇద్దరూ ఝామ్మని రిజిష్టర్ మారేజ్జేసుకొన్నారు. వాడు నా ఫ్రెండన్న సంగతి సీతకూ, సరోజకూ తెలీదు... సీతను సర్ప్రైజ్ చేద్దామని సీతకు తెలీకుండా వాళ్ళిద్దర్నీ డిన్నర్కి పిలచాను. సీతంరాజుగాడికక్కూడా సరోజ నా మరదలు అన్న సంగతి తెలీకుండా జాగత్తపడ్డాను... తరువాత తీరా చూస్తే...తీరాచూస్తే... ఏమయిందీ...నేనెక్కడదాకా వచ్చానూ?...

'ఇదిగో అమృతాంజనం'' అందించింది సీత నవ్వుతూ.

'ఎక్కడో ఏదో దెబ్బతింది నా ప్లాన్!' అన్నాడు ప్రభాకర్రావ్.

'నా దగ్గరే దెబ్బతింది: మీకు తెలీకుండా నేనూ సరోజని, మరిదిగారినీ భోజనాలకి పిల్చాను...'

'ఏడ్చినట్టుంది...'అన్నాడు ప్రభాకర్రావ్,

'అవును!' అన్నాడు సీతంరాజు.

'చురే!' అంది సరోజ!

'ముందు భోజనాలు కానివ్వండి ... తర్వాత...'

'తర్వాత మేమ్మాయింటి కెళ్ళిపోతాం అక్కా! లేపోతే మీ మరిదిగారు ఊరుకోరు...' అంది సరోజ నవ్వుతూ!

'నామీద చెప్పావెందుకు నీ మనసులోని మాటలన్నీ...'

సీత ఓసారి ప్రభాకరం వంక చిలిపిగా చూసింది.

ప్రభాకరం పూర్తిగా అయిపోయాడు.

విద్యార్థి

తేజోవతి



జరిగిన కథ

ఇష్టంలేకపోయినా ఎం. ఏ. లో చేరాడు విద్యార్థి. తన అన్నకూతురు లక్ష్మిని విద్యార్థి వివాహం చేసుకుని జీవితంలో స్థిరపడాలని ఆమె సంకల్పం. కాని, లక్ష్మి ఎవరినో ప్రేమిస్తున్నట్లు తెలుసుకున్న విద్యార్థి, మేనమామతో వాదం పెంచుకుని తిరిగి వచ్చేస్తాడు. మెడిసిన్ చదువుతున్న ఆనంద్ అతని రూమ్మేటు. అతని ద్వారానే సుందరి పరిచయమవుతుంది విద్యార్థికి. మామయ్య అప్పు తీర్చేటప్పటికి బాంకులో డబ్బు అయిపోయింది. ఇక ముందు చదువుగతి ఏమిటని విచారంలో మునిగిపోతాడు విద్యార్థి. గదిలో జరిగిన దొంగతనంవలన వేరే గది తీసుకుంటాడు. సత్యం కథ అతన్ని పాదువరిగా మారుస్తుంది. ప్రైయివేటుగా ఎం. ఏ. చదివే జ్ఞానాంబతో అతని పరిచయం పెరుగుతుంది. లక్ష్మి మోసపోయిందని తెలుస్తుంది. జ్ఞానాంబ విద్యార్థిని బాగా ఆకర్షించింది. అందుకే చనువు పెంచుకోసాగాడు.

10

జ్ఞానాంబ పాడుబడ్డ యింటివైపు చూస్తూ కూచుంది... కప్పుపడి పోయింది. పాగచూరుపట్టిన గోడలు కూడా సగం దాకా పడిపోయి వున్నాయి ... మొండి గోడలమీద మర్రిమొక్కలు మొలిచివున్నాయి...ఇంట్లో రేగి, జిల్లేడు మొక్కలు మొలిచినయి. జ్ఞానాంబ ఆలోచిస్తూ ఫలహారం కానిస్తోంది.

'ఈ యిల్లు యిదివరలో ఏదన్నా సత్రమై వుండి వుంటుందంటారా? ... లేక పూజారికి కట్టించిన యిల్లా? ... సత్రమైతే యింత చిన్నయిల్లు వుండదు. కాబట్టి బహుశా పూజారి యిల్లే అయ్యుండాలి ...' ... అంది జ్ఞానాంబ యింకా ఆ యింటిని చూస్తూనే...

'జ్ఞానాంబగారు మిల్టన్‌మీద 'రీసర్చి' చేస్తారనుకున్నాను ... ఇంకాసేపు యిక్కడుంటే హిస్టరీ ఎం. ఏ. చదివి ... యీ యింటిమీద రీసెర్చిచేసేలా వున్నారు...మనం యిక్కడి నుండీ కదలడం మంచిది...' నవ్వుతూ అన్నాడు విద్యార్థి...

'అబ్బే! ... మీ కాభయాలు వద్దు... జ్ఞానాంబ చేస్తే జీవితం మీదనే రీసెర్చి చేస్తుంది...' మంచినీళ్లకు లేస్తూ అంది జ్ఞానాంబ.

పాడుబడ్డ యింటిపక్కనే ఓ బావి వుంది. దగ్గర్లోనే ఒక చేద కన్పిస్తే నీళ్లు తోడబోతున్న జ్ఞానాంబతో,

'ఉండండి...వుండండి...మీరా చేదతో నీళ్లు తోడలేరు ... నేవస్తానుండండి...' అంటూ వెళ్లి ఆవిడ చేతిలో చేదలాగి తను తోడాడు...

'అలా యిన్సల్ట్ చెయ్యకండి విద్యార్థిగారూ ... నాకు చేతకానిదంటూ ఏమీ లేదు.'

'మరీ అంత ఛాలెంజిగా మాట్లాడకండి జ్ఞానాంబగారూ... మీకు చేతకానివి కొన్ని వున్నాయి ... ఉదాహరణకు ఏదీ కొందరమ్మాయిలు కాలుకుంటారూ ... అలా కులకండి ఒక్కసారి...' అన్నాడు నవ్వుతూ...

జ్ఞానాంబ అతడు తోడిన నీళ్లలో వున్న ఆకుల్ని తొలగిస్తున్నదల్లా ఒకసారి తలెత్తి అతడి కళ్ళల్లోకి చూసి చిరునవ్వు నవ్వి వూరుకుంది...ఆ తర్వాత రుమాలుతో చెయ్యి తుడుచుకుంటున్న జ్ఞానాంబతో,

'పదండి కొండ ఎక్కుదాం...' అన్నాడు విద్యార్థి...

ఇద్దరూ మెట్లెక్కి కొండమీదికి వెళ్ళారు కానీ గుడితలుపులు మూసి వున్నాయి.

'ఏమండీ మీ దేముడు గుడితలుపులు మూసుకు కూర్చున్నాడు?...' అంది జ్ఞానాంబ నవ్వుతూ...

'మీరు చూస్తారని భయపడి కాబోలండీ!...'

'నిజం చెప్పండి విద్యార్థిగారూ... ఎప్పుడన్నా తలుపులు తీసారా ... ఆ దేముణ్ని మీరు చూశారా?...'

'ఒకసారి ఫస్టువర్ లేకపోతే వచ్చాను... అప్పుడే మహా నైవేద్యం పెట్టడానికి కాబోలు పూజారి వచ్చాడు సైకిల్‌మీద ... ఆయన వల్లపాడులో కాబోలు వుంటాట్ట. రెండువందల సంవత్సరాల క్రితం ఎవరో స్వాములవారో ఎవరో ప్రతిష్ఠ చేశారని చెప్పాడు...గుహలోపల రాతిమీద చెక్కిన శంఖ చక్రాలున్నాయి...ఆ గుళ్లో శివలింగం యీ తలుపుకు చిన్న సందువుంది ... అందులోంచి చూడండి ... పాపం ఘోషా ఏం లేదు ... మీరు చూడాలనుకుంటే కన్పిస్తాడు...ఒక కన్నుమూసి ... కాస్త కష్టపడి చూడాలి లెండి...అది వినాయకుడి గుడి.. జ్ఞానాంబగారూ ఆ పై గుట్ట మీదకు కూడా ఎక్కుదామంటారా?...లేక యీ చెట్టు నీడన అరుగుమీద కూచుందామంటారా?...'

అప్పటికప్పుడే జాగ్రత్తగా పక్కరాయి పూతగా పట్టుకొని పై బండమీదికి ఎక్కుతోంది జ్ఞానాంబ...ఇంకా పైకి పోవడానికి మెట్లులేవు. కనుక జాగ్రత్తగా ఎక్కారిద్దరూ. కొండంతా చుట్టివచ్చారు. చివరి రాయిమీదకు ఎక్కడం కష్టమనే అన్పించింది. ఒకటి రెండుసార్లు చేయూత నిద్దామనిపించినా విద్యార్థి జంకాడు...

ఆ చిట్టచివరి బండమీదకు ఎక్కి వడనుటకు చూస్తే విశాలమైనమైదానం. ఆ వెనుక పచ్చని తోటలు ఆకుపచ్చగా కన్నుల పండువ చేస్తున్నయి. దూరంగా మబ్బుల తెరల ముసుగులోని కొండల బారులు రారమ్మని పిలుస్తున్నాయి.

'ఆ కొండలు...పచ్చని చెట్లు...నాకింకా యింకా చూడాలనిపిస్తోందండీ...'

'పేరేవర్ల కొండలా?... కొండని అందాని కేమిలెండి...ఇక్కడికి దగ్గర్లోనే

బత్తాయి తోటలున్నయ్యట. కన్నుల పండువగా వుంటుందని చెప్పారు మా ఫ్రెండ్స్..' అన్నాడు విద్యార్థి.

'అయితే వెళ్దామా?...' వుత్సాహంగా అడిగింది జ్ఞానాంబ.

నిజానికి విద్యార్థికి అంతదూరం నడవాలని లేదు. కానీ ఆడపిల్ల వుత్సాహంగా అడిగినప్పుడు రానని ఎలా చెప్పగలడు? 'సరే పదండి.' అన్నాడు.

ఇద్దరూ కొండదిగి, కొండచుట్టూతా ప్రదక్షిణంలా చుట్టి, జీవితంలో ఎదురయ్యే చిన్నీ పొన్నీ కష్టాల్లా, మాటిమాటికీ గుచ్చుకునే దీపురు ముళ్ళు తీసేసుకుంటూ పశ్చిమాభిముఖంగా నడిచారు.

జ్ఞానాంబ కొంచెం ముందు నడుస్తోంది ఆవిడకు ముఖానికి చిరుచెమట పట్టింది... సాదా కట్‌పీస్ వాయిల్ చీర... చక్కటి పెద్ద జడ పిరుదులమీద పడి నాట్యం చేస్తుంటే, దూరానవున్న కొండలమీద, ఎదుటనున్న బాటమీద తప్ప చూపు మరోవైపు మరల్చకుండా నడుస్తున్న జ్ఞానాంబను చూస్తుంటే విద్యార్థికి... ఈ అమ్మాయిలోనూ అందం వుంది.. కానీ ఆ అందం అందరికీ అగుపించదు... అతి సన్నిహితంగా మెలిగితే తప్ప కనుపించనిదీ... అని అనుకున్నాడు...

అయినా ఎంతధైర్యం యీ అమ్మాయికి?... ఈ చేలవెంట కొండకోనల్లో తనవెంట ఒంటిగా వస్తోంది! ... తానేమీ చెయ్యడన్న నమ్మకమా?... చెయ్యలేడన్న ధీమానా?...

లేక ఎట్టి పరిస్థితుల్లోనూ తన్ను ఒకస్త్రీగా ఏ పురుషుడు ఆశించడన్న నిర్ణయమా?... అందం, ఆకర్షణ యీ రెండూ అతివలకు వరాలంటారు...మరి అవి లేనివారు బాధపడతారా?... జ్ఞానాంబకు కూడా అలాంటి బాధేమన్నా వుందా మనసులో...కానీ ... జ్ఞానాంబలో ఆకర్షణ లేదనగలడా తను?... మున్నెన్నడూ రాని ప్రశ్నలు ఉదయిస్తున్నాయి విద్యార్థి మనసులో...ఇప్పుడు తానేమన్నా చేస్తే ఏం చేస్తుందీ అమ్మాయి?...

చేను కడ్డంపడి నడుస్తున్నారు యిద్దరూ ... మధ్యలో పిల్లి పెసరకాయలు నాలుగు తుంచి ఒలిచి నోట్లో వేసుకుంది జ్ఞానాంబ... విద్యార్థి చేతిలోనూ నాలుగు పెట్టింది...ఆ చేలమీద, పిల్లల్లో గెంతే పసిపిల్లల్లా గెంతుతూ, పిల్లి పెసర



విద్యార్థి

కాయలతో, కందికాయలతో తూరిపుకురులతో విరగ మఖమల్ గుత్తిలా పూసే సీతమ్మవారి జడ బంతిపూలు కోసుకుంటూ పరుగెత్తే జ్ఞానాంబను చూస్తుంటే ఆశ్చర్యం వేసింది విద్యార్థికి...

అలా ఎంతదూరం నడిచారో కానీ.... చుట్టూవున్న నిర్మానుష్య ప్రదేశాన్నిదాటి సాగర్ ఆయకట్టుకింద కాలువ వచ్చేదాకా నడిచారు. కాలువనిండుగా ప్రవహిస్తోంది... ఒడ్డున నిలబడి కొంతమంది పిల్లలు గొడ్లను కాచుకుంటున్నారు ... కొంతమంది గోచీగుడ్డలతో నీళ్లల్లో యీత కొడ్తున్నారు... కొన్ని గేదెలు నీళ్లల్లో నిండుగా మునిగి మొరవ్యాత్రం పైకెత్తి జలక్రీడలాడే గంధర్వాంగనల్లా ఆనందిస్తున్నాయి...

కాలువ దాటడమెలా?...క్షణం నిలబడ్డారిద్దరూ...

'పోనీ వెనక్కు వెళ్లిపోదామంటారా జ్ఞానాంబగారూ?..'

జ్ఞానాంబ కాసేపు ఏం చెయ్యడానికీ పాలుపోక నిలబడింది ... తిరిగి వెళ్లడానికి మనసొప్పలేదు, వెళ్దామా కాలువ వేగంగా ప్రవహిస్తోంది బట్టలు తడిస్తే..నిర్ణయం తానే వదిలేసినట్లు జ్ఞానాంబ వైపు చూస్తూ మౌనంగా నిలబడ్డాడు విద్యార్థి.

'లాభం లేదంటారా?...' విద్యార్థివైపు తిరిగి అడిగింది..

విద్యార్థి నవ్వాడు ... నవ్వి వెనక్కు తిరిగాడు... ఆ నవ్వులో ఏమర్థం ధ్వనించిందో కాని... జ్ఞానాంబ చెప్పులు విప్పింది. కాలువలో ఈతలు కొడ్తున్న ఆ పిల్లల్ని పిలిచి.. చెప్పులు అవతల ఒడ్డున పడేస్తారా అంటే 'సరే' అన్నారు వాళ్లు ... చీర కుచ్చెళ్లు కొద్దిగా ఎత్తిపట్టి నీళ్లల్లోకి దిగింది ... అది చూసిన విద్యార్థి కూడా చెప్పులు విప్పి చేతులోపట్టుకొని కాలవలోకి దిగాడు... మొదట అంత లోతులేక పోయినా, మధ్యలోకి వెళ్లేసరికి జ్ఞానాంబకు నడుంపైకి వచ్చినయి నీళ్లు ... ఆ నీటి వేగానికి కాలు నిలవటం లేదు...అడుగుతీసి అడుగు వెయ్యడం కష్టంగా వుంది... ఒకచోట మరీ పల్లంగావుండి బాలెన్సు తప్పి పడబోయింది జ్ఞానాంబ ... పక్కనేవున్న విద్యార్థి భుజం పట్టుకున్నాడు ... ఒక చేతిలోవున్న చెప్పులజత ఒడ్డుకు విసిరేసి ఒకచెయ్యి జ్ఞానాంబ భుజంమీద వేశాడు..

ఇద్దరూ కాలువ దాటేసరికి, జ్ఞానాంబ చీర, విద్యార్థి పాంటు బాగాతడిసినయి... చెప్పులు తెచ్చిన కుర్రాడి చేతిలో పది పైసలు పెట్టి నడక సాగించారు... గంట మూడున్నర కావస్తోంది... తడిసిన పాంటులో చలిచలిగావుంటే చురుక్కు మంటున్న సూర్యకిరణాలు వెచ్చవెచ్చగా తగులుతుంటే... నెమ్మది నెమ్మదిగా నడుస్తున్నాడు విద్యార్థి. అతడిముందు కొంత దూరంలో, తడిసిన చీర ఒంటి కతుక్కుపోయి కాలుసాగక అవస్థ పడుతున్న జ్ఞానాంబను చూస్తుంటే ఏదో గజిబిజి ఆలోచనలు చెలరేగుతున్నాయి...

ఈ వాతావరణంలో ఈ అమ్మాయికి మరేం ఆలోచనా పోవటం లేదా?... తనని అందరూ అందంగా వుంటాడనే అంటారు...అందర్నీ ఆకర్షించే తన అందం ఈ అమ్మాయిని ఆకర్షించలేదా? ... లేక 'గీత'లోనో ఎందులోనో చెబుతారట...అలా వ్యామోహాలకూ, ఆకర్షణలకు అతీతమైన వ్యక్తా ఈ అమ్మాయి ... తన స్పర్శ ఈ అమ్మాయిలో ఎలాంటి సంచలనమూ కలిగించలేదా?...

ఇదే సుందరి అయ్యుంటే ... ఎంత హాయిగా...

ఛీ ! ... ఈ అమ్మాయికి సుందరికి పోలికేమిటి? ... సత్యం చెప్పినట్టు తన కోరికలు తీర్చుకోడానికి, తేలిగ్గా తనను వుపయోగించుకున్న సుందరికి...

మరి ఈ అమ్మాయిమాత్రం?...తనను పుస్తకాలు సప్లయి చెయ్యటానికి వుపయోగించుకోటం లేదా? ... ఇంకా సుందరి ప్రతిగా తనకు స్వర్గసౌఖ్యమైనా యిచ్చింది. కాని ఈ అమ్మాయి.?

ఛీ! ... పాపం ... పాడుబుద్ధులు పుడుతున్నాయి...ఏదో సహాయం అడిగింది. తను ఒప్పుకున్నాడు... కానీ యివ్వాళ మనసేమిటి యిలా మారిపోయింది!

విద్యార్థి ఆలోచనలతో కుస్తీపడుతున్నాడు ... అప్పటికే కాలువదాటాక చాలా దూరం వచ్చేశారు ... దూరాన చిన్నగా తోటల్లా ఏవో కనబడుతున్నయి కానీ అవి బత్తాయితోటలు అవునో కాదో తెలియదు ... తను మామిడి వినడం తప్ప విన్నడూ చూడలేదు ... ఏవరో ఒక చిత్రకారుడు అంటే ఆ మాటే అన్నాడు జ్ఞానాంబతో ... అనడం పొరబాటయింది అనుకున్నాడు మనసులో.

తడిపొడిగా వున్నాయి బట్టలు.

'ఇక్కడనుండి ఎటు పోవాలండీ...?' దరిదాపు పేరేచెర్ల కొండలదాకా వచ్చేసినట్లున్నాం?' తాటితోపులదగ్గర నిలబడి అడిగింది జ్ఞానాంబ.

'ఇటు సరాసరిపోతే, ఆ కొండదగ్గర తిరిగి, మళ్లీ నేరుగాపోతే వస్తుయ్యట' అని చెమటపట్టిన జ్ఞానాంబ ముఖంవైపు చూస్తూ, 'మీరు బాగా అలిసిపోయినట్లున్నారు?' అన్నాడు.

'అలుపా? ... జ్ఞానాంబకు అలుపంటే ఏమిటో తెలియదు. కష్టపడటం ఒకటే తెలుసు' అలా అంటున్నప్పుడు తనుకో కుండా ఒక చిన్న చిట్నవ్వు వచ్చేసింది.

ఈలోపల యిద్దరూ కొండదగ్గరికి వచ్చేశారు...అక్కడే కూలీలు రాళ్ళు కొడుతున్నారు. బాగా మాసిపోయిన పంచె, పైన ఆచ్ఛాదన కూడా ఏమీలేకుండా రాళ్ళే చెమటను తుడుచుకుంటూ, యింతదూరం వచ్చిన పిల్లగాని అన్నట్లు చూస్తున్న కూలీలను రెప్పవెయ్యకుండా చూస్తూ నిలబడింది జ్ఞానాంబ.

విద్యార్థికి దాహం వేస్తోంది. వాళ్ళ నడిగితే దగ్గర్లోనే ఒక దిగుడు బావి వుందని, దోవకూడా చూపించారు వాళ్ళు... ఆ ప్రకారం వెళ్ళి అక్కడున్న పెద్ద దిగుడు బావిలో మంచినీళ్ళు తాగారు యిద్దరూ. అక్కడే చేలో పనిచేసుకోడానికి వచ్చిన రైతులు అన్నాలు తింటున్నారు. విద్యార్థిని ఎక్కడ చదువుతున్నారో, గ్రామపేమిటో వగైరా వివరాలు కూడా అడిగారు వాళ్ళు. ఆ దిగుడుబావి ఏనాటిదో రెడ్డిరాజుల నాటిదని చెప్పి...అది ఎర్రపాడు గ్రామమని ... దగ్గర్లోనే ఎల్లమ్మగుడి వుందని, యిదంతా ఒకప్పుడు చరిత్ర ప్రసిద్ధమై వుండాలని చెబుతూ, తమతో వస్తే, చేను దున్నుతుంటే తమకు దొరికిన కృష్ణ విగ్రహాన్ని, మరికొన్ని మట్టిపాత్రలనూ చూపిస్తామన్నారు వాళ్ళు.

జ్ఞానాంబ వింటే ఎక్కడికి కూడా వస్తుందేమోనని భయం వేసింది విద్యార్థికి ... కాని జ్ఞానాంబ మట్టికొట్టుకున్న


కార్య సాధకులకు
సంతృప్తి
SCISSORS
సిజర్స్ ఎల్లప్పుడూ సంతృప్తినిస్తుంది

వంటితో, కారే చెమటతో రాళ్ళు కొడు తున్న కూలీలనే చూస్తోంది.

'మీకు కష్టజీవులంటే చాలా అభి మానమనుకుంటాను' దిగుడు బావికి కాస్త దూరంలో కూర్చుంటూ అడిగాడు విద్యార్థి.

'నేను కానా కష్టజీవిని'? ఎదురు ప్రశ్న వేసింది జ్ఞానాంబ.

'ఆఫ్‌కోర్స్ ! ... క్లాసులో చిన్న చిన్న పిల్లలతో అరిచి అరిచి అలిసిపొయ్యే మీరు కష్టజీవులే... కాదని ఎవరన్నారు?'

'అంతేకాదు విద్యార్థిగారూ ... వాళ్ళు కొండనుకొట్టి రాళ్ళు తయారు చేస్తున్నారు ... నేనూ యించుమించు కొండను కొట్టడంలాంటి పనే సంకల్పించాను ... దానితోనే నా ఆశల సౌధానికి రాళ్ళు పేరుస్తున్నాను ... ఒకానొక నాటికి ఆ కొండరాయి తుత్తునియలై నా ముందు తలవొంచి నా ఆశల సౌధానికి రాళ్ళు అందిస్తుంది... నా ఆశయం సఫలమై తీరుతుందనే నమ్మకంతోనే బ్రతుకు తున్నాను.'

కొంచెంసేపు మాట్లాడలేదు విద్యార్థి.. తర్వాత అన్నాడు.

'జ్ఞానాంబగారూ...నన్ను గాభరా పెట్టే స్తున్నారు మీ మాటలతో... మీ వయస్సు అమ్మాయిలు మాట్లాడాల్సిన మాటలుకావు యివి... మీ ప్రతిమాట వెనుకా ఏదో ఒక అర్థం ఒక బాధ ధ్వనిస్తుంటాయి... నిజానికి యీ విషయమే మిమ్మల్ని అడగా లని చాలా రోజులనుండీ అనుకుంటున్నాను.. కాని మీరు ఏమనుకుంటారోనని సందేహించి అడగలేదు.'

'ఏమనుకోడమా?... కథ చెప్పడానికి కాదండీ, నా కథ వినడానికే మీ రేమన్నా అనుకోవాలి... అంతే...'

అల్లంత దూరంలోనన్న రైతులు అన్నాలు తింటూ వాళ్ల కబుర్లలో పడి పొయ్యారు.. విద్యార్థి దగ్గర్లోవున్న రేగు చెట్టుకాయలు కాసిని కోసుకొచ్చి, గడ్డిలో రుమాలుపరిచి అందులో పోశాడు...

'మాది ఒక సామాన్య కుటుంబం విద్యార్థిగారూ... అమ్మా నాన్న, అన్నయ్యా, అక్కయ్యా .. యిదీ మా సంసారం...నాన్న గారికివున్న కొద్ది పొలం సాగుచేసుకుంటూ వూర్లో నలుగురిచేతా 'మంచి' అనిపించుకు న్నారు. ఆ ఊళ్లో వాళ్లకు ఆయన మాటంటే వేదాక్షరం ... అలాంటప్పుడే జరిగిందో సంఘటన.

'అప్పుడప్పుడే పల్లెల్లో పార్టీ లూ కక్షలూ ప్రబలుతున్న రోజులవి ... మా వూళ్లో ఒక్క ఆలయంగాని, స్కూలు గాని వుండేవి కావు ... ఊళ్లో కొందరు పెద్దలు చేరి గుడి కట్టించాలని తీర్మా నించుకున్నారు ... అనుకోడమే తరువాయి డబ్బులు పోగుచెయ్యడం కూడా మొదలు పెట్టారు...అయితే—దేముడిపేర వసూలు చేసిన డబ్బులో...చాలామటుకు స్వాహా అయిందని పుకార్లు బయలుదేరాయి. .అది కర్ణాకర్ణిగా మా నాన్న చెవిని పడింది ... ఊళ్లో కొందరు మానాన్నదగ్గరకు వచ్చి, దీని అమీతుమీ తేల్చుదాం రమ్మని పట్టు బట్టారు ... స్వతహాగా ఆయనకు కూడా యిటువంటివి అంటగిట్టవు ... దాంతో వీళ్ళందరూ వెళ్లి ఆ పెద్దలను నిలేశారు. అప్పటికి ఆలయానికి శంఖుస్థాపన కాదు గదా, కనీసస్థలం కొనడం కూడా జరగ లేదు. .వసూలయిన మొత్తం లెక్కతేల్చమని అడగడంతో పెద్దరగడ జరిగింది... పెద్దలు మింగింది మింగగా, మిగిలింది రాబట్టు కున్నారు. మా నాన్న అంటే వాళ్ళందరికీ వున్న నమ్మకంకొద్దీ ఆయన దగ్గరనే ఆ డబ్బువాచి పెట్టారు.

'అయితే నాన్నగారి తత్వంవేరు ... మంచిగా వుండడంకంటె మించిన దైవత్వం లేదనే వారాయన ... అందుకే ఆయన అన్నాడు మనవూరికి దేముడి గుడికంటె ఒక స్కూలు ముఖ్యం ... గుడికి ఎప్పుడో సర్వదినాన వెళ్తాం.' కాని మన పిల్లలు రోజూ పొరుగూరు వెళ్ళి చదువుకోవలసి వస్తోంది,,,కాబట్టి ముందు మనం యింకా విరాళాలు పోగుచేసి స్కూలు బిల్డింగ్ కట్టించవడం ముఖ్యం...యీ డబ్బుతో స్థలం కొంటే పంచాయతీసమితి కూడా కొంత సాయం చేస్తుందనుకుంటాను ... ఆ విషయం నేను కనుక్కుంటాను.. ముందు స్కూలుకు స్థలం కొందామన్నారు.

'ఆయన సలహాకు వాళ్లందరూ సరే నన్నారు. ఆ ప్రకారమే ఆ డబ్బుతో కొంత బెట్టి స్థలం కొని శంఖుస్థాపన కూడా జరిగిపోయింది...అయితే దీనితో వూళ్లో కక్షలు మరీ ఎక్కువయినాయి...తమ పెద్దరికం పోయి. ఆ డబ్బును కాజెయ్యకుండా చేసిన నాన్నగారి మీద ఆ పెద్దలకు కక్ష

శ్రీ గణేశ స్తుతి

శ్రీకంఠ పుత్రః శ్రితపారిజాతః
సమస్త కళ్యాణ గుణాభిరామః
భక్తేషు సంరక్షణ తత్పరశ్చ
విఘ్నేశ్వర మంగళ మాతనోతు

జ్ఞానభావ పరిపూర్ణ మానసం
ఏకదంత మనిశం సురార్చితం
ఆఖువాహ మమలం పరాత్పరం
భావయామి గజవక్త్ర మవ్యయం

దేవ దేవ తనయం నిరంతరమ్
భక్త బృంద భవదుఃఖ నాశకం
చింతయామి హృది సర్వభాగ్యదం
చింతితార్థ ఫలదం గణాధిపమ్.

—శ్రీమతి లీలావతి

పెరిగింది ... ఆ - ఎలిమెంటరీ స్కూలు పడనివ్వకూడదని పంతం పట్టారు వాళ్ళు ... అందుకని దేవాలయాని కని మొదలెట్టింది స్కూలు కని వెచ్చించడం దైవద్రోహమనీ, దైవద్రోహుల్ని భగవంతుడు ఎప్పటికీ క్షమించడని ప్రచారం చేశారు వాళ్ళు...

'కానీ నాన్నగారి మతం వేరు...మనం ప్రయత్నించాలేగానీ ప్రతి గృహం, ఒక ఆలయ ప్రాంగణమేననీ, ప్రతి హృదయం ఒక గర్భగుడి అనీ, మానవ మేధస్సుకు ఒరిపిడి పెట్టే విద్యాలయం, పరమాత్మ స్వరూపాలయిన పసిపాపలను తీర్చిదిద్దే విద్యాలయం దేవాలయం కంటె పవిత్రమైందని నాన్నగారు వాదించారు...

'ఏవిధంగానూ తమ పాచిక పారకపోవడంతో వాళ్ళేం చేశారో తెలుసా విద్యార్థిగారూ...పని చురుకుగా సాగిపోతున్నందున, విరాళాల డబ్బు మొత్తం యింట్లోనే వుంచుకునే వారు నాన్నగారు ... ఒకనాటి అర్ధరాత్రి అందరం గాఢనిద్రలో వున్నాం... అది ఎండాకాలంకానటంలో అందరం బయట పడుకున్నాం.,. అర్ధరాత్రి... ఏదో అలికిడి వినబడితే లేచిన నాన్నగారికి అప్పటికే గోడ దూకుతున్న నలుగురు మనుషులు కన్పించారు... ఆయన లేచి చూసేసరికి దొడ్డి తలుపులు బార్లా తీసివున్నయి .... పెద్దగా కేకలుపెట్టి అందర్నీ లేపేసరికి వాళ్ళు అందకుండా పారిపొయ్యారు ... ఇంతా చేయించిన ఆ పెద్దలు...నాన్నగారే ఆ డబ్బు కాజెయ్యడానికి ఏదో వ్యూహం పన్ని చేయించారని ప్రచారం మొదలు పెట్టారు...

'ఈ లోకానికి ఆలోచన జ్ఞానమే వుండదేమో విద్యార్థిగారూ. మా నాన్నగారి గుణం వాళ్ళకు తెలియంది కాదు... ఆయన మీదున్న నమ్మకంతోనే అంత సొమ్ము ఆయనచేతి కప్పజెప్పారు వాళ్ళు...అలాంటిది ఎలా నమ్మగలిగారీమాటలు?... అదే నాకు ఆశ్చర్యం వేస్తుంది!...దాంతో యింతదాకా నాన్నగారికి చేదోడు వాదోడుగా వున్న వాళ్ళు కూడా మొహం చాటెయ్యడం మొదలు పెట్టారు...

'వీటికితోడు అప్పుడు మా అక్కయ్య మా యింటికి వచ్చింది.. దాని అత్తవారు భాగ్యవంతులు... వందెడు నగలతో వచ్చిందది. బయట పడుకుంటున్నాం కదాఅని సొమ్మంతా నాన్నగారి పెట్టెలోనే పెట్టింది అదికూడా..; ఆ డబ్బుతోబాటే అక్కయ్య నగకట్టు మొత్తంకూడా పోయింది...

'నరంలేని నాలుక విద్యార్థిగారూ... అంతదాకా, 'బావగారూ!' అంటూ సకల మర్యాదలు కురిపించిన అక్కయ్య మామగారు ఏమన్నారో తెలుసాండీ...డబ్బుమీద కాపీనంతో నాన్నగారే కన్నకూతురి సొమ్ము కాజేశారన్నారు!.·. పైగా మళ్ళీ వందెడు సొమ్ముతో వస్తేనే మా యింట అడుగు పెట్టనున్నారు దాన్ని...


'నాన్నగారికి రెండూ రెండు మెంటల్ షాక్స్...అంతదాకా దేముడని ఆయన్ని ప్రశంసించిన వాళ్లు ఆయన్ని ఆడిపోసుకున్నారు.వంచకుడన్నారు.ఆయన మానసికంగా, శారీరకంగాకూడా కృంగిపొయ్యారు... దంతోనే ఆయన కన్ను మూశారు... రాత్రనక పగలనకా, పెద్దవాడు వూరూరా తిరిగి విరాళాలు పోగుచేశాడు కదా...ఎవరో కొద్దిమంది తప్ప ఆయనపోతే చూడ్డానికి రాలేదు విద్యార్థిగారూ... ఇదీ లోకం... అయితే నాన్నగారు పట్టుదలగల మనిషి ... ఆయన అంతిమ శ్వాసవదిలేముందు తమమీదకొచ్చిన యీ రెండు అపనిందల్నీ తొలగించే బాధ్యత మా అన్నయ్యకు అప్పగించారు.,.

ఆయన్ని అలా సజీవ సమాధి చేసిన లోకం ఆయనపోతే ఏమన్నదనుకున్నారు?.. ఆయన భగవద్ద్రోహం చేశారట...అందుకనే సొమ్ము పోయిందిట...కన్నకూతురు కాపురం పోయిందిట...చివరికి ఆయన పోవడానికి అదే కారణమన్నారు... దానితోనే నాకు దేముడంటే అసహ్యం కలిగింది... అన్నయ్య నాన్న పట్టుదలను పుణికి పుచ్చుకున్నాడు... ఒక ప్రైవేటు కంపెనీలో వుద్యోగం చేస్తున్న అన్నయ్య బస్తీ కాపురం ఎత్తేసి వదినా పిల్లల్నీ మావూరే తెచ్చేశాడు. అంతదాకా అలక్ష్యం చేసిన నా చదువుకు అన్నయ్యే ప్రోత్సాహ మిచ్చాడు...తను వస్తూ పోతూ వుండేవాడు. వాళ్ళ కంపెనీ వొదలగానే తన స్నేహితులతో కలిసి వూరూరా చందాలు వసూలు చేసేవాడు. వాడూ వాడి స్నేహితులూ చాలా కృషిచేశారు... మా ఆశలు మళ్ళీ చిగుర్లు తొడిగాయి. పునాదులుతియ్యడంతో ఆగిపోయిన స్కూలు పని మళ్లీ మొదలుపెట్టారు... బేస్ మట్టం కూడా పూర్తయింది ... మా కళ్లల్లో మళ్ళీ కాంతి వచ్చింది... గోడలుకూడా లేవడం మొదలెట్టాయి...

'కానీ మళ్ళీ విధి పగబట్టింది... పాములా కాటేసి మమ్మల్ని అణిచేసింది... రాత్రి ప్రొద్దుపొయ్యేదాకా విరాళాలకోసం తిరిగి తిరిగి సంజె చీకట్లు, ముసురుకుంటున్నప్పుడు స్నేహితుడ్నడిగి మోటార్ బైక్ తీసుకుని యింటికి వస్తున్న అన్నయ్య...దోవలో అడ్డం వచ్చిన ఒక పిల్లాడ్ని రక్షించడానికిగాను తన ప్రాణమే యిచ్చేశాడు విద్యార్థిగారూ...తన ప్రాణమే యిచ్చేశాడు...'

బొంగురు పోయిన గొంతుతో సజల నయనాలను తుడుచుకుంటూ అంది జ్ఞానాంబ...

'ఓ గడ్ !...మి అన్నయ్యకూడా చచ్చి



విద్యార్థి


పోయ్యాడా ?...' బాధగా, బరువుగా ప్రశ్నించాడు విద్యార్థి...

క్షణంపాటు బేలగా దీనంగా కనిపించిన జ్ఞానాంబ అంతలోనే ధైర్యం పుంజుకుంది.

'మరేమిటనుకున్నారు విద్యార్థిగారూ... ఇంకా వినండి...మా అన్నయ్య పుత్తర క్రియలకు కూడా మావూళ్లో ఎవ్వరూ రాలేదు...వాడి మరణంతో. యింతదాకా ప్రోత్సాహం చూపించిన వాడి స్నేహితులు కూడా వెనుకంజ వేశారు... కొంతకాలం ఆగి అయినా అక్కయ్యను కాపురానికి పంపుదామనుకొంది అమ్మ...కానీ తాను చూసి పాముంటే, పామే అనుకుని కథలు కల్పించుకుని భయపడే లోకం చివరికి మా పొలం కొనడానికి కూడా భయపడ్డారు... అప్పుడే అన్నయ్య ఆప్తమిత్రుడు' ఒక రెడ్డిగారు నన్ను సొంత అన్నలానే ఆదరించి మెట్రిక్ పరీక్షకు కట్టమని ప్రోత్సహించి నాకు కావల్సిన సాయమంతా అందించాడు...అదయ్యాక ఆయనే తన యింట్లో వుంచుకుని నన్ను సెకండరీ గ్రేడ్ ట్రెయినింగ్ చదివించారు... ట్రెయినింగ్ అయినా అవగానే మా కథనంతా విన్న మరో దయాత్ముడు తిరిగి నాకు వుద్యోగం సంపాదించి పెట్టారు...అప్పటినుండీ నాది ఒకే లక్ష్యం.. అక్కయ్యను అత్తవారింటికి పంపించాలి...ఆతర్వాత మానాన్న మొదలెట్టిన స్కూలు బిల్డింగ్ పూర్తి చేయించాలి. అక్కయ్యా అమ్మానాన్నా అక్కడ పొలం మీద వచ్చిన కాస్తతో కాలం గడుపుతున్నారు. నేను ప్రతినెలా నా జీతంలోంచి కొంత పైకం దాచిపెడుతున్నాను ... అందులో కొంత అక్కయ్యకోసం...కొంత స్కూలుకోసం .. రెండు రెండు ఏకౌంట్లు ... స్కూలుకు పెళ్లిళ్లలో విరాళాలు సేకరిస్తున్నాను.

'ఇదీ నా కథ విద్యార్థిగారూ ... ఇంకో రెండు సంవత్సరాలు ఓపికపడితే అక్కయ్యను అత్తగారింటికి పంపించేయొచ్చు. ఆ తర్వాత నా ఎం. ఏ. అవగానే ఎక్కడైనా లెక్చరర్‌గా చేరితే మా కష్టాలు తీరినట్లే... స్కూలు బిల్డింగ్ పూర్తి చేయిస్తాను విద్యార్థిగారూ... అదే నా ఆశయం...' అందామె.

(ఇంకా వుంది)



'దేశోద్ధారకులు'లో రామారావు, వాణిశ్రీ.

వాసంతి చిత్రంలో జమున

భలేపాపను అందించిన వాసంతి యిటీవలం శ్రీమతి అయింది. ఆమె భర్త మద్రాసు శాసనసభకి డిప్యూటీ స్పీకరుగా పదవి వహిస్తున్నారు. ఆయన కూడా కథలు వ్రాయడంలో దిట్ట.

శ్రీ కల్పాలయ బ్యానర్‌లో తన ద్వితీయ కానుకగా ఒక ప్రయోజనాత్మక చిత్రాన్ని నిర్మించడానికి వాసంతి పూనుకుంది. ఈ చిత్రం తమిళంలో, బహుళ ప్రజాదరణ పొంది వుంది.

పై చిత్రానికి పినిసెట్టిని రచయితగా, భాస్కరరావును ఛాయాగ్రాహకునిగా, విశ్వనాథన్‌ని సంగీత సారధిగా, దిలీప్‌సింగును కళాదర్శకునిగా నియమించింది. దర్శకత్వ బాధ్యతను ద్రోహి చిత్రం ద్వారా పరిచయమైన బాపయ్య నిర్వహిస్తారు. ఈ చిత్రంలో మేడమ్ జమున కథానాయిక పాత్రను పోషిస్తుంది. నాయకుని భూమికను జగ్గయ్య చేత వేయించాలని నిర్మాత అభిప్రాయపడుతుంది.

సెప్టెంబరు మొదటి వారంలో షూటింగు ప్రారంభమవుతుంది.

జమున ఒప్పుకొన్న మరొక చిత్రం

క్యారెక్టర్ నటి జమున గతవారం మరొక కొత్త చిత్రంలో నాయిక పాత్రను ధరించడానికి అంగీకరించింది. ఈ చిత్రానికి పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు. డిస్ట్రిబ్యూటరు జోతి నారాయణరావు గారి కుమారుడు శేఖర్‌బాబు. కృష్ణకిశోర్ పిక్చర్ పేరిట నిర్మించే యీ చిత్రానికి పినిసెట్టి రచయిత. హీరో పాత్రను కృష్ణ పోషిస్తారు.

'మేనకోడలు' చిత్రంలో కన్నులపండువైన జంటగా పేరందిన కృష్ణ—జమునలు కొత్తగా ఒప్పుకున్న చిత్రం యిది. జోతి రిలీజ్.

దేవిక నిర్మించే తెలుగు చిత్రం

తమిళంలో విజయవంతంగా ప్రదర్శింపబడి, ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా బహుమతిని బడసిన 'వెగుళి పెణ్' కథను నటి దేవిక తెలుగులో నిర్మించడానికి నిర్ణయించింది. ఈ చిత్రాన్ని ఆమె భర్త దేవదాస్ డైరెక్టు చేస్తారు.

పై చిత్రానికి సముద్రాల రచన్ను, కుమార్ సంగీతాన్ని, కృష్ణస్వామి ఛాయను నిర్వహిస్తారు.

కృష్ణంరాజు— చంద్రమోహన్ !

దేవిక సమర్పిస్తున్న చిత్రంలో ఆమెతో బాటు కృష్ణంరాజు, చంద్రమోహన్, రాజబాబు, అల్లు రామలింగయ్య, వె. ఆద్దె నిర్మల, సూర్యకళ, రమాప్రభ, వెంకన్నబాబు ముఖ్యపాత్రలను పోషిస్తారు. అనిల్ ప్రభాస్ ద్వారా నవయుగ విడుదల చేస్తారు.

విజయలక్ష్మిలో సంజీవి !


ఆడజన్మ, అమ్మమాట చిత్రాలను నిర్మించి, బ్యానర్ వేల్యూను సంపాయించిన జి. వి. ఎస్. రాజు తన తృతీయ చిత్రానికి అక్కినేని సంజీవిని దర్శకునిగా ఎన్నుకొన్నారు.

విజయలక్ష్మి మూవీస్ వారి ద్వితీయ చిత్రం కూడా (అమ్మమాట) యీ యేడాది విడుదలైన మంచి చిత్రాల్లో ఒకటి.

సంజీవికి వచ్చిన మరొక చిత్రం

'మల్లమ్మ కథ'ను సగం పూర్తి చేశారు అక్కినేని సంజీవి. ఆర్. ఎస్. మూవీస్ నిర్మిస్తున్న పై చిత్రం షూటింగు నవంబరు కల్లా పూర్తి అవుతుంది. ఈలోగా రెండు కొత్త చిత్రాలు వచ్చాయి, సంజీవికి. విజయలక్ష్మి మూవీస్ ఒకటి, దేవీశంకర్ పిక్చర్స్ మరొకటి.

దేవీశంకర్ పిక్చర్స్ నిర్మించనున్న చిత్రం తమిరస జానకి విరచితమైన 'విశాలి' నవల ఆధారంగా నిర్మించబడుతుంది. ఈ చిత్రానికి ఆచార్య ఆత్రేయ మాటలు, పాటలను సమకూరుస్తారు. శ్రీ రాంమోహన్‌రావు నిర్మించే యీ చలన చిత్రానికి పుహళేంది సంగీతాన్ని, సుకదేవ్ ఛాయను, సూరన్న కళను, కె. వి. రావ్ సహాయ దర్శకత్వాన్ని నిర్వహిస్తారు.



'బంగారు మనసులు'లో జమున

ప్రధాన పాత్రలు శారద, కృష్ణంరాజు, రమాప్రభ పోషిస్తారు.

జమున—కృష్ణంరాజు నటించే కొత్త చిత్రం

పండంటి దంపతులు చిత్రంలో భార్యాభర్తలుగా నటించిన జమున, కృష్ణంరాజును ప్రేక్షకులు రిసీవ్ చేసుకున్నారు: కథానాయకుడి వేషంలో కృష్ణంరాజు ఒప్పించగలడు అన్న పేరును సంపాదించాడు.

పై జంటను ఎస్. భావనారాయణ తన కొత్త చిత్రంలో ప్రధాన పాత్ర ధారులుగా నియమించారు. పండంటి కాపురం ఫేం లక్ష్మీదీపక్ దర్శకుడు.

డాల్టన్‌లో వాణిశ్రీ—చలం

వెంకటేశ్వర వైభవం చిత్రాన్ని సమర్పించి, పరిశ్రమలో సంచలనాన్ని కలిగించి, విశేష ప్రచారం పొందిన గుత్తపల్లి నాగేశ్వరరావు (డాల్టన్ పిక్చర్స్) తమ రెండవ కానుకగా ఒక సమున్నత సాంఘిక కథను సెల్యులాయిడ్ పైకి ఎక్కిస్తున్నారు. ఈ చిత్రానికి రాజశ్రీ రచన్ను, సత్యం సంగీతాన్ని కె. ఎస్. ప్రసాద్ ఛాయను నిర్వహిస్తారు. దర్శకుడంటారా— 'బుల్లెమ్మ—బుల్లోడు'కు సారథ్యం వహించిన నాగాంజనేయులు ఆ బాధ్యతను నిర్వహిస్తారు. చిత్రానికి 'మట్టిబొమ్మలు' అని పేరు పెట్టారు.

లక్ష్మి ఫిలింస్ ద్వారా విడుదలయ్యే యీచిత్రంలో వాణిశ్రీ, చలం ముఖ్యపాత్రధారులు.

సినిమా

చలం చిత్రంలో ముగ్గురమ్మాయిలు

శ్రీరమణ చిత్ర యింటర్నేషనల్ నిర్మిస్తున్న 'దేవుడమ్మ' షూటింగు శరవేగంతో సాగిపోతూంది. ఈ చిత్రంలో ముగ్గురమ్మాయిలు గమ్మత్తయిన పాత్రలను పోషిస్తున్నారు. ఆ పాత్రలను జయంతిని, లక్ష్మి, రాజసులోచన ధరిస్తున్నారు. కె. వి. నందన రావు దర్శకుడు.

బిజీ రాజశ్రీ!

దేవుడమ్మ చిత్రానికి రచన్ను సాగించిన రాజశ్రీ సుందరం మూవీస్‌వారి 'పూరికి పురకారి' చిత్రంలో తన విశ్వరూపాన్ని ప్రదర్శించినట్లు వార్తలు వినవస్తున్నాయి. పై రెండు చిత్రాలకి రాజశ్రీ కలం బాగా ఉపయోగపడిందని తెలుస్తూంది. పీరి కలానికి (కలెక్టర్ జానకి) ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. తెలుగు చిత్ర పరిశ్రమ గర్వించదగ్గ రచయితల్లో రాజశ్రీ ఒకరు. రవీంద్రా ఆర్ట్ పిక్చర్స్ వారి తదుపరి చిత్రానికి రాజశ్రీని రచయితగా నిర్ణయించారని తెలియ వచ్చింది.

సినిమాస్కోప్‌లో సెక్స్ క్వీన్!

సెక్స్‌బాంబ్‌షెల్‌గా వినుతికెక్కిన జ్యోతిలక్ష్మికి, సినిమాస్కోపు చిత్రంలో నటించే యోగం పట్టింది. తెలుగులో ప్రప్రథమంగా యీయత్నాన్ని రవిచిత్ర అధినేత వై. వి. రావ్ తలపెట్టారు. చిత్రానికి 'ఒకనారి, వంద తుపాకులు' అని పేరు



'బడి పంతులు'లో రామారావు, అంజలీదేవి

పెట్టారు. దర్శకుడు కె. వి. ఎస్. కుటుంబరావు. ఈ చిత్రానికి వీటూరి రచన్ను, సత్యం సంగీతాన్ని దేవరాజ్ ఛాయను నిర్వహిస్తారు. ముఖ్యపాత్రలను విజయశ్రీ, రాజబాబు, సత్యనారాయణ పోషిస్తారు. పూర్ణా విడుదల.

విచిత్ర బంధం

ప్రముఖ నిర్మాత దుక్కిపాటి మధుసూదనరావు ప్రసిద్ధ రచయిత్రి సులోచనారాణి విరచితమైన 'విజేత'ను ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వంతో కలర్‌లో, నిర్మిస్తున్న విషయం పాఠకులకు తెలుసు.


విజేత నవలాధారంగా నిర్మింపబడే యీ చిత్రానికి 'విచిత్ర బంధం' అన్న పేరును స్థిరం చేశారు. ఈ చిత్రానికి ఆచార్య ఆత్రేయ మాటలను, మహదేవన్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఛాయను సెల్వరాజ్, కళను జి. వి. సుబ్బారావు నిర్వహిస్తున్నారు.

కథానాయక పాత్రను నాగేశ్వరరావు, నాయికగా వాణిశ్రీ నటిస్తున్న 'విచిత్రబంధం' లోని ముఖ్య భూమికలను గుమ్మడి, పద్మనాభం, రాజబాబు, అంజలిదేవి, సూర్యకాంతం, రమాప్రభ, లీలారాణి, వై. విజయ పోషిస్తున్నారు. అతిథి పాత్రలో ఎస్వీ రంగారావు, సత్యనారాయణ కనిపిస్తారు. అన్నపూర్ణా విడుదల.

(34వ పేజీ చూడండి)

సినిమా డైరీ

- రవికళామందిర్ నిర్మించే చిత్రానికి 'దేవుడున్నాడు' అని నామకరణం చేశారు. ఆదుర్తి సుబ్బారావు దర్శకుడు.
- అన్నపూర్ణా ఆర్ట్ పిక్చర్స్ వారి ఈస్ట్‌మన్‌కలర్ చిత్రానికి 'విచిత్ర బంధం' అని పేరు పెట్టారు. ఆదుర్తి దర్శకుడు.
- నందినీ ఫిలింస్ వారి 'ఇల్లు—ఇల్లాలు' షూటింగు దాదాపు పూర్తయింది. పి. చంద్రశేఖర రెడ్డి దర్శకుడు.
- అంజలీ పిక్చర్. కంబైన్స్‌వారి 'భక్తతుకారాం' 3వ షెడ్యూలు ఆగస్టు 15వ సారథిలో ప్రారంభమైంది. వి. మధుసూదనరావు దర్శకుడు.
- సారథి అండ్ టి. పి. ఆర్. కంబైన్స్ వారి మొదటి షెడ్యూలు ఆగస్టు 18తో సారథిలో పూర్తయింది. తాతినేని ప్రకాశరావు దర్శకుడు.
- జగపతి ఆర్ట్ పిక్చర్స్ బంగారు బాబు 'నాల్గవ షెడ్యూలు ఆగస్టు 22 నుండి ఆఖరిరోజు వరకు సారథిలో జరుగుతూంది. వి. బి. రాజేంద్ర ప్రసాద్ దర్శకుడు.
- విశ్వభారతి ప్రొడక్షన్స్ వారి రెండవ చిత్రం షూటింగు సెప్టెంబర్ 1వ సారథిలో ప్రారంభమవుతుంది. వి. మధుసూదనరావు దర్శకుడు.




బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు ఎంతో మంచివి పుష్టిగా పెరగడానికి

అమూల్యమైన గోధుమ, పంచదార, వెన్న, పాలు గ్లాక్సోనుండి ఆరోగ్యదాయకమైన పౌష్టిక పదార్థాలతో మేమీ బిస్కట్లు తయారుచేసాము.

తరువాత వీటి సంగతేమిటని ఎంత మందినో పాపలను అడిగాము. చిన్న పాపలు, పెద్ద పాపలు అంతకంటె పెద్దవాళ్లు ప్రేమించారు.

వాస్తవానికి అన్ని వయస్సుల పాపలు వీటిని ప్రేమించారు. కాబట్టే ఇప్పుడు బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు కుటుంబానికి అవసరమైనవి. పుష్టిగా పెరగడానికి ఎంతో మంచివి.




BBC/2759

భారతదేశంలో అతి శ్రేష్ఠమైన బిస్కట్లు

® బ్రిటానియా బిస్కెట్ కో లిమిటెడ్ వ్యాపారపు గుర్తుకు ఉపయోగించుకోడానికి రిజిస్టరు కావింపబడ్డాయి


విఘ్న నాయకుడే-
ప్రజా నాయకుడైతే!
గరీబీ హఠావో!
గరీబీ హఠావో!!
కూడూ గుడ్డా లేని వాళ్ళకీ
ప్రతి నిధి ఔతాడు!! వాళ్ళ
పాలిటి పెన్నిధి తను!!
తన నిర్ణయాలూ తన ఆలోచనలన్నీ
.... స్వయంకృత మైనవే!!
.... ఇతరులవి ఎంత
మాత్రమూ కావు!!!
ఇతరుల వ్యవహారాల్లో
జోక్యం కలిగించుకోడమా?
ఆ సరదాలు తనకే పడవు!!
ఏ కార్యక్రమానికైనా
సకాలానికే హాజరు
కావడమే తన ధ్యేయం!!
అలవాటూ కూడా!!!





'మరపురాని తల్లి'లో రమాప్రభ, అల్లు రామలింగయ్య, కె. వి. చలం.

ఆదుర్తి స్వంత చిత్రం

ప్రముఖ దర్శక, నిర్మాత ఆదుర్తి సుబ్బారావు రవి కళామందిర్ పేరిట నిర్మిస్తున్న 'దేవుడున్నాడు' చిత్రం యొక్క మొదటి పాట రికార్డింగు ఆగస్టు 18న విజయా గార్డెన్‌లో జరిగింది.

దేవుడున్నాడు చిత్రానికి కె. వి. మహాదేవన్ సంగీతసారధి. ముఖ్యపాత్రలను కృష్ణ, నాగభూషణం, రాజబాబు, అంజలీదేవి, జయంతి, మరియు మంజుల పోషిస్తారు. అన్నపూర్ణా విడుదల.

రాజేంద్రప్రసాద్ దర్శకత్వంలో శోభన్

దనరాబుల్లోడు ఫేం మద్రాస్ ఫిలిం ఫ్యాన్స్

సినిమా

(30వ పేజీ తరువాయి

అసోషియేషన్ ఉత్తమ దర్శకుడు అయిన వి. బి. రాజేంద్రప్రసాద్ దర్శకత్వం చేపట్టిన వల్లీ ప్రొడక్షన్స్‌వారి సాంఘికంలో శోభన్‌బాబు కథానాయక పాత్రను పోషిస్తారు. అక్కినేని ఆనందరావు నిర్మించే యీ చిత్రానికి అన్నపూర్ణా పంపిణీదారులు.

సూర్యరాజ్‌లో జ్యోతిలక్ష్మి

'మావూరి మొనగాళ్ళు' చిత్రాన్ని నిర్మించిన సూర్యరాజ్ పిక్చర్స్ యొక్క రెండవ చిత్రం షూటింగు ఆగస్టు 11న న్యూటోన్‌లో ప్రారంభమైంది. ఈ చిత్రానికి పీటూరి రచన్ను, సత్యం



సంగీతాన్ని, దేవరాజ్ ఛాయను నిర్వహిస్తున్నారు. దర్శకత్వం : కె. వి. ఎస్. కుటుంబరావు.

పై చిత్రంలో రామకృష్ణ, విజయలలిత ప్రధాన పాత్రధారులు అని పాఠకులకు తెలిపియున్నాము.

కథానాయిక వేషంలో అనుకోకుండా మార్పు వచ్చిందని, జ్యోతిలక్ష్మి నాయిక పాత్రను పోషిస్తుందని, నిర్మాత చంద్రుడు చెప్పారు. ముఖ్యభూమికలను ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, రామదాసు, విజయ, జూ. కాంచన ధరిస్తున్నారు. ఒక విశిష్టమైన వేషంలో కృష్ణకుమారి కనిపిస్తుంది.

కృష్ణ అభిమానుల పెరుగుదల

ముమ్ముందు క్రైం కథలను అంగీకరించరాదు

మీకు తెలుసా?

సంగీత దర్శకుడు కె. వి. మహదేవన్ యిప్పటికి 232 చిత్రాలకు సారధ్యం వహించారు.

హిందీనటి అచలాసచ్‌దేవ్ తన వృత్తికి స్వస్తి చెప్పబోతుందట.

ప్రముఖ గాయని లతా మంగేష్కర్, యికపై కిశోర్ కుమార్‌తో డ్యూయెట్లు పాడదట.

తన భార్య సయిరా బాను ఆడపిల్లను కనాలి అని దిలీప్‌కుమార్ దేముడ్ని ప్రార్థిస్తున్నాడట.

ఏ. వి. ఎం. నిర్మిస్తున్న హిందీ చిత్రంలో జితేంద్రకు చెల్లెలిగా- రోజారమణినటిస్తుంది

రామవిజేతా సోదరులు 'లైలా—మజ్ను' చిత్రాన్ని భారీ ఎత్తున నిర్మిస్తారట.

కొత్త నటుడు సత్యనారాయణ దీక్షిత్ యికపై శరత్‌బాబుగా చెలామణి అవుతాడట

అన్న సముచిత నిర్ణయాన్ని తీసుకున్న హీరో కృష్ణకు ఆంధ్రలో అభిమానుల సంఖ్య విపరీతంగా పెరిగింది. 'పండంటి కాపురం' సినిమాను చూసిన తర్వాత యికపై సెంటిమెంటల్ పాత్రలనే, పోషించవలసినదిగా అభిమాన ప్రేక్షకులు కృష్ణకు రోజుకి వంద ఉత్తరాలయినా వ్రాస్తున్నారు. తను ప్రేమించి, ఆదరించే ప్రేక్షకుల మాటకు విలువ నిచ్చే వ్యక్తి కృష్ణ.

త్వరలో విడుదల కాబోయే కృష్ణ చిత్రాలన్నీ మంచి కథా బలం గలిగిన చిత్రాలు గావడంచేత, వాటిలో కృష్ణ కృషి సలిపి చక్కగా నటించడం చేత, కృష్ణ భవిష్యత్తు బంగారం అవుతుంది.

జీవితంలోని, అభిలాష పూర్తైంది...



క్లిక్ చేసి కలకాలం ఉంచగలరు

నమ్మకంగా పనిచేసే క్లిక్ III ఎప్పుడూ దగ్గర ఉంచండి. జీవితంలో అమూల్యమై, అంతరించి పోయే మధుర క్షణాలను కలకాలం, మీరు గుర్తుంచుకునేటట్లు సరిగ్గా వాటిని నిలుపుకోండి.


అగ్ఫా క్లిక్ 'గురిపెట్టి నొక్కు' కెమెరా, ఆచరణ యోగ్యం, యదార్థత, వాడకం తేలిక మరియు పొదుపుగా పనిచేయుటకు తగినది.

- 12 పెద్ద (6 x 6 సెం.మీ.) ఫొటోలు ప్రతి 120 ఫిల్ము రోల్ పైనా వస్తాయి.
- ఒక ప్రత్యేకమైన ఎవర్-రడీ లెదర్ పెట్టె, పోర్ట్రెయిట్ లెన్స్, మరియు ఫ్లాష్‌గన్ అదనపు ధరలో లభిస్తాయి.

సుస్పష్టమైన ప్రింట్లు మరియు ఎన్‌లార్జిమెంటుల కోసం అగ్ఫా-గెవార్ట్ ఫొటో పేపరునే కావాలని అడగండి.

అగ్ఫా-గెవార్ట్ అధీకృత విక్రయదారులు అందరివద్ద దొరుకుతాయి.

అగ్ఫా-గెవార్ట్, ఎ.జి., లివెర్కుసెన్ వారి సహకారంతో,
ది న్యూ ఇండియా ఇండస్ట్రీస్ లి., చే తయారుచేయబడినది.



SIMOES-AG-10TEL

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
అగ్ఫా-గెవార్ట్ ఇండియా లిమిటెడ్
బొంబాయి • క్రొత్త ఢిల్లీ • కలకత్తా • మద్రాసు

® ఫొటోగ్రాఫిక్ వస్తువుల ఉత్పత్తిదారులైన
అగ్ఫా-గెవార్ట్, అంట్‌వెర్ప్/లివెర్కుసెన్ యొక్క రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్.

అగ్ఫా క్లిక్—భారతదేశపు
అత్యంత జనాదరణగల కెమెరా

సినిమా

నయంతో వశం చేసుకున్న బడిపంతులు

అదొక చిన్న గ్రామం. ఆ గ్రామంలో ఒక ప్రాథమిక పాఠశాల వుంది. ఆ పాఠశాలకు రాఘవరావు ప్రధానోపాధ్యాయుడు. ఒకరోజు రాఘవరావు తన కలాన్ని తన గదిలోని బల్లపై వుంచి, క్లాసు రూముకు వెళ్ళడం జరిగింది. తన క్లాసు విద్యార్థి రామును పిలచి కలం తీసుకురా అని పంపారు. ఆ తుంటరి పెన్నును తస్కరించి, కలం అక్కడ లేదు అని బుకాయించాడు.

బడిపంతులు మనస్సు చివుక్కుమంది. కలం పోయినందుకా? కాదు. పసితనంలోనే దొంగిలించి, బొంకుతున్న తన విద్యార్థి ప్రవర్తనను చూచి.

'తెలియక చేశాను. ఇకపై యిలాంటి పనులు చెయ్యను' అని చెప్పు రామూ అని నయాన అడిగి చూశాడు. పాపం, రామూ భయంతో వణికిపోయాడు కాంతయ్య మాష్టారు తెచ్చిన బెత్తం చూస్తూ. రాఘవరావు, రామును కొట్టకుండా, అతడి చేత క్షమాపణ చెప్పించాడు. ఆరోజు రాము జీవితంలో కొత్త వెలుగును యేర్పరచింది. ఈ సన్నివేశం త్రివేణీ వారి 'బడిపంతులు' లో కనిపిస్తుంది.

బాధ్యత గల వుపాధ్యాయునిగా ఎన్టీరామారావు అద్భుతంగా నటించారు. రాముగా ఆదినారాయణ, కాంతయ్యగా రావికొండలరావు నటించారు.

బడిపంతులు చిత్రానికి డి. వి. నరసరాజు మాటలను, మహదేవన్ సంగీతాన్ని, కె. ఎస్. ప్రసాద్ ఛాయను నిర్వహించారు. పి. పేర్రాజు నిర్మించిన యీ చిత్రానికి పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు. పూర్ణా విడుదల.

అమ్మకోసం అలమటించిన అర్భకుడు

విధి చాలా విచిత్రమైనది. గాకపోతే, పదేండ్ల పసికందుకు కష్టాయ వస్తుందా? అతడు పయనించిన విమానం కూలుతుందా? ఎడారిలో నీరు, తిండి లేక ఏకాకి అవుతాడా?

ఆ కుర్రవాడికి తన్ను కన్న తల్లి, తండ్రులను చూడాలనిపించింది. తల్లి ఒడిలో నిద్రపోవాలని, తండ్రితో ముచ్చట్లు ఆడాలనిపించింది. కానీ, ఎడారిలో వున్న కుర్రవానికి, అది సాధ్యమా? అందుకే




'బాల భారతంలో' బేబి శ్రీదేవి.

'బాల భారతంలో' బేబి శ్రీదేవి.

అమ్మా చూడాలి
నిన్నూ, నాన్నను చూడాలి
నాన్నకు ముద్దు యివ్వాలి—నీ
ఒడిలో నిద్దుర పోవాలి.

ఈ పాటను ఆచార్య ఆత్రేయ వ్రాయగా, సత్యం సంగీత సారథ్యంలో సుశీల పాడింది. శ్రీ లక్ష్మీ ప్రొడక్షన్స్ 'పాపం పసివాడు' చిత్రంలో యీపాట, తదనుగుణ్యమైన సన్నివేశం కనిపిస్తుంది. పూర్తి రంగుల్లో భారీఎత్తున నిర్మింపబడిన యీచిత్రానికి . వి. రామచంద్రరావు దర్శకుడు. ఏ. పూర్ణ, చంద్రరావుకు ఘనవిజయాన్ని చేకూర్చగల కథాంశంగొన్న 'పాపం పసివాడు' చిత్రం సెప్టెంబరు చివరి వారంలో లక్ష్మి ఫిలింస్ ద్వారా విడుదలవుతుంది.



'పాపం పసివాడు'లో మాస్టర్ రాము.

నవభారత్‌లో శోభన్

రైతు కుటుంబం లాంటి విజయవంతమైన చిత్రాన్ని నిర్మించిన పి. వి. సుబ్బారావు, పి. ఎస్. ప్రకాశరావులు (నవభారత్ మూవీస్) నిర్మించబోయే రెండవ చిత్రంలో శోభన్‌బాబు కథానాయక పాత్రను పోషిస్తారు. రైతుకుటుంబం ఫేం తాతినేని రామారావు దర్శకుడు. నిర్వహణ : ఏ. పూర్ణచంద్రరావు, లక్ష్మీ విడుదల.

—శ్రీనివాస్


శ్రీరామ్ ఫిలింస్
నిజం నిరూపిస్తా
ఛాయాగ్రహణం-నిర్మాత-దర్శకత్వం
జానకిరామ్
ఈస్ట్‌మన్ కలర్
సంగీతం సత్యం
లక్ష్మీ ఫిలింస్ రిలీజ్

వారఫలం

15-9-1972 శుక్రవారం మొదలు

21-9-1972 గురువారం వరకు

మేషం : ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

వృషభం : చేజిక్కిన అవకాశాలు జారిపోవచ్చును. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో చికాకులు కలుగుతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిధునం : మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది. పాటివారిలో గౌరవం లభిస్తుంది. వారంమధ్యలో వ్యతిరేక పరిస్థితి యేర్పడుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

కర్కాటకం: వృత్తిలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. పాటివారితో మాటపట్టింపులు తగవు. ప్రయాణాలు వాయిదా పడతాయి. వారంమధ్యలో భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

సింహం : వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారంమధ్యలో అనవసరమైన సందేహాలు కలుగుతాయి. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు—పుణ్యకార్యాలు చేస్తారు. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

కన్య: అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. వారంమధ్యలో వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

స్త్రీలకు—బంధుమిత్రులను కల్సుకొంటారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

తుల : వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. సంతోషకరమైన వార్తలను వింటారు. వారంమధ్యలో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. పాటివారిలో గౌరవం లభిస్తుంది.

వృశ్చికం మీ శ్రమకు తగినఫలితం లభిస్తుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ప్రయాణాలోచనలు చెస్తారు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనుకూల వార్తలను వింటారు.

ధనుస్సు: వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. పాటివారిలో గౌరవం లభిస్తుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయి. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి రాగలదు. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మకరం మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. వృత్తిలో శ్రమ కలుగుతుంది. వ్యతిరేకమైన వార్తలను వింటారు. వారంమధ్యలో అనుకూలమైన మార్పులు వస్తాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు— అధికవ్యయం జరుగుతుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

కుంభం : మీ ఆలోచనలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. వారంమధ్యలో మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. వ్యాపారంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు.


స్త్రీలకు— సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

మీనం : అన్ని వ్యవహారాల్లోను గౌరవం లభిస్తుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడుతాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

స్త్రీలకు—బంధువులకు సహాయం చేస్తారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

—మహేష్

మీ తలనొప్పి అంతా



ఒకే ఒక సారిడన్‌తో

ట్రేడ్ మార్కు రోష్

మటుమాయమై పోతుంది

మీకు ఏ కారణము వల్ల తల నొప్పి వచ్చినా సారిడన్ దగ్గర వుంచుకోండి. మీకు తల నొప్పి, ఒళ్ళు నొప్పి, పళ్ళ నొప్పితో బాటు వుండే భారమును లేక ఆసౌఖ్యము కలిగిన రోజులలో వుండే బాధను పోగొట్టి, హాయి నవోత్సాహములను కలిగించుటకు సారిడన్ ప్రత్యేకంగా సూత్రీకరింపబడినది. అదే సారిడన్ ప్రత్యేకత-అది మిమ్ము చురుకుగా, ఉత్సాహముతో వుంచును.



ఒకే ఒక సారిడన్ చాలును
రోష్ తయారీ

సారిడన్ ఉపశమనమును, నవోత్సాహమును, హాయిని కలిగించును

RP.3836

ఆకాశదీపాలు

పాలకోడేటి సత్యనారాయణరావు

జరిగిన కథ

కాలేజీ ఎలక్షనులో పోటీచేస్తుంది శారద. మోహనరావును ప్రేమిస్తుంది. తను వ్రాసిన కథ చదవమని శారదకు ఇస్తుంది తల్లి. రామచంద్రయ్య కూతురు ఇందిర రిక్కారు [illegible]గారబ్బాయి రాంబాబును ప్రేమిస్తుంది. ఇందిరతో స్నేహం తగ్గించుకోమని రాంబాబు తండ్రి చెప్తాడు. కాని, అప్పటికే వాళ్ళిద్దరూ ఒకటయ్యారన్న సంగతి ఆయనకు తెలియదు. ఇందిర ఆ సంగతి సుందరికి తెలియచెయ్యాలని అనుకుంటుంది.

5

సాయంత్రం అయిదు దాటింది. ఇందిర నీటుగా ముస్తాబయి సుందరి రాక కోసం ఎదురుచూడటం ప్రారంభించింది. మనిషి పైకెంత నిబ్బరంగ కనిపిస్తోందో, మానసికంగా అంత బెంగగా ఉంది. ఆ క్షణంలో ఇందిర.

నిజమే—

ఇలాటి విషయాన్ని ఎంతటి స్నేహితురాలికైనా ఎలా చెప్పుకోవాలో అర్థం గాలేదు ఇందిరకు. ఏమని చెప్పాలి? చెప్పకుండా ఉంటే బాగుంటుంది!

కాని—

చెప్పకపోతే...?

చెప్పకపోతే అనే ప్రశ్నే లేదు. చెప్పక పోతే ఎలా? అన్న ప్రశ్నకు ఇక తావు లేదు. చెప్పాలి, అంతే!

సుందరి ఈ విషయం పదిమందితో చెప్పేస్తే?

సుందరి అలాటిది కాదు. ఇతరుల అంతరంగిక విషయాన్ని పదిమందికి చెప్పుకుని సంతృప్తి పడేటంతటి అల్ప మనస్కురాలు కాదు సుందరి.

ఒకవేళ అలాటిదే అయితే...కాని, జరగవలసింది ఎలాగైనా జరిగి తీరుతుంది.

దొడ్లో అమ్మ చెట్లకు నీళ్ళు పడుతోంది. ఇందిర మౌనంగ వెళ్ళి సుమతి పక్కన నిలబడింది. సుమతి ఒకసారి తలెత్తి ఇందిరకేసి చూసింది. మళ్ళీ తలదించుకుంది.

అమ్మ ఏదైనా అడిగితే బాగుండునను కొంది ఇందిర.

ఇందిర ఏదైనా చెబుతుందనుకుంది సుమతి.

ఎవరూ ఏమీ మాట్లాడలేదు. కాని కాసేపు అటూ ఇటూ తిరిగి, ఇందిర మళ్ళీ వసారాలోకి వచ్చింది సుందరి వస్తుందేమోనన్న ఆశతో.

'ఇందిరా—'

సుమతి పిలుపు విని మళ్ళీ దొడ్లోకి వెళ్ళింది ఇందిర.

'ఎక్కడికి ప్రయాణం?'

ప్రశ్న అడగటం మామూలుగనే ఉన్నా, ప్రశ్నలోని భావం ఇందిర గ్రహించింది.

'గుడికి...'

క్షణం ఆగి అంది సుమతి—'రాంబాబు లేదు, తెలుసా?'

ఇందిర గతుక్కుమంది. 'సుందరి వస్తానంది.'

సుమతి ఏం మాట్లాడలేదు ఇంక.

ఇందిర ఇంక అక్కడ నిలబడకూడదనే ఉద్దేశ్యంతోనే వీధిలోకి వచ్చేసింది. దూరాన్నుండి వస్తున్న సుందరిని చూసి మనసు ఎంతో తేలికయింది ఇందిరకు.

సుందరి గేటుదగ్గరకు రాగానే [illegible]యంగ వెళ్ళింది ఇందిర. ఇద్దరూ కలిసి ఇంట్లోకి వచ్చి, సుమతికి చెప్పి బయలుదేరారు గుడికి.

మౌనంగ నడుస్తున్న వీళ్ళకు దారిలోనే వెంకటేశ్వర్లు ఎదురయ్యాడు. ఇద్దరూ అతన్ని చూసి ఆగి, నమస్కరించారు.

వెంకటేశ్వర్లును నిన్న చూసింది, ఈవేళ చూస్తోంది.

కాని...

కాని నిన్నటి వెంకటేశ్వర్లుకు, ఈ వెంకటేశ్వర్లుకు ఎంత తేడా?

పుత్రవాత్సల్యం అనేది ఎంత బలమైన వస్తువా?

'చూశావా ఇందిరా, రాంబాబు ఏం చేశాడో?—'

ఇందిర కేమనాలో తెలీదు.

'ఆ, ఇప్పుడేం జరిగిందని మీరంత బెంగపడడం?' అంది సుందరి—

ఇందిర ఆశ్చర్యపోయింది సుందరి

మాటలేకు, ఇంతకన్నా ఏం జరగాలి ఇంక ?

'సుందరీ, ఇంకా ఏం జరగాలి తల్లీ ?'

'మీరూరుకోండి, రాంబాబు ఈవేళో, రేపో వచ్చి తీరతాడు. నన్ను నమ్మండి—'

'అంతేనమ్మా, ఇంతకాలం వాడిని నమ్మి బతికాను. ఇక మిమ్మల్ని నమ్మి బతకాలి—' వెంకటేశ్వర్లు ఏ ఊహతో ఆ మాట అన్నారో కానీ, ఇందిరకు ఆ మాటలు సూటిగ తగిలాయి.

'ఎక్కడికో వెడుతున్నట్లున్నారు ?'

'మరేనండి, గుడికి—'

'మంచిదమ్మా, వెళ్లిరండి—' వెంకటేశ్వర్లు కదిలాడు.

ఇందిర, సుందరి ఇద్దరూ మౌనంగనే గుడికి చేరారు. దేవికి నమస్కరించి వచ్చి, నాపరాళ్ళమీద కూర్చున్నారు.

ఇందిర అడిగింది ఉన్నట్టుండి సుందరిని 'ఏమీ చెప్పావుకావేం నాకోసంగతి?'

'ఏ సంగతి?'

'అదే, మీ శ్రీవారి గురించి—'

'అపుడే శ్రీవారనకు—కొన్నాళ్ళాగాలి—' అంది సుందరి నవ్వుతూ.

'పోనీ ఎవరో ఒకరు—చెప్పు, ఏం చేస్తారు? ఎలా ఉంటారు? ఎంత కట్నం?'

సుందరి క్షణం ఆగి అంది—'పేరు చంద్రమౌళి. టీచరు—మనిషి బాగనే ఉన్నట్లున్నారు మరి!'

'అంటే?—'

'అంటేనా—నేను సరిగ చూడలేదని అర్థం!—'

'అదేం? అంతా ఆ తర్వాతే చూసుకో వచ్చనా?'

'అలాక్కాదే! సిగ్గు పడాలంటారుగా మరి. ఇరకేం చేయను?' సుందరి నవ్వుతూ అంది.

'ఛ. ఇదేం బాగలేదే—రేపొకవేళ ఇంకో వ్యక్తిని కూర్చోబెడితే పీటలమీద?'

సుందరి పకాలున నవ్వింది: 'రావాల్సిన సందేహమే వచ్చింది నీకు, రేపొకవేళ పీటలమీద వీరిని కూర్చోబెట్టక ఇంకొకర్ని కూచోబెట్టినా నేను రెడీయే—అయినా అలాటివన్నీ నీకు! మనసులో ఒకరి బొమ్మ ఉంటే ఇంకొకరు రావటం కష్టమేమో గానీ, ఎవరూ లేకపోతే, ఎంత హాయి?... అయినా మనిషి అందాన్ని కొరుక్కుతింటాముటే?—'

'ఏమో బాబు, నువ్వు కొరుక్కునే తింటావో, మరేం చేస్తావో నాకేం తెలుసు?' అంది ఇందిర నవ్వుతూ.

'ఇంతకీ నువ్వేమి చేశావో చెబుదూ?—'



ఆకాశ దీపాలు

'నేనేం చేయలేదు—' అంది ఇందిర నవ్వుతూ.

'పోనీ, రాంబాబే ఏం చేశాడు నిన్ను?—'

'ఛీ- పాడుపిల్లా...' అంది ఇందిర మనస్ఫూర్తిగా నవ్వుతూ.

సుందరి శ్రుతికలిపింది ఆ నవ్వులో.

ఇందిర కిదే సమయమనిపించింది చెప్పటానికి.

మనసులు ఉల్లాసంగ ఉన్నాయి. కావాల్సింది ఏముంది ఇంతకన్నా—

మెల్లిగ ఇందిర సుందరిని పిలిచింది 'సుందరీ...'

'ఊ...' తలెత్తి చూసింది సుందరి.

'ఏదో చెప్తానని తీసుకొచ్చావు గదే?—'

'ఊ—' అని ఆగింది ఇందిర. 'ముందు నాకోమాట ఇవ్వాలే—'

'ఒకటేం వెయ్యి తీసుకో—చాలా?' అంది సుందరి నవ్వుతూ.

'అంత లైట్‌గ తీసుకోకు—చాల సీరియస్ విషయం—నువ్వంటే నాకు రెండో ప్రాణం కాబట్టి...'

'రాంబాబు మొదటి ప్రాణమా?—'

'ఇదిగో...మళ్లీ—'

'ఇంకేవీ అనను—చెప్పు మరి' అంది సుందరి ఇందిరతో.

'నువ్వంటే నాకెంతో ఇష్టం, నమ్మకం ఉంది గాబట్టి చెబుతున్నానే... రాంబాబు అంటే నీ ఊహ ఏమిటే?'

'ఏ విధంగ?'


'అంటే, ... అసలు ఏ విధంగనైనా సరే...'

'మొదట మంచివాడు. ఆ తర్వాత వుత్ ఫూల్—'

'అంటే?—' ఇందిర ఆశ్చర్యంగ అడిగింది.

'అంటేనా!—మనిషి స్వతహాగ మంచివాడే కానీ ఆవేశంలో తనేంచేస్తున్నదీ తనకే తెలీదు, ఆవేశం తనచేత ఎంతటి పాడుపని వేయిస్తోందో కూడ గ్రహించలేడు—ఇదే' అని ఆగింది సుందరి. 'ఇంతకీ ఎందుకే ఈ జనాభా సేకరణ? నీ కటువా ఒకభిప్రాయం లేదా ఏం ఖర్మ?'

ఇందిర నవ్వింది—'అది కాదులేవే. నేను చెప్పబోయేది, ఇపుడు నువ్వు చెప్పిన నీ అభిప్రాయం మీద ఆధారపడి ఉంటుంది.'


విశ్రాంతి పొందండి!
చార్మినార్ త్రాగండి.
అచ్చమైన మేలిరకం పొగాకుల
పరిమళము కమ్మదనం అనుభవించండి.
చార్మినార్ సిగరెట్టు రుచియే ఇండియాలో
అది విశేషంగా అమ్ముటకు కారణం.
CHARMINAR
SPECIAL
THE VAZIR SULTAN
TOBACCO CO. LTD.
HYDERABAD
వజీర్ సుల్తాన్ తయారీ
42
పైసలకు
10
CMVS-69- TEL

'ఇంతకీ ...'

'అదేనే, రాంబాబు నేను పెళ్లి చేసుకోవాలనుకున్నాం...'

'అది నాకు తెలుసు—'

'కానీ ఇపుడు రాంబాబు లేడుగా మరి?'

'అంటే — పూర్తిగ పారిపోయాడనే నీ ఊహ?'

'లేకపోతే...'

'నాలుగురోజులాగి చూడు; అతనే తిరిగి వస్తాడు, నామాట నమ్మ—'

'నీమాట నమ్మక కాదే కానీ...'

'కానీ లేదు; అర్ధానా లేదు...'

'అదికాదు సుందరీ, ఒకవేళ రాక పోతే...?'

'ఒకవేళ రాకపోతే, ఈ రాంబాబు కాక పోతే మరో వెంకటస్వామి— అంతే—!'

ఇందిర అదిరిపడింది—

'ఈ రాంబాబు కాకపోతే మరో వెంకట స్వామి—'

ఎంత తేలికగ అనేసింది?

'అలా విలువపడదుగదే—'

'ఏం సంగతి? అతను రాకపోతే అతని కోసం అలాగే ఉండిపోతావా ఏం?' సుందరి సూటిగ ప్రశ్నించింది.

ఇందిర ఏం జవాబివ్వలేదు.

క్షణం ఆగి అంది సుందరి— 'చీకటి పడింది, పోదాం పద ఇంటికి!'

ఇందిర మళ్లీ ఏం మాట్లాడలేదు.

ఈసారి సుందరి లేచి నిలబడింది — ఇందిర చెయ్యిపట్టుకుని లేవనెత్తింది ఇందిరను. అయినా ఇందిర లేవలేదు.

సుందరి మళ్లీ కూర్చుంది.

కొంతసేపు తీవ్రంగ ఆలోచించి అడిగింది సుందరి— 'ఇందిరా, ఒకటడుగుతా, నిజం చెబుతావా?'

ఇందిర సుందరికేసి చూసి ఊర్కొంది.

'ఏమన్నా జరిగిందా? నిజం చెప్పు.'

ఇందిర అవునన్నట్లు తల ఊపింది.

సుందరి నిర్ఘాంత పోయింది. తేరుకుంటూ అడిగింది— 'ఎప్పుడు?'

ఇందిర క్షణం ఆగి అంది— 'నిన్ననే...'

అలాటి క్షణంలో కూడ సుందరి అంది— 'కంగ్రాచ్యులేషన్స్— అయినా బలాత్కారమా?'

'కాదు' అంది ఇందిర ఈసారి నోరు విప్పి.

'మీ కంత ధైర్యం ఎక్కడిదే?'

ఇందిర పేలవంగ నవ్వింది ఏం చెప్పాలో తెలీక—

'అయితే ఇపుడేం చేద్దామని నీ ఊహ?' సుందరి సూటిగ ప్రశ్నించింది.

'అది అడుగుదామనేగా నిన్న రమ్మన్నది—' అంది ఇందిర మెల్లిగ. క్షణం ఆగి అంది ఈసారి సుందరి—'ఇదేమి బాగలేదే!—'

'అవును—నాకూ తెలుసు—' అంది ఇందిర.

'తెలిసి చేయడమేం ఖర్మ?'

'ఒకటి చెబుతా వింటావా?'

'చెప్పు—'

'కాం కాలం వస్తే కళ్ళు కనపడవు— అంతే!'

'ఇందిరా — కానికాలమనె అను కుంటున్నావా?'

'అలాగే అనుకోవాల్సి వస్తోంది మరి— లేకపోతే ... నిన్నటిదాక అలాగే ఉండట మేమిటి, నిన్న ఇలా జరగటం ఏమిటి? ఈవేళ కిలా అవటం ఏమిటి?—'

సుందరి ఏమీ మాట్లాడలేదు.

'ఏం చేయమంటావే?'

'ఏం చేస్తావు మరి?—చెప్పు—'

'అది తెలీకేగా...'

చాలసేపు ఇద్దరూ మౌనంగ ఉన్నారు. ఏదో ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చిన దానిలా అంది సుందరి: 'ఇందిరా—నన్నడిగితే ఒకటే సలహా ఇస్తాను—ఏమీ జరగనట్లు కాలం గడుపు. అదృష్ట వశాత్తూ ఏమీ జరగకపోతే ప్రశ్నే లేదు. లేకపోతే...లేకపోతే అపుడు ఆలోచిద్దాం.' అంది సుందరి.

'ఎందుకో భయంగ ఉందే సుందరి—'

'ఎందుకే భయం?'

'ఏదో అవుతుందేమోనని—'

సుందరి నవ్వింది పకాలున— 'ఏదైనా అంటూ అయితే, అదే అవుతుంది గనీ ఇంకోటి కాదు. అయినా, మనసులో అవుతుందేమోననుకుంటే, అయినా అవ్వచ్చు— సైకలాజికల్ ఎఫెక్ట్ ఏడుస్తుందిగా—'

'నువ్వెంత తేలికగ అంటే నేనేమనను?'

'ఏమీ అనక నోరుమూసుకు పద—' అంది సుందరి లేస్తూ.

ఇందిర లేచింది.

ఇద్దరూ ఇంటిదారి పట్టారు.

* * *

ఒక నెలరోజులు గడిచాయి.

సుందరికి పెళ్లి నిశ్చయమయింది, చంద్రమౌళితోనే — ఇంకో నెలరోజులలో పెళ్లి చేసేయాలనే ఊహతో ముహూర్త నిర్ణయం కూడ జరిగిపోయింది. ఈ విషయం తెలిసిన తర్వాత ఇందిర మరీ డీలా అయిపోయింది. మనసులో ఉన్న కాస్త ధైర్యానికి ప్రాణంపోస్తున్న వ్యక్తి సుందరి. ఆ సుందరికే పెళ్లి అయిపోగానే, చంద్రమౌళితో వెళ్లిపోతుంది—వెళ్లకుండా ఉంటే బాగుండను. తన ఊహకు తనకే నవ్వొచ్చింది ఇందిరకు— పెళ్ళికాకుండానే తనూ, రాంబాబు ఏకమైపోగా లేనిది, పెళ్ళయిన తర్వాతకూడ సుందరి చంద్రమౌళితో వెళ్లిపోకూడదనుకునే తన ఊహ తనకే నవ్వు తెప్పిస్తోంది. మనిషిలోని స్వార్థం ఎంతకైనా తెగిస్తుంది, ఎంతైనా ఆలోచింప చేస్తుంది!

అయినా ఆ మాటను మనసులోనే ఉంచుకోక సుందరితో అంది ఇందిర — నవ్వింది, 'మంచి ఊహే' అంది మళ్లీ.

'అయినా ఆయనేమంటారో బాబూ!' ఇది సుందరిలోని స్త్రీ పలికిన పలుకులు. 'ఆయన' మాటకు విలువనివ్వాలి అనేది సుందరి భావం కానీ ఇందిర అదోలా అర్థం చేసుకుని అంది నవ్వుతూ — 'ఆయనేమి అనకపోతే..'

'ఏమీ అనకుండా ఎలా ఉంటారే?—



ఇది ఒక్కటే
100% TERENE
అల్లిక చొక్కా గుడ్డ-
space king! by Cottex®
గాలి ఆడే నేత. 100%
'టెరీన్' అల్లికకు తోడు క్రొత్త
డిజైనులు మరియు ముచ్చటవేసే
రంగులలో దర్జాయైనవి...
'స్పేస్ కింగ్' అల్లిక చొక్కా
గుడ్డలు, సొగసైన దుస్తులు
వేసుకొనే నరసులైన వారికి తగినవి.
కోటెక్స్ ప్రైవేట్ లిమిటెడ్
(యూనివర్సల్ టెక్స్‌టైల్స్ వారి
ఒక విభాగము)
3 వల్ రేంజ్, ఎల్.బి.ఎస్. మార్గ్
ఘాట్ కోపర్, బొంబాయి-86.
వ్యాపార వివరములకు వ్రాయండి.
ఎస్. ఎన్. మాండెల్యా
203, కల్బాదేవి రోడ్, బొంబాయి-2
డిస్ట్రిబ్యూటర్లు: చెల్లారామ్స్, 3/4, గోడౌన్ స్ట్రీట్, మద్రాసు • రాజా మార్కెట్ చిక్‌పేట్, బెంగుళూరు • ఆబిడ్ రోడ్, హైదరాబాదు.
తుల్సీదాస్ వి. పటేల్, నవి గల్లీ, స్వదేశీ మార్కెట్, కల్బాదేవి రోడ్, బొంబాయి-2. లాల్ ట్రేడర్స్, 23, కకడ్ మార్కెట్, కల్బాదేవి రోడ్, బొంబాయి-2. ద్వారకాదాస్ రామేశ్వర్ గోయెంకా, 259, కల్బాదేవి రోడ్, బొంబాయి-2.

అంది సుందరి చిలిపిగా.

'అవును. ఏదో అనడానికేగా పెళ్ళి చేసుకునేది!'

ఇద్దరూ నవ్వుకున్నారు.

పెళ్ళి ఖచ్చితంగా ఇరవై రోజులుంది. వెంకటపంతులుగారింట్లో ఒకటే హడావిడి.

సుందరీ, ఇందిరలు ఇద్దరూ ఇక ఈ జన్మలో మళ్ళీ కలుసుకోమనే విధంగ మాట్లాడుకుంటున్నారు రాత్రింబగళ్ళు.

ఖచ్చితంగ ఇలాటి సమయంలో వచ్చింది రాంబాబు ప్రసక్తి.

'ఇక రాడనే నా ఊహ' అంది సుందరి.

'రాక ఏమయిపోతాడు?' రాడనే మనసులోనూ ఉన్నా పైకి అనడానికి జంకింది ఇందిర. మనసును మభ్య పెట్టుకుంటూ అంది.

'వస్తే సంతోషమే ఒకవేళ రాకపోతే...'

నిజమే! ఒకవేళ రాకపోతే?

'ఇందిరా. ఒక పనిచేస్తావ్ నాకోసం?'

'ఏమిటది?'

'నన్నడిగితే పెళ్ళి చేసుకో—అన్ని సమస్యలూ విడిపోతాయి—'

'నువ్వుత్త ఫూల్‌వి—అంతే!'

'ఎందుకే అలా అంటున్నావ్?'

'పెళ్ళయాకే సమస్యలు పుట్టేది తెలుసా?—'

'అదేం?—'

'నీకుతెలీదు, అందుకే అన్నాను నువ్వుత్త ఫూల్‌వి అని!' ఇందిర నవ్వుతూ అంది.

ఆ నవ్వు వెనక—ఈనాటి కొండల వెనుక దాగి ఉన్నంత—విషాదం దాగి ఉంది.

'అదికాదు ఇందిరా, రేపు నా పెళ్ళికి మా అన్నయ్య వస్తాడుగా—

'ఎవరూ?'

'కృష్ణుడన్నయ్య, తెలుసుగా నీకు? వాడికి అంతా చెప్పేద్దాం. నీ ఊహ ప్రకారం వాడు నిన్ను చేసుకోవడానికి అభ్యంతర పెట్టడు!'

ఇందిర క్షణం ఆగి అంది: 'అంటే, ఇక రాంబాబు సంగతి...'

'శుభ్రంగ మర్చిపోవడమే!—' అంది సుందరి బహు తేలికగ.

'నేను మర్చిపోవచ్చుగాని ... సుందరీ, నిజం చెప్పనీ నీతో—నా అయామ్‌సారీ యింగ్—'

సుందరి ఒక్కసారి నిర్ఘాంత పోయింది.

ఏ మనాలో తోడంలేదు—.

ఇలా ఎలా జరుగుతోంది?

ఇందిర ఇంత చేయగలదని... అయినా ఇదంతా ఇందిర చేతిలో లేదు, విధి ... అంతే! అలా అనుకుని తృప్తిపడాలి—తప్పదు.

క్షణం ఆగి అంది సుందరి—'నన్నడిగితే ఒక పనిచేస్తా, చెయ్—'

'ఏమిటది ?'

'కృష్ణుడన్నయ్య వస్తాడుగా, వాడికి నువ్వంటే ఇష్టమన్నది నీకు తెలుసుగా?'

ఇందిరకు గుర్తొచ్చింది — నిజమే !

ఆంధ్రసచిత్రవారపత్రిక

1972 దీపావళి కథల పోటీ!

రు. 3.000 బహుమతులు

ఇంకా రు. 2,250 ప్రత్యేక బహుమతులు

గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఆంధ్రసచిత్ర వారపత్రిక దీపావళి కథలపోటీని నిర్వహిస్తున్నదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. పోటీకి వచ్చిన కథలలో ఆరింటిని ఉత్తమ కథలుగా ఎన్నుకుంటాము. ఈ కథలలో ఒక్కొక్కదానికి రు. 500 ల చొప్పున బహుమతి యిస్తాము. ఈ బహుమతుల పంపిణీ బాలట్ నిర్వహణకి ముందే జరుగుతుంది. ఉత్తమంగా ఎన్నికైన ఆరుకథలని దీపావళి ప్రత్యేకసంచికలో ప్రచురించడానికి ప్రయత్నిస్తాము.

పాఠకుల నిర్ణయం: బాలట్ పోటీ

దీపావళి ప్రత్యేక సంచికలో అచ్చు అయిన 6 కథలలో ఏవి ఉత్తమమైనవో పాఠకులు నిర్ణయించడానికి ఒక బాలట్‌ని ఏర్పాటు చేస్తాము. పాఠకులకి ఈ బాలట్ ఆసక్తికరంగా ఉండటానికి బాలట్— పోటీని కూడా ఒకదానిని నెలకొల్పుతాము. ఈ పోటీ వివరాలు బాలట్ ప్రకటనతోపాటు దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురిస్తాము! పాఠకులచే నిర్ణయింపబడిన వరుసలో మొదటిదిగా ఎన్నికైన కథకి రు. 500, రెండవదిగా ఎన్నికైన కథకి రు. 450, మూడవదిగా ఎన్నికైన కథకి రు. 400, నాలుగవదిగా ఎన్నికైన కథకి రు. 350, అయిదవదిగా ఎన్నికైన కథకి రు. 300, చివరి కథకి రు. 250 ప్రత్యేక బహుమతులుగా యిస్తాము. రచయితలందరూ సహకరించి ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా దీపావళి కథలపోటీని జయప్రదం చెయ్యగలరని ఆశిస్తున్నాము.

నిబంధనలు

1 కథలు ఇంతకుముందు ప్రచురణ కాని స్వంత రచనలై ఉండాలి. ప్రతి కథతోనూ రచయిత అది తన స్వంత రచనేనని, దేనికీ అన్వాదం కానీ, అనుకరణ కానీ కాదని హామీ రాసి పంపాలి. ఈ హామీలు వేరే కాగితంపై కాకుండా కథ వ్రాత ప్రతి మీదనే రాసి ఉండాలి.

2. కథలు తెలుగు వారి జీవితానికి సంబంధించి ఉండాలి.

3. వ్రాత ప్రతిమీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా రాయాలి. కాగితానికి ఒక వైపు మాత్రమే సిరాతో రాయాలి. రచయిత పేరు, పూర్తి చిరునామా కూడా వ్రాతప్రతిమీద స్పష్టంగా రాయాలి. రచనలు 12 అరతావు (ఎక్సర్‌సైజ్ నోట్‌బుక్‌కి రెండు రెట్లు) పేజీలకి మించరాదు.

4. కవరుమీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా రాయాలి. పోటీకి రచనలు 'సంపాదకుడు, ఆంధ్ర సచిత్రవారపత్రిక, 7, తంబుచెట్టి స్ట్రీట్ మదరాసు— 1' కి పంపాలి.

5. పోటీ గడువు తేదీ 16—9—1972. ఆ తర్వాత మా కార్యాలయం చేరిన కథలని మామూలుగా ప్రచురణకి పరిశీలిస్తాము.

6. పోటీలో బహుమతి పొందిన 6 కథలని ఆంధ్రసచిత్రవారపత్రిక 'దీపావళి ప్రత్యేక సంచిక' లోనే ప్రచురించడానికి ప్రయత్నిస్తాము.

7. 6 ఉత్తమ కథల ఎన్నికకి సంబంధించిన తుది నిర్ణయం ఆంధ్రసచిత్ర వారపత్రిక సంపాదకునిదే. ఈ విషయమై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపటానికి వీలు ఉండదు.

8. బాలట్‌తోపాటు ఎటువంటి పోటీ నెలకొల్పబడినా ఆ పోటీకి సంబంధించిన తుది నిర్ణయాలన్నీ ఆంధ్రసచిత్రవారపత్రిక సంపాదకుడివే. ఈ విషయమై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపటానికి వీలు ఉండదు.

9 కథల వ్రాత ప్రతులని ఎటువంటి సందర్భంలోనూ తిప్పి పంపటానికి సాధ్యం కాదు. (అందుచేత కథల పోటీలో పాల్గొనేవారు తపాలా బిళ్ళలు అతికించిన స్వంత చిరునామా కల కవర్లు పంపనవసరం లేదు)

10. పోటీకి సంబంధించిన ఏ విషయం గురించి ఉత్తరప్రత్యుత్తరాలు జరుపబడవు. పోటీలో బహుమతి పొందక మామూలుగా ప్రచురణకి స్వీకరించిన కథల రచయితలకి ఆ విషయం ప్రచురించే ముందు తెలుపుతాము.

మిమిక్రీ నుండి సినిమాకి

మిమిక్రీ చేయడంలో గొప్ప పేరు సంపాదించాడు ఒక యువకుడు. అందరిని వారి వారి గొంతుకలతో అనుసరించడమన్నది తేలికైన విద్య కాదు. అందరికి అబ్బేది కాదు. అలాంటి విద్యలో అనుభవాన్ని, ఆంధ్రుల ఆశీర్వచనాన్ని అందుకున్నాడు. మిమిక్రీతో ఆగక సినిమాల్లో వేషం కట్టడానికి సంసిద్ధమయ్యాడు. అతడి పేరు వివేకానంద్.

మూగవాడి పాత్ర

ప్రముఖ దర్శకుడు పి. పుల్లయ్యకు మద్రాస్‌లో షష్టిపూర్తి జరిగిన రోజు, స్టేజీమీద వివేకానంద్ మిమిక్రీ చేసి చూపించాడు. అతగాడిచేత యువ దర్శకుడు తాతినేని రామారావు 'భార్యా బిడ్డలు' చిత్రంలో మూగవాడి పాత్ర వేయించారు. డైలాగు లేకపోయినా జగ్గయ్య తమ్ముడిగా గంభీరంగా నటించాడు.

ఇతడి అసలు పేరు కె. వివేకానంద మూర్తి. కథలు వ్రాయడంలో దిట్ట. ఇతని కథలకి బహుమతులు కూడా వచ్చాయి. మీకు కలం పేరు ఏమైనా వుందా అని అడిగాను. నా పాత కలం పేరు 'రైటర్' అదెక్కడో పోయింది. ఇప్పుడున్న కలంపేరు 'హరో' అన్నాడు వివేకానంద్.

ఫైనల్ ఎం బి బి ఎస్.

మీ రెంతవరకు చదు కొన్నారు? ఇదీ నా ప్రశ్న. నేనింకా చదువుతూనే వున్నాను; యం.బి.బి.యస్. ఫైనల్ ఇయర్. ఇదీ అతగాడి సమాధానం.

మీరు నటిస్తున్న కొత్త చిత్రాలు ఎన్ని? నేను శ్రీధర్ ప్రొడక్షన్స్‌వారి 'జీవితం'లో, శ్రీకాంత్ అండ్ శ్రీకాంత్ వారి కొత్త చిత్రంలో ప్రముఖ పాత్రలు పోషిస్తున్నాను.

దర్శకుని ప్రోత్సాహం

నాచేత ప్రముఖ దర్శకుడు కె యస్. ప్రకాశరావుగారు, వారి అబ్బాయి రఘువేంద్రరావుగారు చక్కగా నటింపచేస్తున్నారు. నాలో ఉత్సాహాన్ని కలిగించి, సంభాషణలను ఎలా చెప్పాలో నేర్పి నన్నొక నటుడిగా తీర్చిదిద్దుతున్నారు. నాలో ఏమాత్రం భయం వహించకుండా నాకు పాఠాలు నూరిపోసి చిత్రంలో నాకు మంచిపేరు వచ్చేవిధంగా ప్రకాశరావుగారు శ్రమ తీసుకొంటున్నారు. వారిమేలు జన్మజన్మలకూ మరువలేను అని చెప్పాడు వివేకానంద్.

విధి వ్రాత?

ప్ర: మీ భవిష్యత్తు ఎలా వుంటుందో చెప్పగలరా?

జ: నా భవిష్యత్తు ప్రేక్షకుల తీర్పుపైనా, న ఓర్పుపైనా, ఆధారపడి వుంటుంది. ప్రజల్లో నా వేషాలకి మంచిపేరు వస్తే, అదంతా ప్రకాశరావుగార్కి చెందుతుంది. నాకేమో ఇక్కడే వుండాలని వుంది మంచిపాత్రలు లభిస్తాయన్న ఆశ వుంది. ప్రేక్షకుల మంచిని పొందగలనన్న నమ్మకం వుంది. ఇన్ని వున్నా విధివ్రాత ఎలా వుందో?

—శ్రీనివాస్



వివేకానందమూర్తి

ఆకాశ దీపాలు

కృష్ణమూర్తికి తనంటే ఇష్టమేనా? కిందటి వేసవికి వచ్చాడు సుందరి వాళ్ల ఇంటికి. తనకు, కృష్ణమూర్తికి ఏకాంతంగా కలుసుకొనే అవకాశం కలిగించమని కృష్ణమూర్తి కోరాక సుందరి ఆ పెద్దపని చేయనే చేసింది. ఆ సమయంలో అడిగాడు కృష్ణమూర్తి— 'నన్ను పెళ్లి చేసుకుంటారా?' అని. క్షణంకూడ ఆలోచించకనే అంది తను— 'క్షమించండి. అది వీలుపడదు' అని. ఎందుకంటే — అప్పటికే తనలో రాంబాబు ఉన్నాడు గనుక! ఇంతకీ ఈ సుందరి ఏమంటోంది?

'...వాడి కిష్టమేగా నువ్వంటే! ఈసారి ఎలాగూ అడుగుతాడు వదినీ — మాట్లాడకుండా ఒప్పేసుకో!— అంతే.'

'సుందరీ—'

'ఇంకేమీ మాట్లాడకు—అన్నీ అక్కడికి సర్దుకుంటాయి. ఏమైనా జరిగితే అప్పుడే చూద్దాం' అంది సుందరి ఇందిరతో.

'సుందరీ — కృష్ణమూర్తి మీ అన్నయ్య— జ్ఞాపకముందా?'

'ఆ, అందుకే అంటున్నాను — పెళ్లి చేసుకుని, నా వదినవి కా—

'అది తప్పుగదే ...'

'నీ ముఖం—తప్పులేదు, తప్పిదమూ కాదు; శుభ్రంగ పెళ్లి చేసుకో—' అంది సుందరి. ఇందిర క్షణం సేపు ఏమీ మాట్లాడక పోయేసరికి 'కృష్ణమూర్తిగారిని ఇందిరగారు కలుసుకునే ఏర్పాట్లు చేయడానికి సుందరి పూనుకుంటుంది— అంతేనా?'

ఇందిర నవ్వి ఊరుకుంది, ఇంకేమీ అనక.

తనలో చెలరేగుతున్న ఈ అలజడిని ఎలా చెప్పాలి సుందరికి? ఎలా చెబితే, అర్థం చేసుకుంటుంది?

తనను ప్రేమిస్తున్నాడు కృష్ణమూర్తి. నిజమే!

అందుకని ...

అందుకని అతన్ని అలా మోసగించటమే?

సుందరి అలా అంటుందేం మరి?

స్నేహితురాలిని ఆదుకోవాలని, అన్నయ్యకు మోసం తలపెట్టడం సబబా?

అయినా తను మాత్రం తక్కువ తిందా?

తన్ను ప్రేమిస్తున్నాడు గనుక అతని కళ్ళు కప్పటం తేలిక అనిగదా, తను ఊరుకొంది సుందరి మాటలకు?


(ఇంకా ఉంది)



తల నొప్పా?

అనాసిన్

నొప్పి నివారణకు మేలైనది. ఎందువలనంటే అది బలీయమైనది మరియు సురక్షితమైనది.



ఒలింపియన్ ఫుట్ బాల్ ఆటగాడు నెవిల్ డిసౌజా అనాసిన్ వాడకందారు. 'నేను ఎల్లప్పుడూ అనాసిన్ దగ్గర ఉంచుకుంటాను', అని అతను అంటాడు.


బలీయమైనది ఎందువలనంటే ప్రపంచమంతటా ఎక్కువ మంది డాక్టర్లు సఫారసు జేసే బాధా నివారక పదార్థాలు అనాసిన్ ఎక్కువగా కలిగియున్నది. అందువలననే అనాసిన్ బాధనుంచి సత్వర నివారణ కలిగిస్తుంది

సురక్షితమైనది..ఎందువలనంటే అనాసిన్ డాక్టరు ఇచ్చే మందుల మిశ్రమం వంటిది. మీరు దానిని సురక్షితంగా పిల్లలకు గూడా ఇవ్వవచ్చును. అన్ని మందుల విషయంలో వలె, మీ పిల్లలకు దీని సరియైన మోతాదు కోసం మీ డాక్టరును సంప్రతించండి.

జలుబు మరియు ఫ్లూ వలన కలుగు నొప్పులకు, తలనొప్పి,
నడుం నొప్పి, కండరాల నొప్పులకు మరియు పంటి నొప్పికి బాగా పనిచేస్తుంది.

అనాసిన్

భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పి నివారిణి



Regd. User of T.M.: Geoffrey Manners & Co. Ltd.

న్యాయానికి నిర్వచనం ఏమిటి?

మన కనువుగా నిర్ణయం జరగడమే కదా న్యాయం?!

వి. ఎస్. ఆర్, గుంటకల్

భగవంతుడిచ్చిన శాపానికి ముక్తి వుంది. మనిషి యిచ్చిన శాపానికి విముక్తి లేదు; ఎందుచేత?

భగవంతుడు ఆల్మైటీకదా? వెనక్కి తీసుకునే చిట్కా తెలుసుకుని శపిస్తాడు. మనిషికి శపించడమే తెలుసు—సాటి మనిషిమీద కక్ష పెంచుకోవడమే తెలుసు. అంచేత.

సంతానం లేనివారిల్లు అడవి అంటారు, వున్నవారిల్లు?

కోతులున్న అడవి అనండి. తప్పేం లేదు!

ఆర్. వి. ఎస్. పి, తెనాలి

స్త్రీయొక్క అభిప్రాయం తెలుసుకొనుటకు ఏదైనా చిట్కా వుందా?

సూటిగా అడగడమే చిట్కా.

నేటి యువతరానికి సంఘం కట్టుబాట్లకు మీరిచ్చే సలహా ఏమిటి?

సలహా ఎందుకు చేవ చచ్చిన యువతరానికి? సంఘం ... చేస్తుంది—అన్నింటికీ తల్లి తండ్ర

ప్రశ్నావళి

...కె. రామలక్ష్మి...

లపై ఆధారపడే యువతని—కనీసం తమ పెళ్ళి విషయంలో కూడా స్వేచ్ఛ ప్రకటించలేక కట్నాలకి, కానుకలకి, యితర సదుపాయాలకి అమ్ముడుపోయే యువకులని?

మీ సమాధానాలు నేటి యువతీ యువకులని రెచ్చకొట్టేవిగా వుంటున్నాయి.

ఉండ నివ్వండి. ఎంత రెచ్చకొట్టినా—లాభం లేదని నిరూపిస్తూనే ఉన్నారు అబ్బాయిలూ—అమ్మాయిలూ.

చిన్న, ఎలమంచిలి

భార్య భర్తనుంచి పొందాలనుకునేదేమిటి?

పొందా అయిన స్నేహభావాన్ని. తనూ ఓ వ్యక్తిననే గుర్తింపును.

శివప్రసాద్, సికింద్రాబాదు

కేకయి రాజ్యాధినేత కూతురు కైకేయి. కోసల దేశాధీశుని కుమార్తె కౌసల్య. మరి సుమిత్ర ఎక్కణ్నుంచి వచ్చింది?

వాల్మీకే చెప్పనిది నే నెక్కణ్నుంచి చెప్పను స్వామీ! అయినా రామాయణంమీద ఎంతెంతో పరిశోధనలు గావించిన నారి—రామాయణంలోని జాగ్రఫీ గుర్తించి చెప్తారేమో చూడాలి.

ఎస్. ఎస్. ఆర్, విశాఖపట్నం

నా ఆత్మకథ రాయాలని వుందండీ? ఎక్కడ?!

ప్రపంచంలో మనకి అర్థం కానిది అంతు తెలియనిదీ ఏమిటి?

మనమే!!

వై. ఆర్. పి. ఆర్, నల్లూరుపాలెం

ఈ రాకెట్ యుగంలో తనయుని స్వతంత్ర భావాలను అర్థంచేసుకోలేక తల్లిదండ్రులు వారిని అదుపులో పెట్టడం ఎంతవరకు సమంజసం?

రాకెట్ యుగంలోనైనా, రాతి యుగంలోనైనా స్వతంత్ర భావాలను బాధ్యతతో జతచేసే ఎవరూ అరికట్టరు. మా స్వతంత్రం—సినిమాలు చూడ్డానికీ, స్నేహితులతో చక్కర్లు కొట్టడానికీ, ఆడపిల్లలను ఏడిపించడానికీ, తల్లి తండ్రుల పరువు తియ్యడానికేగాని—చదువుకుందుకూ, ఇంటి బాధ్యత కొంతలో కొంత పంచుకుందుకూ, కన్నవారి గౌరవం పెరిగేలా ప్రవర్తించడానికి కాదనుకునే—వారే ఎక్కువ. అంచేతనే అదుపులో పెట్టాలని చూస్తారు తల్లి తండ్రులు. బాధ్యత పెరిగి—వ్యక్తిత్వం ప్రదర్శించండి—ఎవరూ మీ రెక్కలకి బరువులు కట్టరు మీరు స్వేచ్ఛగా ఎగిరిపోవచ్చు. కాలానుగుణంగా మీ తల్లి తండ్రులు మారడంలేదని నిందించకండి—మారడానికి తగిన ప్రోత్సాహం కల్పించండి.

టి. వి, కొత్తవలస

అక్కయ్యా నేనొక రచయిత్రిని కావాలని వుంది. మీ ఉద్దేశ్యం?

నాకేం అభ్యంతరంలేదు. నే రాసి పెట్టవలసిన అవసరం కల్పించకు. అంతే.

పి. ఆర్. ఆర్, ఉండ్రాజవరం

సోషలిజం, భూసంస్కరణలు అని గొంతు చించుకునే ఈ నాయకులెవరూ సెంటు భూమికూడా స్వచ్ఛందంగా ప్రభుత్వానికి యివ్వలేదు. వీళ్ళకి పేదలమీద ప్రేమ అంటే ఎవరు నమ్ముతారండీ?

పేదలమీద ప్రేమ అని వాళ్ళెప్పుడు చెప్పారండి మీ పిచ్చిగాని. వారు సోషలిజం తేవాలని యివన్నీ చేస్తున్నారట.

పి. యు. వి. ఎమ్, గుంటూరు

ఈ రోజుల్లో మనిషికి జంతువుకి భేదం లేనట్టుంది.

ఎందుకు లేదు? జంతువులపట్ల దయగా ప్రవర్తించమని ప్రబోధించడానికి—ఎస్. పి. సి. ఏ. బ్లూక్రాస్‌వంటి సంస్థలు పూనుకుంటున్నాయి. మన జీవ కారుణ్య సమితులేం చేస్తున్నాయి.

వి. ఎస్. ఆర్, గుంటకల్

నవ్వే ఆడదాన్ని, ఏడ్చే మగవాడిని నమ్మకూడదంటారు. మరి నవ్వే మగవాడిని, ఏడ్చే ఆడదాన్ని నమ్మవచ్చా?

నమ్మవచ్చు—నవ్వుతూ మగవాడు గొంతు కోయవచ్చు. ఏడుస్తూ ఆడది జయించనూ కలదు.

నిరాశలలోనే ఆశలను పెంచుకొనేవాడిని ఏమనాలి?

ఆశాజీవి.

ఎస్. ఎస్. ఆర్. విశాఖపట్నం

మన గొప్ప మనం చెప్పుకోకపోయినా మనని మనం కించపరుచుకోవడం ఆత్మ ద్రోహం అవుతుంది.

అని నువ్వనుకుంటున్నావు తమ్ముడూ, మన గొప్ప మనం కాకై కూసినా కోడై కూసినా—వినిపించుకోవటంలో ప్రజ ఎప్పుడూ వినిపించు

కాదు. అందుకే—స్వయ పొగడ్త అంత నిరుపయోగ మైన పని మరొకటి వుండదంటాను.

జి. కె. ఆర్, భువనేశ్వరం

జీనియస్ అంటూంటారు? అంటే వీరు?

పక్కావిడ మొగుడు!

జి. ఎమ్. ఎస్, పెనుమంట్ర

నేను ఎవరితోనైనా మాట్లాడేటప్పుడు ఎదుటివారి మనస్సు బాధపడుతుందేమో అని భయపడతాను. మాట్లాడ్డం అయి పోయాక ఏమనుకున్నారో అని బాధ పడతాను. ఎందుచేత?

చేతకాక! మరీ అంత పిరికితనం ఉంటేమంచిది కాదు చిట్టితల్లీ!



దేవుడికి పరీక్ష

ఆర్కాటుకు చెందిన చిన్నతంబి అనే అతనికి ఏడేళ్ళ క్రితం వివాహమయ్యిందట. ఆతనికి మూడేళ్ళ కొడుకొకడా వున్నాడట. ఇటీవల ఆయన సుబ్రహ్మణ్యేశ్వరుని పరమ భక్తునిగా తయారై ఎప్పుడూ మురుఘా! మురుఘా అంటూ వున్నాడట. అంతేగాక, మురుఘన్ మోక్షాన్ని ఇవ్వాలంటే తాను కూడా అరుణగిరినాధర్‌లా తిరువణ్ణామలై గుడి గోపురం మీదించి దూకాలని కూడా అనేవాడట. మొన్న జరిగిన అరుణగిరినాధర్ పండుగలకు చిన్నతంబి తిరువణ్ణామలై వెళ్ళి, కాషాయబట్టలు ధరించి అణ్ణామలియ్యార్ పెద్ద గోపురం ఎక్కి అక్కడ నుంచి తన సంచి క్రిందపడేసి, కళ్ళకు గంతలు కట్టుకుని 'మురుగా, మురుగా ఎన్నై కాపాట్రు' అంటూ దూకేసి, క్రిందపడి, రక్తపు మడుగులోపడి, విలవిలా తన్నుకుని, మరణించాడట— భగవంతుణ్ణే పరీక్షించదలచిన మానవుడు బ్రతికుండే ఆపని చేయాలంటారందుకే.

ఒక వారం విపరీతం


ఫాలాక్షుడు

కర్రతో చావుదెబ్బలు

20 వ తేదీన పట్టపగలు 10 గంటలకు నెల్లూరులో నవాబ్‌పేట రోడ్డు మీద కొండేటి నాగేంద్ర అనే ఆయన్ని ఎవరో ఒకాయన కర్రతో తీవ్రంగా బాది, పారిపోయాడట. ఆయన అక్కడి కక్కడే రక్తపుమడుగులో విలవిలా తన్నుకుని, చనిపోయాడట. తాతి రంగయ్య అనే వ్యక్తి మాత్రం యీ సందర్భంలో పరారీ అయ్యాడట. దీనిభావమేమి . . . . తేశా!!

డిగ్రీలేని హౌస్ సర్జన్

తమిళనాడుకు చెందిన కొట్టాయం వైద్య కళాశాల ఆసుపత్రిలో హౌస్ సర్జనుగా గత జనవరి నుంచి పని చేస్తున్న ఒకాయనకసలు డాక్టర్ డిగ్రీయే లేదట. తాను ఉస్మానియా విశ్వవిద్యాలయం (హైదరాబాదు) నుంచి యం. బి. బి. ఎస్. పట్టాన్ని పుచ్చుకున్నట్టాతను చెప్పాడట. తీరా ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని విషయం అడిగితే



'మా నాతనికి పట్టా ఏదన్నా సర్టిఫికెట్లూ ఇచ్చి వుండలేదు' అన్నారట. ఏ అధికారపత్రమూ లేకుండా ఏళ్ళకేలా పనే కాదాతను . . .

రైల్లో దోపిడి

22 వ తేదీన రాత్రి మద్రాసు నుండి బయలు దేరిన సర్కారు ఎక్స్‌ప్రెస్‌బండి రెండవ తరగతి పెట్టెలో ఓ ముగ్గురు యువకులు ఎక్కారట. ఆ బండి సిగ్నలుకోసం విజాంజూరువద్ద ఆగి నపుడు వారు ముగ్గురూ ఒక్కసారిగా లేచి కత్తులు ఝుళిపించి ఆ కంపార్టుమెంటులో వున్న ఓ రైల్వే ఉద్యోగిని, ఒకావిడను, ఆమె కొడుకును భయపెట్టి వారి వద్దనున్న ధన, కనక, వస్తువాహనాలన్నీ సర్దుకుని ఆ చీకట్లో ఎంచక్కా అంతర్ధానమైపోయారట— హార్నీ!!


విఘ్నరాజ నమోస్తుతే!

ఛత్రచామరాది లాంఛనమ్ములతోడ
సింహాసనము నెక్కు శ్రీ గణేశ!
పట్టు పుట్టంబులు భూషణ రాసులు
పెక్కుల ధరియించు వంచనక్క!
గారెలు బూరెలు కమ్మని పాయసాల్
కడుపునిండుగ మెక్కు కరిమొగంబ!
ఏనుగంటివాడ వెలుక నెక్కెడిసామి!
సిద్ధిబుద్ధులు గల బ్రహ్మచారి!
విట్టు జూచిన నీయందు లేశమైన
బ్రహ్మచర్యాశ్రమపు ధర్మంబు గాదె?
తెలిసెబో, నీదు నమ్మిన స్థితియు నెల్ల
పురుషకారంబు యొజ్జల సృచ్ఛకాయ!


నాధుడవట విద్యలకును
నాధుడవట విఘ్నములకు నాధుడవౌ నీ
గాధలు విన్నను తలచిన
బాధోనిధివంటి విఘ్నసాగ హరంబౌ!!

వింతవారలైన నే వసుల్చేయుంగ
విరతురయ్య నీదు విఘ్నములకు
దేవతలకు నెల్ల దేవుండవగు నీవు
విఘ్నముల్లకు దైవమటట యరుదె?

—వి. యస్. యల్. పి. దేవి



శివకేశవులలో ఎవరు ముఖ్యులు?



బులుసు వేంకట రమణయ్య —— ధర్మపథం

దేవుడు ఒక్కడే అయినా, అతనికి నామరూపాలు లేకపోయినా, వివిధ మతములవారి అభిరుచులనుబట్టి ఆయనకు నామ, రూపాలు కల్పింపబడినవి. ఆయా మతాలపై అభిమానం ఉన్నవారు ఉద్రేక పూరితులై, వివాదాలలోకి దిగి, కలహాలు పెంచుకుని దారుణాలకు దిగడం కూడా ఉన్నది. ముఖ్యంగా శైవ, వైష్ణవ మతాలను తీసుకుంటే — చాలును. ఆయా మతస్థుల పరస్పరద్వేషం అనాదినుండీ వస్తున్నట్లు తెలుస్తుంది.

మానవ ప్రకృతి నిరసించి పెట్టినమహర్షులు — సామరస్యంకోసం ఎంతగానో కృషి చేశారు. ఆ యా మతస్థులకు అనుకూలంగానే పురాణములు ఏర్పడ్డాయి. శైవపురాణాలలో అందరు వేల్పులకంటే శివుడే గొప్పవాడని, ఇతర దేవతలతో పాటు విష్ణువుకూడా ఆయనను పూజిస్తూ, సేవిస్తూ ఉంటాడని చెప్పబడుతున్నది. దానివల్ల ఆ మతస్థులు ఎంతో తృప్తి పొందుతారు. ఆ విధంగానే విష్ణువునకు సంబంధించిన పురాణాలలో ఆయన ఆధిక్యం వివరింపబడి ఉన్నది. శివుడు విష్ణుభక్తుడని కూడా చెప్పబడుతుంది. 'శివం మహాభాగవతం స్మరామి' అని విశిష్టాద్వైతులు శివ ప్రశంస చేయ్యడం ఉన్నది. ఈ పురాణాలవల్ల వారికి ఎంతో తృప్తి ఏర్పడుతుంది.

ఇది అంతా ప్రాథమికావస్థ. ఆ విధంగా స్వమతాభిమానం. పట్టుదలం కలవాళ్ళు కొన్నాళ్ళకు ఆలోచనలలోకి దిగి 'శివకేశవులు ఇద్దరూ వేరా? ఆ భేదాలు ఎలా వచ్చాయి?' అని ఆత్మ పరీక్షను చేసుకుంటారు. అలా జరగడం సహజం! తత్త్వవేత్తలు ఎవ్వరూ దీనిని కాదనరు. తర్వాత బాగా అవగత మవుతుంది — శివకేశవులలో ఎక్కువ తక్కువలు లేవనీ, వారిద్దరికీ భేదం లేదనీన్నీ.

'శివాయ విష్ణురూపాయ
శివరూపాయ విష్ణవే
శివస్య హృదయం విష్ణుః
విష్ణోశ్చ హృదయం శివః,
యథాంతరం న పశ్యామి
తథా మే స్వస్తి రాయుషి.'

అనేవి వినినే తెలుపుతున్నవి— 'శివుడు విష్ణుస్వరూపుడు; విష్ణువు శివస్వరూపుడు. శివుని హృదయమే విష్ణువు; విష్ణువు హృదయమే శివుడు. వీరిద్దరికీ భేదం లేదని తెలుసుకున్నప్పుడు — ఆ విధంగా భావించినప్పుడే నాకు మేలు కలుగుతుంది; ఆయుస్సు వృద్ధిపొందుతుంది' అని పైవాని భావం. ●

డాక్టరు ఘాతుకం

లాస్‌ఏంజలిస్‌లో రెబిస్కాటి అనే వో దంత వైద్యుడు పొరపాటున వేలికందిన ఓ ఆయుధాన్ని తీసుకుని వచ్చి కూర్చున్న పేషంటు పళ్ళు పుచ్చుకు డొరకి లాగేయబోయాడట. బాధకు ఓర్చుకోలేక, పేషంటుగారు పిస్తోలుతీసి ధనిధనిమని ఆ డాక్టరుగారిమీద పేల్చాడట. డాక్టరుగారు సందర్భానుసారం చేసిన గంతుల వర్తమానాని ఆత్మరక్షణ చేసుకున్నారట.

కొత్తరకం దౌర్జన్యం

ఆగస్టు 11వ తేదీ రాత్రి లాస్‌ఏంజలిస్ శాంటా మోనికా సుపీరియర్ కోర్టు జడ్జిగారిని సూపర్ మార్కెట్టు ప్రాంతంలో ఓ ముగ్గురు యువకులు పట్టుకుని, పిస్తోలు చూపి భయపెట్టి, ఆయన కారెక్కి, హాయిగా వేగంటు ఊరంతా చూశారట. ఆనక ఓ చోట దిగాక, ఆయన బొక్కా, ప్యాంటూ కోటూ ఊడలాక్కుని, పుత్తడి కళ్ళజోడుగూటో ఆయన్ను వదిలి వెళ్ళిపోయారట. అన్యాయం! ఆ సొమ్ముకు పక్కా పోలేదు.



ఒక బస్సూ మూడు ప్రాణాలూ

20వ తేదీన తిరుపతిలో గాంధీవీధి నుంచి వేస్తూ వస్తున్న ఓ బస్సు గోవిందరాజుల రథం వీధిలోకి మలుపు తిరుగబోయి, అంతపని చేయలేక ఆ వీధిలో రోడ్డువార పడుకు నిద్రపోతున్న ఓ ముగ్గురిమీదకు విజయంచేసిందట. ఈ ప్రక్రియకు ఫలితంగా ఆ ముగ్గురిలో ఒకాయన మాత్రం నలిగి చనిపోయాడట ఒక్కడే.

అయిదుగుర్ని స్వాహా చేసిన లారీ

18వ తేదీ సాయంత్రపువేళ ఇసుకపనివాళ్ళని వేసుకువెళుతున్న ఓ లారీ తలక్రిందులైనందువల్ల ఓ అయిదుగురు నలిగి చనిపోయారట. 13 మందికి తీవ్రంగా గాయాలు తగిలాయట.

టికెట్టు కొననందువల్ల నష్టం

పశ్చిమ భారతదేశ రైల్వేలో 32,80,483 మంది ప్రయాణీకులు టికెట్లు లేకుండా వెళ్ళారని విదేశాంగశాఖ ఉపమంత్రి సురేంద్రపాల్‌సింగ్ 18వ తేదీన లోక్‌సభలో వివరించారట. 1967—68వ సంవత్సరపు లెక్కల ప్రకారం టికెట్టు లేకుండా ఊళ్ళు తిరిగిన ప్రజల వల్ల దేశానికి (ఆశాఖకు) 25 కోట్ల నష్టమని లెక్కలు తేల్చాయట. ●

సినిమాల్లో జోక్స్

కొసరాజు

ఎక్కడ విన్నా జోక్సు. ఎక్కడ చదివినా జోక్సు వార పత్రికల్లో, పక్షపత్రికలో, డెయిలీ పేపర్సులో గూడా జోక్సే,

నా వుద్దేశంలో నేను ముందు జోక్సు చదవంది ఇతర సంగతుల జోలికి పోను.

మాటలో అయితే ఒకజోకు వేసి ఫక్కున నవ్వించవచ్చు. పాటలో అలా చెయ్యాలంటే చాలా కష్టం. ఎంతో రమ్యమైన మాట పడితేగాని ప్రేక్షకుడు నవ్వడు. మనసుకు బాగా నచ్చితేగాని చప్పట్లు కొట్టడు.

హాస్యరసాన్ని ఎంజాయ్ చెయ్యని వారు అరుదు. ప్రతివాళ్ళూ ఒక చమత్కారమైన జోకు విసరితే హుషారుతో ఉప్పొంగి పోతారు. ఇది మానవులకు సహజ గుణం. దీన్ని కాదనడానికి ఎవడికి దమ్ము వుంటుంది.

వి. శాంతారాం హిందీ 'నవరంగ్' పిక్చర్సు తీస్తున్నప్పుడు అదే సబ్జక్టు తెలుగులో తియ్య దలచి పాటలు వ్రాయడానికి ఒక మంచి కవిని పంపించమని శ్రీ నాగిరెడ్డి గారిని అడిగాడు. రెడ్డిగారు నన్ను బొంబాయికి రవాణా చేశారు.

మొదటి రోజున వారు నాకొక విచిత్రమైన పరీక్ష పెట్టారు. ఏమిటంటే, భరత్ వ్యాస్ హిందీలో నవరంగ్‌కు పాటలు వ్రాస్తున్నాడు. అందులో 'ఆధాహై చంద్రమా' అనే పాట వ్రాసి చివరి చరణంలో ఒక లైను పూర్తి చెయ్యకుండా విడిచి వుంచాడు. ఆ పాటఅర్థం. 'రాత్రి సగమైంది. చంద్రుడూ సగమైనాడు. మన స్నేహంమాత్రం సగం కానివ్వవద్దు' అనే ధోరణిలో వుంటుంది.

చివర చరణంలో నాలుగు లైనులు అదే అర్థంతో పాట వ్రాసి ఆఖరులైను నీవైతే ఎలా పూరిస్తావు? అక్కడ మంచి జోకుపడాలి అన్నాడు శాంతారాం

హిందీ తెలుగు వచిన శ్యామరావ కుర్రాణ్ణి నాకు సహాయం ఇచ్చి రేపు సాయంత్రంలో పూర్తిచేసుకురమ్మన్నాడు. సరేనని ఒక పట్టు పట్టి మర్నాడు రాజకమల్ స్టూడియోకు వెళ్ళాను.

శాంతారాం, సి. రామచంద్ర, భరత్ వ్యాస్, సంధ్య, అంతా కూర్చున్నారు.

ఎలా పూర్తి చేశావో చదవమన్నారు. (హిందీ అనువాదం పక్కనే వ్రాసి ఉంచాం.)

'నగము వినిపించె కృష్ణుడూరాగం,
నగము కురిపించె రాధ అనురాగము
కనులు రోగే సగం,
మనసు లాగే సగం,
'నగము నగమైన ప్రేమకే పూరోజగం.'

అనేది హిందీభావం—దానికి నేను — అన్నాను. భరత్‌వ్యాస్ భలే కొసరాజా అని వీపు మీద ఒక్కదెబ్బ చరిచి మెచ్చుకున్నాడు.

జోకంటే ఎవరికి మాత్రం చేదా?

ఆ తెలుగుచిత్రం ఫిలిం కొరతవల్ల ఆగి పోవలసి వచ్చింది.

శ్రీ ఎన్. టి. రామారావుగారి పిక్చర్లో పాటలు వ్రాయాలంటే బాగా గుండె ధైర్యం ఉండాలి. రామారావుగారు ఎదురుగా కూర్చుండి సందర్భం వివరిస్తుంటారు. నేను ఇంటికి పోయి వ్రాసు కొస్తానంటే, ఆ పప్పులు ఉడుకవక్కడ అనేతుమే తేలి పోవలసిందే.

శ్రీకృష్ణ పాండవీయంలో శ్రీ రామారావుగారి వద్ద సాయంత్రము. 6 గంటలకు 'మత్తువదలరా' అనే పాట వ్రాయడానికి కూర్చున్నాను. వారు అవసరమైన చరణాల్ని ఓ. కె. చేస్తూ ఉన్నారు. పాటంతా అయి చివర రెండు లైనులు మిగిలి పోయాయి.

అందులో మంచి జోకు పడాలి సుమా అని హెచ్చరించారు. ఆ దెబ్బతోనే బ్రెయినులో బ్రేకుపడ్డది. పది హేనునిముషాలు అటూ ఇటూ షాటర్లు వెయ్యడానికి తంటాలు పడ్డా బండి సాగలే. చివరకు తటాలున మెరుపు మెరిసినట్లు ఓ ప్రాస పెకి వచ్చింది.



కొసరాజు

ఇది శ్రీకృష్ణ భగవానుడు భీముడికి ఉపదేశించాడు గదా ఇది గీతా ప్రబోధంలాగా ఉండాలి అని అనుకుని—

'చెప్పడమే నా ధర్మం.
వినకపోతె నీ కర్మం' అన్నాను.

భేష్ ఈ జోకే కావాలి—ఇక పాటయిపోయింది అన్నాడు రామారావుగారు.

ఇంకొక విచిత్రమయిన సంఘటన జరిగింది. శ్రీ ఆన్నాదురై గారూ నేనూ చాలా ఏళ్ళుగా స్నేహితులం.

నేను రోజులు మారాయి సినిమాలో పాటలు వ్రాశాను. అందులో మంచి పాలిటిక్స్ సెటైరు ఉందని విని ఆ పాటలు తెప్పించుకుని విని మిం(?)ట్ స్ట్రీటులో ఒక థియేటరులో ఆయన చిత్రం చూసి వచ్చారట—

నేను తరువాత ఒక సంవత్సరానికి 1956సంవత్సరంలో అన్నామలైపురంలో ఒక మిత్రుని ఇంటికెళ్ళాను. ఆ గేటు తెరచి లోపలికి వెళుతుంటే పక్క ఇంటి లోపలనుండి చప్పట్లు కొట్టడం విన పడ్డది.

ఎవరా అని నిలబడ్డా, ఆ ఇంటి వారన్నారు, మిమ్మల్ని అన్నాదురైగారు పిలుస్తున్నా రన్నారు. ఆయన ఇక్కడ వుంటున్నారన్నాను. ఆయన మిత్రుడు లింగంగారి ఇల్లు ఇది ఆయన ఎప్పుడు వచ్చినా ఇక్కడే మకాం అన్నారు.

వెంటనే వెనక్కితిరిగి ఆయన దగ్గరకు వెళ్ళా. 'రాఘవయ్యా రా కంగ్రాచులేషన్సు' అన్నాడు. ఏమిటండీ అన్నాను.

నీవు వ్రాసిన ఏరువాక పాట వినడానికి పని గట్టుకొని నేను సినిమా చూశాను. ఆ సెటైరు నాకెంతో నచ్చింది. నీవెప్పుడు కనబడతావా అని అప్పుడప్పుడు అనుకునే వాణ్ణి. ఇప్పుడు తటస్థించావు, అన్నాడు. 'థాంక్సు' అని కృతజ్ఞత వెల్లడించాను.

అన్నపూర్ణ, డి. మధుసూధనరావు, గారున్నారు. ఆయనదగ్గర పాటలు వ్రాసే టప్పుడు ఏదైనా అందులో ఒక జోకుండితే, ఆయన తెగ కుష్‌పడుంటే, దానికి అంగీకరించెస్తే, అదే గొప్పకన్న

కొత్త కోడళ్ళ, ఓ ఇవ్వరు పక్కకెళ్ళద్దురా డింగరి గొంపికాలి, పోవద్దురా నువ్వు పక్క కెళ్ళే వప్పునై పోతావోరన్ని అంటాను సినీ,' అన్నాను.

ఈ జోకు వింటున్నాడు. ఇంగిష్లు మాటేమో అన్నాను. అయినా పాపులర్ వద్దు అన్నాను. అది చాలా పాపులరై కూర్చుంది.

సి. ఎ. పి. కుటుంబ రావు ప్రత్యగాత్మ గారు చిట్టచెల్లెలు చిత్రానికి పాట వ్రాయమన్నారు.

సరే కూర్చున్నాం. రెండు మూడు గంటల్లో పూర్తయిపోయింది.

'అమ్మయ్యో, జేబులో డబ్బులు పోయెనే' అని

టిటువుదో పెడితేవుడే కిచ్చిన ఫలితం దక్కేది.

ఎలక్షనులో ఖర్చుపెడితే ఎం. ఎల్. ఏ దక్కేది మనకూ అంతటి లక్కేది.

యీజోకన్నీ చెప్పేపెక ఆడే లక్షలాది ఆడా మగ జనం, హుషారుగా రిసీవు చేశారంటే నమ్మండి.

ఇటువంటి జోక్సు ఎన్నో వేశాను. మంచిరెస్పాన్సు వచ్చింది. రోజులు మారాయిలో

'తిండిదొరకక ఒకడు తిప్పలు పడుతుంటే తిన్నదరగక ఒకడు తికమకలు పడెనురా' అంటే, సినిమాహాల్లో గొల్లున నవ్వారు.

పెద్ద మనుషుల్లో 'నందామయాగురుడ' సైటిల్సు మీద నడుస్తున్నా హర్షధ్వానాలు చేశారు. 'ఒక్కసారి మంత్రి చెయ్యిగణనాధా ఓడకుంటే ఒట్టుపెట్టు' అంటే నిజమని బల్ల గుద్దారు. కన్యాదానంలో.

'దేశానికి పడి చచ్చేదొకడూ

పదవికి తోసుకువచ్చేదొకడు'

అంటే సెభాషన్నారు. ఒక ద్వైవంలో

'వేషానికి పెద్ద హీరో

బుర్రలోని తెల్విజీరో.'

అంటే ఆడియన్సు ఆహా అన్నారు. రాముడు భీముడులో సిగరెట్టుమీద చెణుకులు విసురుతూ.

'పొగదాగడము నిషేదించినా ఒందుకే'

అన్నది గిరిజ. రేలంగి అందుకుని

'కులక్షను లేవందుకే'

అన్నాడు. ఇక చూస్కోండి ఆడిటోరియంలో ఒకటే యీలలు.

మన తెలుగు ప్రేక్షకులు చాలా తెలివైనవాళ్ళు.. ఊ అంటే రోకటిపోటుని సులభంగా గ్రహిస్తారు.

కొన్ని సందర్భాలలో ఆర్టిస్టులను దృష్టిలో పెట్టుకుని సెటైరుకొడితే అదిగూడా ఉత్సాహంగా అందుకున్నారు.

సమ్మిన బంటులో.

'దీని నడుము తీరు చూస్తుంటే నవ్వుపుట్టుకొస్తుందీ డక జోరు చూస్తుంటే ఒడలు పులకరిస్తుంది' అంతే హాలుదద్దరిల్లేటట్టు కరతాళ ధ్వానాలు చేశారు.

పూజాఫలంలో

'కదల లేదని పెరికలలుగన్నావంటె

ముక్క ముక్కలు చేసి తిక్కవదిలిస్తాడు.'

అనివ్రాస్తే సంతోషం పట్టలేక పోయారు.

ఇల్లరికంలో అల్లుణ్ణి పట్టుకుని,

లలలాలలలాలిక్కీ ఛాన్సులే అంటుంటే మాట మాటకూ ఉల్లాసం పట్టలేక ఉప్పొంగి పోయారు.

ప్రజలకో నూటికి నూరుపాళ్ళు అర్థమయ్యే భాషలో సూటిగా జోక్సువేస్తే ఎగిరి గంతేసి స్వీకరిస్తారు. ఆ జోక్సు అందరికీ అందుబాటులో ఉండేట్టు, వెయ్యాలి. చిత్రం బాగా పోకపోతే జోక్సుగూడా బాక్సులోకి పోరాయనుకోండి?

ఒకటి మాత్రం నిజం. పాపులర్ కావాలంటే జోక్సు పడాలి, జోక్సు పడని చిత్రం బాక్సాఫీసు వద్ద పల్టీగొడుతుందని నా అభిప్రాయం.

ఆధునిక తెలుగు సాహిత్యంలో మతనిరపేక్ష,ప్రజాస్వామ్య-సమాజవాద ప్రవృత్తులు

—ప్రొ॥ జి. సుందర రెడ్డి

(గత సంచిక తరువాయి

కథాసాహిత్యరంగంలో కూడా ప్రజాస్వామ్య ప్రభుత్వంపై అనేక నవలలు కథ వెలువడ్డాయి. పెట్టుబడిదారి సమాజపు లోపాలను, ప్రజాస్వామ్య విధానం వలన కలిగే లాభాలను సూచించే నవల డా॥ శి. వి. కృష్ణారావు వ్రాసిన 'కీలుబొమ్మలు'. స్వర్గీయ శ్రీ గోపీచంద్ పత నోన్మాదంపై జమీందారి వ్యవస్థ దోషాలను 'అసమర్థుని జీవితయాత్ర' అను నవలలో వ్యంగ్యంగా అభివర్ణించారు. ఈ విధంగా తెలుగు సాహిత్యవేత్తలు ప్రజాస్వామ్యంలోని శక్తిని పరిత్యజించి దాని వాస్తవిక స్వరూపాన్ని స్వంతం చేసుకోవాలని ప్రబోధించారు. రాజకీయ సమానతతో పాటు ఆర్థిక—సాంఘిక సమానత కూడా వుండాలని వీరు నొక్కి వక్కాణించారు.

సమాజవాద ప్రవృత్తి

వ్యక్తివాదానికి స్వాభావికంగా ఏర్పడిన ప్రతిక్రియయే సమాజవాదం. ఈ పద ప్రయోగం మొట్ట మొదట క్రీ. శ. 1827 సంవత్సరంలో 'O! Night Cooperative Magazine' లో చేయబడింది. ఎప్పుడయితే ఈ శబ్దానికి మూలభూతమైన సామాజిక దృక్పథం వెల్లడయిందో, అంతకుపూర్వమే దాని చరిత్ర ఆ శబ్ద ఉత్పత్తికంటే ముందే ప్రారంభమయింది. సమాజవాదం ఒక రకమైన సమిష్టి ఆలోచన పద్ధతి. ఈ రూపంలో యీ శబ్దం సమిష్టివాదము కంటే ఎక్కువగా ప్రయోగింపబడింది.

ఆధునిక సమాజవాదం—

దాని వివిధ రూపాలు


నాటిలోని మౌలికమైన ఐక్యం కొన్ని ఆధారముల పై నిరూపించబడింది. మొగటిది సమాజవాదం వర్తమాన సమాజం, దాని జీర్ణ స్వరూపాన్ని అభివర్ణిసుతూ, దానిలో పరివర్తన అవసరమంటుంది. రెండవది—కేవలం సమాజంలో పరివర్తనే లక్ష్యమైతే. సమాజంలో పరివర్తన తరువాత అరాజకం వ్యాపించి పోతుంది. ఈ కారణంచే పరివర్తన తరువాత సమాజానికి అవసరమైన క్రొత్త ఆదర్శాలను సంఘటిత పరచి దాని కొరకై సమాజ స్వరూపాన్ని మార్చేముందు క్రొత్త ఆదర్శాల స్థాపన అవసరం ఎంతైనా ఉందని అంటుంది. మూడవది—ఏ వ్యక్తి అయినా సమాజానికి వినాశకరమైన వ్యవస్థకు జన్మనిస్తే సమాజ క్షేమంకొరకు అనగా సామాజిక—ఆర్థిక న్యాయ స్థాపనకై ఆ వ్యవస్థ — ప్రత్యేక రూపమును నిర్మూలించవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్తుంది. నాల్గవది— ఆదర్శాల ఆచరణకు సత్సంకల్పం, దృఢభావం అవసరమంటుంది. ఐదవది—సమాజవాదం కేవలం ఒక వ్యవస్థ మాత్రమేకాదు, అది సంపూర్ణ జీవన ప్రణాళిక, వ్యాపకమయిన జీవిత విధానం, శ్రీమతి ఇందిరాగాంధీ సమాజవాదానికి ఉపయుక్తమైన స్వరూపమును గూర్చి వివరిస్తూ ఇలా అన్నారు—'మాకు సమాజవాద వ్యవస్థలో విశ్వాసం ఉంది కాని దానిపై మూఢాభిమానం మాత్రం లేదు. సమాజంలోని ప్రజాపీడన అంతరించాలి. అది నిస్సందేహంగా సమాజవాదం ద్వారానే నెరవేరుతుంది. ఎందుకంటే ఎక్కువమంది ప్రజలు ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నారు. భాగ్యవంతులు వారిపై స్వారీచేసి వారిని పీక్కు తింటున్నారు. ఆ విధానం అంతం కావలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజల జీవితంను భౌతికంగానే కాదు, తద్వ్యతిరేకమైన మానసికంగా ఉన్నత స్థితికి ఈ వ్యవస్థ ద్వారానే తీసుకుపోగలమని నా విశ్వాసం. దరిద్ర దేవతచే పీడింపబడుటచే భారతీయులు తమ సంస్కృతిని, కళా సౌందర్యాలను ఆస్వాదించలేకపోతున్నారు ఇది తలచుకుంటే నా హృదయం ఆవేదనతో నిండిపోతుంది. శాశ్వతంగా నిర్మింపబడాలని నేను కోరుకుంటున్న సమాజం యిది, అందు ప్రజలందరూ అత్యున్నతమైన జీవితపు విలువలనెరిగి, ఆనందానుభూతిని పొందగలరని ఆశిస్తున్నాను."

సమాజవాద ప్రవృత్తికి తెలుగు సాహిత్యంలో విశేష స్థానం లభించింది. అందు కవిత్వం, నవల, కథ, నాటకం, మొదలైన అన్నిరీతులలో సమాజవాద ప్రవృత్తిచే ప్రభావితమైన సాహిత్యం విరివిగా లభిస్తుంది. అభ్యుదయ కవిత్వపు మూలాధారం సమాజవాదమే. నేటి పెట్టుబడిదారీ సమాజంలో సమాజవాదానికి స్వాగతం పలికిన మొదటి కవి శ్రీ శ్రీ. ఆయన 'మహాప్రస్థానము' కావ్య సంకలనంలో సమాజస్థితి – గతులు, ఆర్థిక దుస్థితిని నాటిగా వర్ణించాడు. జమీందారులు, పెట్టుబడిదారులు స్వార్థంతో స్వప్రయోజనాల కొరకై సమాజంపై పెత్తనం సాగిస్తున్నారు. అంతేకాక శ్రామికుల శ్రమపై జీవిస్తున్నారు. వారు సమాజంలోని ఆర్థిక అసమానతను పెంచుతూ, దాని కారణంగా శ్రామికుల జీవితాన్ని మరీ దుర్భరంగా చేస్తున్నారు. మహాకవి శ్రీ. శ్రీ. ఈ సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా శంఖం పూరించాడు. కవి సమాజంచే తిరస్కృతుల, పీడితుల—తాడితుల—అన్నార్తులను దుఃఖాన్ని ఉపశమింపజేస్తూ యిలా పలికాడు—

'పతితులార
భ్రష్టులార
బాధాసర్ప దష్టులార
బ్రదుకు కాలి
పనికిమాలి
శనిదేవత రథచక్రపు
టిరుసులలోపడి నలిగిన
దీనులార
హీనులార
కూడులేని
గూడులేని
పక్షులార, భిక్షులార
సఖులవలన పరచ్యుతులు
జనులవలన తిరస్కృతులు
సంఘానికి బహిష్కృతులు

జీతానేవలు
మృతాశయులు
హృతాశయులు
హతశులై

"ఏడవకం డేడవకండి!" పాడు: నారాయణబాబు సెట్టుబడిదారీ
శ్రీరంగం నారాయణబాబు కూడా భార వ్యవస్థను అంతం చేయాలంటూ యీ
తీయ సమాజంలోని దరిద్రుల జీవితాన్ని విధంగా ప్రబోధించాడు—
హృదయాన్ని స్పర్శించునట్లుగా చిత్రిం 'పాత శమ్మున



పెటీ తూటా పేలిపించే
మాటల
జిలిబిలి పేటల

ఆధునిక
చీకటి గుండెకదిల్చే
జాలిపాట

పాడకొంది
లోపలికే
చూడమంది

ఈ విధంగా శ్రీ. శ్రీ; నారాయణబాబు తమ కవిత్వంద్వారా పీడిత ప్రజానీకం యెడల సానుభూతి వ్యక్తీకరించారు. ఈ ప్రజానీకం సమాజంలోని ఆర్థిక అసమానతకు బలి అయిపోయింది. శ్రీ. శ్రీ; నారాయణబాబుల కవిత్వ ప్రభావంచే స్వాతంత్ర్యానంతరం సమాజవాదప్రవృత్తి నవలంబించి కవిత్వం వ్రాసినవారిలో ఆరుద్ర, రెంటాల గోపాలకృష్ణ, రమణారెడ్డి, అనిసెట్టి, రామదాస్, నారాయణరెడ్డి, దాశరధి, సోమసుందర్, బాల గంగాధర తిలక్, కుందుర్తి, శ్రీ గంగినేని వెంకటేశ్వరరావు, గజ్జల మల్లారెడ్డి, ప్రముఖులు. వీరందరి రచనలలో భారతీయ సమాజపు ఆర్థికదుస్థితియే చిత్రింపబడింది. వీరందరూ ముక్తకంఠంతో శ్రామికుల పీడనను వ్యతిరేకించి, వారి దయనీయస్థితిని మాటిగా వర్ణించారు. ఉత్పత్తి సాధనాలపై సమాజంలో ఎవరో నొక్కరి అధికారం కాక యావత్సమాజపు అధికారమున్నప్పుడే సమాజంలో ఈ భయంకర దుస్థితి అంతం కాగలదు. అత్యాధునికులైన దిగంబరకవుల ఉద్దేశ్యం కూడా యిదే. వారూ ముక్తకంఠంతో దరిద్రుల నుద్ధరించుటను సమర్థిస్తున్నారు.

భారతీయ సమాజంలో ప్రబలిన ఆర్థిక అసమానతను చిత్రించి దానిద్వారా సమాజవాదం యెడల ఆకర్షణను తెలుగు కథా సాహిత్యం కూడా పెంచింది. శ్రీ మహీధర రామమోహనరావు తన 'రథచక్రాలు' నవలలో ప్రజలు ఉదారమైన సామాజిక పరిస్థితుల ప్రభావంచే ఏవిధంగా సమాజవాదులగుచున్నదీ నిరూపించారు. శ్రీ ఉప్పల లక్ష్మణరావు తన 'అతడు—ఆమె' అను

నవలలోని రెండు భాగాలలో సంస్కరణ వాదం సమాజవాదం అను వర్ణించారు. శ్రీ కొడవటిగంటి కుటుంబరావు తన 'చదువు' అనే నవలలో ఆర్థిక అసమానతను వర్ణించి దానికి సమాధానముగా సమాజవాదాన్ని పాఠకుల ముందుంచారు. ఈ విధంగా ఆధునిక తెలుగు సాహిత్యంలోని అన్ని ప్రముఖరీతులలో మత నిరపేక్షత, ప్రజాస్వామ్య — సమాజవాద ప్రవృత్తులు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో మనం చూడగలం. సాహిత్యం ద్వారా సిద్ధాంతాల ప్రచారం ప్రజలలో వ్యాప్తిగా జరిగింది ఇకముందుగూడా జరుగుతుందని ఆశిద్దాం.

(అయిపోయింది)

చిత్రంలో హాస్యం



—అప్పలాచార్య

హాస్యం అనేది పలురకాలు. దీనికి సినిమాలో హాస్యం, డ్రామాలో హాస్యం అని తేడా లేదు. ఏదైనా హాస్యం హాస్యమే. సాధారణముగా నవ్వు అనేది సెక్సుమీదనుంచిగాని, తెలివి తక్కువతనం మీద నుంచిగాని, సెటైర్ మీదనుంచి గాని వస్తుంది. ఇదిగాక వూహకు అతీతమైన అసాధారణమైన విచిత్రదృశ్యీకరణ వలన కూడా (స్లాప్‌స్టిక్) కూడా కడుపుబ్బ నవ్వించే అవకాశముంది.

అనాదిగా మన భారత సాంప్రదాయంలో బొమ్మలాటలలో, వీధి నాటకాలలో ఎక్కువగా సెక్సుజోక్స్ వాడేవారు. బంగారక్క, కేతిగాడు జోక్స్ అసభ్యకరంగా వున్నా అందరనీ కడుపుబ్బా నవ్వించేవి, ఆయా పాత్రల స్థాయినిబట్టి,వల్గారిటీవుండటమే. ఇక పోతే రామరామ. ఛార్లీచాప్లిన్ లారెల్‌హార్డీ మొదలగు వారు నటించిన ఇంగ్లీషు సినిమాలలో పూర్తి అధిక ప్రచారంలోకివచ్చింది. క్రమేనా నేటి జెర్రీలూయిస్ మొదలైన వారు స్లాప్‌స్టిక్‌లకు ఎక్కువ ప్రాధాన్యత నిస్తున్నారు. తమిళ చిత్రాలలో మొదటినుంచీ డయలాగ్‌కామెడీ) చమత్కారమైన సంభాషణలద్వారా హాస్యాన్ని కలిగించటమే ఎక్కువ చలామణి అవుతున్నది. ఇక తెలుగులో శ్రీ కస్తూరి శివరావు హాస్యాన్ని కలిగించిన పద్ధతి వేరు, శ్రీ రేలంగి పద్ధతి వేరు. ఇప్పటి, పద్మనాభం, రాజబాబు, పద్ధతి వేరు. సాధారణముగా హాస్యపాత్రలను ధరించే నటునియొక్క శరీరాన్ని బట్టి అతని మాటల వుచ్చారణ పద్ధతిని బట్టి హాస్యాన్ని సృష్టించాలి. నేను మొట్టమొదట శ్రీ పి. సి. రెడ్డిగారి ద్వారా జగపతి పిక్చర్సువారి 'ఆస్తిపరులు' చిత్రానికి హాస్యాన్ని వ్రాశాను. తరువాత 'అదృష్టవంతులు' అక్కా చెల్లెలు, దసరాబుల్లోడు, మనసు మాంగల్యం, నాతమ్ముడు, అన్నాతమ్ముడూ, అత్తలూకోడళ్ళు, అనూరాధ, ప్రేమనగర్, గూడుపుఠాణి, మోసగాళ్ళకు మోసగాడు, అగ్నిపరీక్ష, పండంటికాపురం, మంచివాళ్లకు మంచివాడు, ఆజన్మ బ్రహ్మచారి, బంగారుబాబు, జీవన తరంగాలూ, ఇల్లా—ఇల్లాలి మొదలగు చిత్రాలకు హాస్యం వ్రాశాను. వ్రాస్తున్నాను. నా హాస్యరచనకు ఒక పద్ధతంటూ లేదు. నేను డిస్కస్ చేయునప్పుడు విచిత్రమనస్తత్వాలను సాధారణంగా కనుపించే చిత్రమైన పాత్రలన్ దృష్టిలోపెట్టుకుని యేదేదో మాట్లాడుతాను. దేనికి ఎక్కువగా నాచుట్టు ప్రక్కల వున్నవారు నవ్వితే జనంకూడా ఖచ్చితంగా నవ్వుతారన్న నమ్మకంతో సీన్స్'లో వాడేస్తుంటాను. ముఖ్యంగా స్లాప్‌స్టిక్ వాడతాను. ఉదాహరణకు 'అక్కా, చెల్లెలు' చిత్రంలో ఫొటో స్టూడియో ఓనర్ ఫోటోలరావు ఇంట్లోలేని సమయంలో ఆయన కూతురు రమాప్రభతో సరసాలాడటానికి పద్మనాభం వస్తాడు. వాళ్లిద్దరూ మాట్లాడుతుండగా ఫోటోలరావు వస్తున్న అలికిడి విని పద్మనాభం ఫోటోలు కడిగే తొట్టిలో దాక్కుంటాడు. కొంతసేపటికి ఆయన బయట పడేసరికి నెగటివ్ అయిపోతాడు. అది అసహజమైనా ప్రేక్షకులు ఆదరించిన హాస్యం. అలాగే అత్తలూకోడళ్ళు చిత్రంలో రాజబాబు మునసబు వేషం వేసుకుని, రామలింగయ గారింటికొస్తాడు. రామలింగయ్య పేరు తిరుపతి—ఏం నాయనా తిరుపతెక్కడరా అంటాడు రాజబాబు. 'రేణిగుంట పక్కన' అంటాడు రామలింగయ్య విసుగ్గా ఉండటం చేత.

ఈ జోక్ ఎంపుల్ అయినా ప్రేక్షకుల్లో నవ్వని వారులేరు. ఒక్కోచోట మాటల గారడీ కూడా పని చేస్తుంది. ఉదాహరణకు ప్రేమనగర్ 'కూకునా కేసుకోవే' అని రాజబాబు రమాప్రభను అంటాడు. అలాగే ఇల్లూ ఇల్లాలో— 'ఒక్కొక్కరి కొక్కొక్క కోలా ఇవ్వమంటాడు క్లబ్బులో కె. వి. చలం. ఇలా ఎన్నో ఉన్నాయ్—

హాస్యం రాయటం చాలా కష్టం. అది ఆలోచించడానికి సాధారణ పద్ధతిని అవలంబించాలి!

ఎంతమంచి కథాబలంగల చిత్రానికైనా అక్కడక్కడ హాస్యం అవసరం. ఒక్కమాట. హాస్యరచనకు సీన్సు రాయటమే ప్రధానం కాదు. మంచి టైమింగ్‌గల నటులు నటించాలి. మన అదృష్టవశాత్తు శ్రీ పద్మనాభం, శ్రీ రాజబాబు, శ్రీ రామలింగయ్య, శ్రీమతి రమాప్రభ, శ్రీ కొండలరావు, మొదలైన వారంతా గొప్పహాస్య నటులు. వారు కలకాలం హాయిగా ఉంటే చిత్ర జగత్తులో నవ్వుకు లోటుండదు. దాదాపు హాస్య రచనలో పద్ధతులన్నీ అనేక విధాలా అయిపోయినయ్—ఈ సారి నాకొచ్చే అవకాశమును నవీన పంథాలో వినియోగించాలని అనుకున్నాను.

పుస్తకాలు

మూడు నవలలు:

(1) ఆశయాలు – ఆవేశాలు

కె. వసుంధరాదేవి, శ్రీముఖి 239 పేజీలు. వెల 5—00.

(2) జీవిత మలుపులు

కె. వసుంధరాదేవి, శ్రీముఖి 244 పేజీలు వెల: 5—00.

(3) ఆదర్శాలు – అనుబంధాలు

కె. వసుంధరాదేవి, 264 పేజీలు, వెల: 6—00.

పై మూడింటి ప్రాప్తిస్థానం: నవజ్యోతి పబ్లికేషన్స్, ఏలూరురోడ్, విజయవాడ—2.

(1) ఐదు లక్షలిచ్చి 'కృష్ణ'ను విడిపించుకొమ్మని ఉత్తరం పంపుతాడొక దొంగ. కృష్ణ తండ్రి భానుమూర్తి అక్షరాలా అమలుపరిచి— కన్నకూతురు కోసం కట్టుగుడ్డలతో వీధిన పడతాడు. వీరితో పాటు వుండే సుమతి మళ్ళీ దిక్కు లేనిదై, రాము ఇంట్లో ఆశ్రయం సంపాదించుకుంటుంది. 'కృష్ణ'కు కుదిర్చిన పెళ్ళిసంబంధం మీద ఆశ చంపుకోలేక వెళ్ళిన భానుమూర్తిగారు కూతురికి పెళ్ళి జరగబోతుందని చెప్పి తీసుకెళ్ళి—పదుగురిలోనూ అవమానించ బడతాడు. ఆ దెబ్బతో అతనికి మతిస్థిమితం తప్పిపోతుంది. ఓనాడు తనకు తారసపడిన రామూ గురించి పోలీసులకి చెప్తుంది కృష్ణ. అతనిచ్చిన ఐదు లక్షల విరాళం గురించి ఆరా మొదలవుతుంది. తనతండ్రి నాడుకోబోయిన రామూతో తగువు పెట్టుకుని కారుకింద పడుతుంది కృష్ణ. తనకి రక్తదానమిచ్చిన రామూని కత్తితో పొడిచేస్తుంది. సుమతికీ దానిలో భాగముందని నిందిస్తుంది—సుమతిని పెళ్ళాడిన శ్రీనివాస్‌ని చూసిం తరువాత. తన తప్పుని ఒప్పుకుంటుంది రామూ కూడా తప్పు ఒప్పుకుని జైలుకి వెళ్తాడు. రామూ తండ్రి పెదబాబు భానుమూర్తిని ఆదుకుంటాడు. రామూ కృష్ణలు తిరిగివచ్చాక ఏర్పాటైన విందులో—చిన్నవాడు తప్పిపోయిన తన చెల్లాయి సుమతే ఈనాటి సుమతిగా గుర్తిస్తాడు. కృష్ణని రామూని పెళ్ళికి ఒప్పించి అందరూ ఆనందిస్తారు.

'కలవారింటి సౌకర్యాన్ని, కుక్కుర్ల్ని తప్పించుకుని—ఇరవై ఏళ్ళ అమ్మాయిని రెండో కంటికి తెలీనీక తిరస్కరించటానికి తగిన బలగం ఈ నవలలో కానరాదు. దీనిభావం రచయిత్రులకి తెలిసుండాలి?'

* * *

(2) పరుల ప్రాపకంలో పెద్దవాడైన చంద్రం. పని మనిషి సుందరమ్మని కూతురు దేవకిని తన ఇంటికి రప్పించి స్వంత కొడుకులా చూస్తాడు. దేవకి చదువుకి బట్టలకి రిక్షాలాగటం — కూలి పనులు చెయ్యటం ప్రారంభిస్తాడు. తన యజమాని కూతురు వసంతకి రిక్షా తోలుతూనే— అందాన్ని

పీగుడుతాడు. అతని చదువుకి వెళ్ళు మండిన వసంత నడిరోడ్డు మీద కొడుతుంది. ఒక పేద బాలుడివలన రామారావుగారింట ప్రయువేటు నిలిపేస్తుంది దేవకి. వారి పెద్దబ్బాయి నాగేంద్ర, దేవకిని ప్రేమిస్తాడు. దేవకి తిరస్కరిస్తుంది. పేద కుర్రాడి ద్వారా చందన్ని రప్పించి తన పశ్చాత్తాపాన్ని తెలియచేస్తుంది వసంత. అతని ఇంటికి వచ్చి సుందరమ్మను మంచి చేసుకుంటుంది. దేవకి కోసం ఎలమటిస్తున్న నాగేంద్ర— తలి స్థితికి బాధపడతాడు. అతని

పుస్తకాలు


తల్లిగా జబ్బుగా వున్నప్పుడు తప్పనిసరిగా వెళ్తుంది దేవకి. భార్య చనిపోతూ చేసిన హితబోధ గ్రహిస్తాడు రామారావు. మోహన్ బాధ్యతను అంగీకరించింది దేవకి. దేవాలయంలో వసంతను కలుసుకోవాలని వెళ్తున్న సుందరమ్మ మరణించింది. సంద్రాన్ని దేవకిని ఓదార్చటానికి రామారావు, నాగేంద్రులు— అటు ప్రసాదరావుగారు వసంత వస్తారు.

రచయిత్రి భావన గొప్పగా వుంది. వాక్యాసరసత కోసం వీరింకా కృషి చెయ్యవలసి వుంటుంది.

*   *   *

కృష్ణభాను, నీలిమలతోపాటు, మౌలాగారి వారసురాలు షంషాద్ కూడ రాఘవరావుగారి వడిలో పెరిగింది. వయసొచ్చాక షంషాద్‌లో కులాచారాల పట్ల అభిమానం కలిగి వీరినుండి విడిపోయింది. కృష్ణను కాదని, తండ్రివలె పెంచిన రాఘవరావుగార్కి చెప్పకనే 'సాబిర్'ని పెళ్ళాడి వెళ్ళిపోతుంది. రాఘవరావుగారు చనిపోయేక—అదే వూరికి తామూ వెళ్తారు కృష్ణ, నీలిమలు. నీలిమజబ్బులో సహాయపడిన 'నిరుపమ'ను పెళ్ళాడుతాడు కృష్ణ. సతీష్ అనే కార్మిక యువకుడికి తోడ్పడి, ఒక సందర్భంలో మాధవరావనే డాక్టరుకి బుద్ధిచెప్తాడు. సతీష్‌చెల్లెలు సావిత్రిని ప్రేమిస్తాడు మాధవ్. సాబిర్ పొగాకు కంపెనీలో జరిగే అక్రమాలను సతీష్‌తోపాటు వీరూ ఎదుర్కొంటూంటారు. నీలిమకి నిరుపమ తమ్ముడికి పెళ్ళవుతుంది నిరుపమ కొడుకును కంటుంది. సాబిర్ సావిత్రిని చెరచాలనుకుంటుండగా సతీష్ వచ్చి కలియబడటంలో సతీష్ చావుదెబ్బలు తింటాడు. హాస్పటల్లో ప్రాణాలు వదులుతాడు. సాబిర్ పారిపోతూ మైలురాయికి తగిలి గాయపడతాడు. షంషాద్‌ని ఆ సందర్భంగా చూసిన కృష్ణ బాధపడతాడు. ఎలాగైతేనేం సాబిర్‌ని బ్రతికిస్తారు డాక్టర్లు. షంషాద్ సంసారాన్ని తండ్రి ఆదేశానుసారం చక్కబెట్టి షంషాద్ కోరిక ప్రకారం తన కొడుకుని ఇవ్వటానికి అంగీకరిస్తాడు—కృష్ణ.

ఈ కథలో —గొప్పతనం —మతాలకతీతంగా రచయిత్రి చేసిన కృషి. కాస్త చదవటానికి కాలక్షేపమనుకోవచ్చు. సామాన్యమైన పాత్రలతో పెద్ద పెద్ద మాటలు పలికించటం ఎబ్బెట్టుగా వుంటాయన టానికి ఆలోచించక్కర్లేదు. మూడ రచనల్లోనూ అచ్చు తప్పులు అద్భుతంగా వున్నాయి. కథ తక్కువ పేజీ లెక్కువ. అయినా— వీరి రచనలో వున్న విశిష్టత ఒకటి. వారిపోకడ వారిదే గాని వేరే ప్రభావాలు లేకపోవటం. —కృష్ణ



అష్టదిగ్గజ కవి సమూజములో రాయల నాశ్రయించిన తొలి కవి యెవరు?

గ్రంథకర్త, శ్రీ కె. ఎస్. కోదండరామయ్య ఎం. ఏ. బి. ఎల్. బి. టి. ఎం. ఎల్. ఏ. క్రౌను, 32 + 80 పుటలు వెల 3రూ. ప్రకాశకులు— శివదేవయాంధ్ర గ్రంథమాల, హోసూరు, ధర్మపురి జిల్లా.

రాయల వారి సభలోని అష్టదిగ్గజాలలో అల్లసాని పెద్దనయే ప్రథముడని, ప్రముఖుడని చాలా మంది అభిప్రాయం. కాని పెద్దనకు ముందే నంది తిమ్మన, రాయల ఆస్థానంలో ప్రవేశించి, ప్రతిష్ఠుడై గౌరవ మర్యాదలను పొందుతూ ఉండినట్లు ఈ రచయిత మనుచరిత్ర— పారిజాతాపహరణాల పీఠికల వల్లనూ, కొన్ని శాసన ప్రమాణాల వల్లనూ, వివిధ స్థలాలకు పోయి తాము సంపాదించిన ప్రామాణిక వృత్తాంతాల వల్లనూ, నిర్ణయించి ఈ మాతవాంశాన్ని ఈ గ్రంథమూలంగా

ఆంధ్రులకు అందిస్తున్నారు. ఎన్నో గ్రంథాల పరిశీలన కూడా ఈ సందర్భంలో స్పష్టంగా జరిపారు. తిమ్మకవి, మైసూరు రాష్ట్రంలోని కోలారు జిల్లాకు చెందిన నందిదుర్గానికి చెందినట్లు విశేష విషయాన్ని తెలియజేశారు.

శ్రీ కోదండరామయ్యగారు సంస్కృతాంధ్రాంగ్లాల్లో పట్టభద్రులేకాక, పటిష్ఠ పాండిత కలవారు. రాజకీయాలలో మునిగి, తేలుతున్నా భాషావాఙ్మయాల యెడల, పరిశ్రమను విడవక, ఆదరాభిమానాలతో భాషాసేవ చేస్తున్నారు. తమిళనాడు, మైసూరు, రాష్ట్రంలో ఉన్న 75 లక్షల ఆంధ్రుల అభ్యున్నతి వారి లక్ష్యం. వారి నిరంతర కృషివల్లనే ధర్మపురి జిల్లాలో తెలుగు చెక్కు చెదరకుండ ఉన్నది. వారి సహృదయత, నమ్రభావం, దేశసేవాసక్తి, వారికి అశ్రమంగా మద్రాసు శాసన సభ్యత్వాన్ని అవిచ్ఛిన్నంగా అంద జేస్తున్నవి. ప్రచారం కోసం కోలారు ప్రాంతంలో సంచరిస్తూ సంపాదించిన విషయాలే యీ గ్రంథ రచనకు దోహదం చేశాయి. ఇందులో చరిత్రాంశాలకూ, సాహిత్యాంశాలకూ, సమప్రాధాన్యం ఉన్నది. ఇంతవరకు భ్రాంతిమూలంగా కుమారస్వామి త్రొక్కించిన చరిత్రాంశాలు, ఇందులో చక్కగా పరిష్కరించబడినవి. సాహిత్యవిద్యార్థులకూ, చరిత్ర పరిశీలకులకూ కూడా ఇది చాలా ఉపయుక్తమైన గ్రంథం. రచన ఎంతో సరళంగానూ, హృదయంకరంగానూ, జరిగింది. దీనికి విద్యారత్న, పరిశోధనా పరమేశ్వర, శ్రీ విదథవోలు వెంకటరావు (ఎం. ఏ.) గార్లు, ఆంగ్లంలోనూ, ఆంధ్రంలోనూ, కూర్చిన పీఠికలు మెరుగు పెడుతూ ఉన్నవి.

—అంగీరస

గేయాల రచయితలకి

మనవి

ఆంధ్రసచిత్రవారపత్రికకి గేయాలు పంపేవారు వీలయినంతవరకూ 15 పంక్తులు మించనీకుండా సంక్షిప్తం చెయ్యవలసిందిగా కోరుతాము

—సంపాదకుడు.

అవీ - ఇవీ . . .

శ్రీలక్ష్మీనారాయణ సహస్ర హోమకుండ క్రతువిశేషములు

శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయరుస్వామివారు 28—6—1972 నుండి 10—7—1972 వరకు తిరుమల కొండపై వేయియెనిమిది హోమ కుండములతో శ్రీ లక్ష్మీనారాయణ క్రతువును అత్యంత వైభవముగా జరిపించిరి అనేక వేలమంది ఉభయ వేదాంత,నాలాయిర ప్రబంధ పండితోత్తములు వేంచేసిరి ఈ క్రతువును సందర్శింప వచ్చిన భక్తులకు ఏక క్రియా ధ్వర్థికరి, అన్నట్లు, భగవత్ భాగవతాచార్యులను సేవించి తరించు భాగ్యము కల్గినది శ్రీ జీయరు స్వామివారిచే స్థాపించబడిన శ్రీమతి రాజ సేవామహిళా సంఘమువారు, అనేక పూర్వనుండి వచ్చి ఈ క్రతువునందు వాలంటీర్లుగా చేరి క్రతు సంబారముల గూర్పుట యందును యితర్త్రా వలయు ప్రతి పనియందును అత్యంత నిపుణత్వముతో, భక్తి ప్రపత్తులతో, కైంకర్యములు చేసిరి ప్రతి నిత్యము ఆర్ష సంస్కృతీ సదస్సునందు మధ్యాహ్నం 3 గంటలనుండి పండిత సభలు జరిగినవి కేంద్ర మహిళా సంఘ కార్యదర్శిని మరంగంటి రంగనాయకమ్మగారు, మచిలీపట్నం మహిళా సంఘ ఉపాధ్యక్షురాలు మరింగంటి సీతమ్మగారు మూడురోజులు మహిళాసభలు జీయరుస్వామివారి అజ్ఞానుసారం జరిపించిరి శ్రీమతి నల్లింలిఘళ్ లక్ష్మీ నరసమ్మ, చిలకమర్తి సుభద్రాదేవి, బి ఏ, తె కం మంగమ్మగార్లు అధ్యక్షత వహించిరి అనేకమంది విదుషీమణులు ఉపన్యసించిరి 10—7—72 తారీకున 5 గంటలనుండి ఆర్ష సంస్కృతీ సదస్సునందు, బందరు మహిళా మండలి వారిచే భక్తిరంజనీ భజన ప్రోగ్రాం శ్రీమతి అంఒడ పూడి సీతాదేవిగారు యాజమాన్యమున జన రంజకముగా జరిపించి జన్మ తరింప చేసుకొనిరి

శ్లో॥ విశిష్టాద్వైత సిద్ధాంత ప్రచారైక విహారిణే
శ్రీమన్నారాయణాచార్య, స్వామినే నిత్యమంగళం.
—మరంగంటి సీతమ్మ, (బందరు)

బిలాస్‌పూర్ (మ.ప్ర.)లో నాటికల పోటీలు

మధ్యప్రదేశ్ బిలాస్‌పూర్ ఆంధ్రసమాజ్ వారిచే నవంబరు 19, 20 తేదీలలో తృతీయ వార్షిక నాటికల పోటీలు జరుపబడును ఆంధ్ర, ఆంధ్రేతర ఔత్సాహిక సమాజములు, వ్యక్తుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి వివరములకు, ఎంట్రీ ఫారము కొరకు —

ఎస్ గంగయ్య,
సెక్రటరీ,
ఆంధ్ర సమాజ్ నాటక కళాపరిషత్
కేరాఫ్ డి ఎస్ ఇ'స్ ఆఫీస్, ఎస్ ఇ రయిల్వే,
బిలాస్‌పూర్ (ఆర్ ఎస్) మధ్యప్రదేశ్.

ఢిల్లీలో నృత్య ప్రదర్శన

కుమారి హేమ, రమ (విజయవాడ ఢిల్లీలో నాలుగు నృత్య ప్రదర్శనలిచ్చారు వారిని కేంద్ర మంత్రి డా. సరోజినీ మహిషి ప్రశంసించారు.



ఇందిరాగాంధీ ఉపన్యాసాలను గ్రామఫోన్ కంపెనీ ఆఫ్ ఇండియావారు రెండు రికార్డులుగా విడుదల చేశారు గ్రామఫోన్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అనిల్ కె. సుద్ ప్రధానికి ఆ రెండు రికార్డులు అందజేస్తున్నప్పటి ఫొటో: వి. కె. దూబె, పి. కె. బానులను కూడా ఫొటోలో చూడవచ్చు.

Printed and Published by S Nageswara Rao at the Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street, Madras-1, and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.


బొమ్మలకథ: బాపు
16
హలో హలో! నేను గేకృష్ణని - దొంగ నోట్ల ముఠా అంతా దొరికింది - మీరు త్వరగా రండి!
క్లిక్!!
సార్! ఆ ఫోనుకసలు వైరు లేదు!
వ్వాట్?!
సారీ! బైటికి పారిపోదాం!
(ఇంకా ఉంది)


ASOKA
AMLA
BRILLIANTINE
ASOKA
AMLA